
ఆంధ్ర సచిత్ర వారపత్రిక

24-7-81
125 పైసలు




LIFEBUOY
for health
LIFEBUOY
SOAP
ఎక్కడ
లైఫ్‌బాయ్
ఉన్నదో అక్కడ
ఆరోగ్యము ఉన్నది
లైఫ్‌బాయ్ సబ్బుతో స్నానం చేస్తే మీకు
పరిశుభ్రంగా ఉంటుంది. తాజాగా, హాయిగా
వుంటారు. లైఫ్‌బాయ్ వాడకం మీకు ఆరోగ్య
ప్రదమైనది. జ్ఞాపకం వుంచుకోండి.
లైఫ్‌బాయ్
మురికిలో గల క్రిములను
కడిగి వేస్తుంది



FDS APDDC 3069A TEL

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :

దేశోద్ధారక కాశీనాధుని

నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితం : 1908

శివలెంక శంభు ప్రసాద్

సంపాదకుడు :

[1938 1972]

శు|| కవారం 24 7 '81

దుర్మతి నామ సం. ఆషాఢ బ. అష్టమి

సంపుటము 74 : సంచిక 45

సంపాదకుడు :

శివలెంక రాధాకృష్ణ

*

పోస్టులో ఏడాది చందా రు. 67-60

ఆరు మాసాల చందా రు. 33-80

విడిప్రతి వెల రు. 1-25 పైసలు

ఆంధ్రపత్రిక కార్యాలయము

గాంధీనగరం. విజయవాడ-520 003

విషయానుక్రమణిక

అట్టమీదబొమ్మ


'సూర్యదేవుని రథచక్రం' (కోణార్క)

(ఫోటో : పి. [illegible])

కథలు :

సీరియల్ కథలు :

వ్యాసాలు, శీర్షికలు



ముఖచిత్రం

26—6—81 నాటి ఆంధ్ర సచిత్ర వారపత్రికలో వెలువడిన పద్మాఖన్నా ముఖచిత్రం ఎప్పటిలా మమ్మల్ని ఆకర్షించలేక పోయింది 34—35 పేజీలలో ప్రచురించిన అక్కినేని, శ్రీదేవి (ప్రేమకానుకలో)ల కలర్ స్టిల్స్ మాకెంతగానో నచ్చాయి. వీటిని కత్తిరించి మా ఆల్బమ్‌లో భద్రపరుచుకున్నాము.

వి. శ్రీవాణి (కరీంనగర్)

* * *

3—7—81న రాజ్యలక్ష్మి ముఖచిత్రంతో వెలువడిన ఆంధ్ర సచిత్ర వారపత్రిక చాలా ఆకర్షణీయంగా ఉంది ఆకర్షణీయమైన ముఖచిత్రాలను అందంగా తీర్చిదిద్దటంలో పైచేయి తమదే అని నిరూపించుకున్నారు.

ఇంద్ర సింహాసనం, రాగజ్వాలలు ఆసక్తికరంగా సాగుతున్నాయి. పత్రికకోసం వారం రోజులు ఆగలేక పోవుచున్నాము. మామూలు కథ, తప్పా ఒప్పా బాగున్నాయి. ప్రతి పేజీని ఆకర్షనీయంగా తయారు చేసే మీకు మా హృదయపూర్వక అభినందనలు

వంగూరు మోహన్‌రావు, మాటూరి, రామకృష్ణ (మధిర)

* * *

శ్రీదేవి ముఖచిత్రముతో వెలువడిన సంచిక సర్వాంగ సుందరంగా ఉంది. ఈవారం ప్రచురించిన కథలన్నీ బాగున్నాయి కార్టూన్స్ కడుపుబ్బ నవ్వించాయి. మీరు ప్రతివారం ఆంధ్ర సచిత్ర వారపత్రికపై హీరోయిన్‌ల ముఖచిత్రాలనుమాత్రమే వేయడం చాలా అన్యాయం. హీరోల ముఖచిత్రాలను, రాజకీయనాయకుల ముఖచిత్రాలను కూడా ప్రచురించడం ఎంతైనా న్యాయం చక్కటి ముఖచిత్రాలను వేయండి


గీత (మహబూబ్‌నగర్)

కథలు

మీరు 3—7—81 తేదిని వెలువరించిన రాజ్యలక్ష్మి ముఖచిత్రం మమ్మలను నిరాశపరిచింది ఇదే పత్రికలో 58వ పేజీలో ప్రచురించిన తప్పా? ఒప్పా? అను కథ చదవటానికి చాలా బాగుంది కాని జీవితంలో యిలాంటి మనుష్యులు ఎదురు పడటము అరుదు. చిరంజీవిలాగా దేశములో నిజాయితీగా ఉద్యోగ నిర్వహణ చేసే వాళ్ళు ఉంటే ఈ దేశంలో ఈ లంచగొండ్లతనము తగ్గి నిరుద్యోగ సమస్య ఉండేదికాదు

పాలూరి వేంకట చితంబరము, పాలూరి వేదవతి (శాశింకోట)

లోకం పోకడ * డిమెన్



భగవన్నుతి - ప్రాణం

భగవన్నుతి, ప్రాణం అనే రెండింటిలో ఏది గొప్పది! అని ప్రశ్న వచ్చినప్పుడు పిరల్లైన భక్తి కలవారు ప్రాణం కంటే భగవన్నుతివే అధికమని భావిస్తారు. ఏమంటే భగవన్నుతి వల్ల కలిగే ఫలం అత్యధికమైనది. శాశ్వతమైనది. అనిత్యమైన శరీరం కంటే అది ఎంతో ఉత్తమమైనది.

ఒకానొకప్పుడు ఒక భక్తుడు చర్మకారుడు ఉండేవాడు. అతడు తెల్లవారుజామునవే లేచి తన పల్లెకు కొంత దూరంలో ఉన్న క్షేత్రానికి పోయి, దేవాలయం ముందే నిలబడి, భగవంతుడి మీద పాటలు పాడి, తనివి చెంది, తిరిగి తన ఊరికి వచ్చి తన వృత్తిని నిర్వహిస్తూ కాలం గడిపేవాడు. ఇది అతని నిత్య కృత్యం. దేవుని స్తుతిస్తేనేగాని, ఏపనీ చేసేవాడు కాడు.

ఒకనాటి అర్ధరాత్రి, అతని యింటి దగ్గరి కోళ్ళ గూటిలో ఒక నక్క ప్రవేశించడానికి యత్నించింది. అప్పుడు అందలి కోళ్ళు కూశాయి. కోడికూత విని, తెల్లవారుజాము అయిందని తలచి, అతడు వాడుక ప్రకారం దేవుడి గుడికి బయలు దేరాడు. గాఢాంధకారం. అతడు దారితప్పి ఒక అడవిలో ప్రవేశించాడు. అక్కడ ఒక మర్రిచెట్టు మీదఉన్న ఒక బ్రహ్మరాక్షస్సు, అతనిని మింగడానికి వచ్చింది. తాను, ఆ దగ్గర వున్న క్షేత్రంలోని గుడికి పోయి పాటలు పాడి, భగవంతుణ్ణి స్తుతించి రావడం పరిపాటి అనీ, నాడుకూడా ఆ విధంగా దేవుణ్ణి స్తుతించి వచ్చాక తన్ను తినవచ్చనీ ఆ భక్తుడు ఎంతో ప్రాధేయపడి బతిమాలగా, నమ్మి ఆ భూతం అతణ్ణి విడిచి పెట్టింది! ఆ భక్తుడు తన సంకీర్తన ముగించుకొని తిరిగి అక్కడికి వచ్చి తన్ను తినవలెనని భూతాన్ని కోరాడు. కాని ఆ రాక్షస్సు దానికి సమ్మతించక నాటి పాటల ఫలం తనకు ఇచ్చి, ఆ రక్షోరూపం పోగొట్టి తన్ను రక్షించాలని ప్రార్థించింది. స్వల్పమైన ప్రాణం కోసం అధికమైన సంస్తుతి ఫలం ఇవ్వలేననీ, ప్రాణం కంటె సన్నుతియే తనకు ప్రధానమనీ చెప్పాడు. రక్షస్సు ఎంతో బతిమాలగా, తుదకు చివరి పాట ఫలం మాత్రం యిచ్చి తరింపజేసి, ఆ భూత రూపం పోగొట్టాడు. ప్రాణం కంటె భగవన్నుతియే గొప్పదని దీనివల్ల తెలుస్తున్నది.

– బులుసు వేంకటరమణయ్య

ఉత్తరాలు

కథలు

నటి రాజ్యలక్ష్మి ముఖచిత్రంలో వెలువడిన 3—7—81 నాటి ఆంధ్రపత్రిక చదివాము. చాలా బాగుంది. ముఖ్యంగా ఇందులో 'ఉప్పొ, ఒప్పొ' అనే ప్రవాణిగారిచే రచింపబడినకథ చాలాబాగుంది. రచయిత్రి కథలో న్యాయం కోసం నిలబడ్డ ఒక తండ్రి పాత్ర చాలా బాగా మలిచారు. అయితేచివర్లో ఆ తండ్రి కొడుకు కోసం సిఫారసుచేయబోతూ పడ్డ వ్యథ మమ్మల్ని కదల్చివేసింది. ఇక 'ఇంద్ర సింహాసనం' సీరియల్ చాలాబాగాసాగుతోంది. 'అశాశ్వతం' అనే కథలో రచయిత అంతః సౌందర్యమే ముఖ్యమని చాలాబాగాచెప్పారు. 'మామూలు కథ'లో రచయిత నేటి కథ తీరునుచాలా బాగా తెలియచెప్పారు. సినిమా శీర్షిక పేజీలు పెంచినందుకు మా ధన్యవాదాలు. కార్టూన్లు ముఖ్యంగా 46 పేజీలోని కాటూరిగారి కార్టూను మమ్మల్ని బాగా నవ్వించింది.

శేషు, ప్రసూన (గుంటూరు)

* * *

రచయిత్రి పిట్టారెడ్డి సూర్యకుమారిగారు వ్రాసిన 'రాగజ్వాల' సీరియల్ చాలాబాగుంది. నా అభిమాన నటి దీపతో వచ్చిన ఈ పత్రిక నాకు బాగా నచ్చినది. 38వ పేజీలో ఉన్న దియ ప్రదయొక్క స్టిల్స్ కన్నులపండువగా ఉన్నవి. కథలలో చిట్టెమ్మగారు...కథబాగున్నది. ఈ కథ ప్రతి భర్త భార్యకు చెప్పవలెననిపిస్తున్నను.

పి. ఆర్. వి. గోపాల్ [తాడిపత్రి]

10—7—81వ తేదీ ఆంధ్ర సచిత్ర వారపత్రికలో ప్రచురించిన కథలలో ఎన్నెన్ని కసుగాయల్ రాలె కథ మమ్మల్ని కదల్చివేసింది. ఇక చదువుకున్న తల్లులలా అన్న కథలో పిల్లలబాధ్యత ఒక్క తల్లికేనా! ఒక మగాడు ఆఫీసుపన్లుముగించుకుని తవసరదాలు తీర్చుకుని రాత్రి ఎనిమిదింటికి రాడం అదొక ప్రిస్టేజిలా వుంది. ఇంట్లో పిల్లలతో గడపొచ్చుకదా. ఉదయంవెళ్లి రాత్రికి తిరిగొస్తే ఆ తండ్రిపట్ల అభిమానం, ప్రేమ, ఒక క్రమశిక్షణ అనేది ఎలా అలవడుతుంది పిల్లలకు ?

పి. సబిత (కుప్పం)

సీరియల్

10 గంటలకు మా ఇంట్లో వంట పనిచేస్తున్న వాళ్లమల్లో పత్రికవచ్చిందని మాచెవులకు వినపడగానే వంట పని అలాగే వదలిపెట్టి హడావుడిగా వచ్చేశాము. కాని అట్టమీది రాజ్యలక్ష్మి బొమ్మ చూడగానే చాలా బోర్ అనిపించింది. కాని రాగజ్వాల సీరియల్ ఎలా ఉందో చూద్దామన్న ఆశతో చదివాము. కథలో వెంకట్రావు వేవిళ్లతో బాధపడటం చూసి జాలేసింది. కథ సాంతం చదివాక కడుపుబ్బేలా నవ్వాము. ఆ నవ్వులో మా వంట కూడా మాడిపోయింది.

ఆర్. గిరిజాశాస్త్రి, రుక్మిణి (టి.బి. డాం)

సినిమా

బులుసుగారి ధర్మపథం లో దుర్యోధనుని దురహంకారం చక్కగా వర్ణించారు. ఈ వారం సినిమా విశేషాలు కొంచెం తగ్గిస్తే బాగుండేది.

నౌపడా—గుణుపూరు రైలు మార్గం గూర్చి ఆర్. పద్మనాభరావుగారు మంచి గుర్తింపు తెచ్చారు. మొత్తానికి ఈ వారం పత్రిక అన్నివిధాలా బాగుందన్నది నిర్వివాదాంశం.

పి. శ్రీనివాసరాజు, భాస్కరరాజు, రంగరాజు
(విశాఖపట్టణం)

ఉత్తరాల శీర్షిక


నటి రాజ్యలక్ష్మి ముఖచిత్రంతో వెలువడిన పత్రికలో కాటూరిగారి కార్టూన్లు బహు పసందుగా ఉన్నాయి. ఈమధ్య ఉత్తరాల శీర్షికను చూస్తుంటే భయమేస్తూంది. పత్రికలోని కథల సారాంశం తెల్పుతూ పాఠకులు చిన్నసైజు మినీకథలని వ్రాసేస్తున్నారు. అంతేగాక మీరు కేవలం కొంత మంది పాఠకులకే ఉత్తరాల శీర్షికను పరిమితం చేయడం చాలా విచారించదగ్గ విషయం. మరియు పొగడ్తలతో వచ్చిన ఉత్తరాలు స్వీకరించమని ఒక ప్రక్క ప్రకటన చేస్తూ మరో ప్రక్క అలాంటి ఉత్తరాలే ప్రచురిస్తున్నారు.

యు. యు. ఉరుకుందు (ఎమ్మిగనూరు)

(58 వ పేజీ చూడండి)



"ఎందుకంటే, నేను మా కుటుంబానికి రోజు హార్లిక్స్ ఇస్తాను. హార్లిక్స్ ఇమ్మని డాక్టరు చెప్పినప్పటి నుంచి, ప్రతి రోజూ హార్లిక్స్ త్రాగటం మా కుటుంబానికి అలవాటు చేసాను. హార్లిక్స్ రోజంతా వారిని ఆరోగ్యంగా. చలాకీగా ఉంచుతుందని నాకు తెలుసు.



మీరు కూడా మీ కుటుంబం
లోని వారికి హార్లిక్స్ ఇస్తారు కదూ?"

HTD-HMM-6860



"ఆరోగ్య పోషణకు మూలాధారం హార్లిక్స్. వివిధ పోషకాహారాలతో అద్భుతంగా దానిని తయారుచేశారు. ఎన్నో ఏండ్లుగా సుస్థిరమైన మంచి ఫలితాలను యిస్తోంది. అందుచేతనే మా కుటుంబ సభ్యుల ఆరోగ్యాభివృద్ధికి, వారు రోజుల తరబడి చురుగ్గా ఉండేందుకూ హార్లిక్స్‌ను నేను శిఫారసు చేస్తున్నాను."

మంచి పుష్టికరమైనది

హార్లిక్స్ రిజిష్టర్డ్ ట్రేడ్ మార్క్

సీరియల్

నర్సింగ్‌హోమ్

శ్రీరంగం

(గత సంచిక తరువాయి)

మంజా చెప్పినట్లే జరిగింది రాజా విషయంలో. అతని తండ్రి "నీకు ఏం జరుగుతుందిరా యీ పల్లెటూర్లో! శుభ్రంగా పట్నంలో ప్రాక్టీసు పెట్టు దివ్యంగా. స్పెషలిస్టులకి-మూడువందలూ, నాలుగొందలున్న గడవ, ఏం అంత ఆదాయకరంగా ఉండదు. నువ్వు మొండిపడి పెట్టినా, ఇక్కడ ఉన్నవాళ్ళకు యింజక్షనూ మందూ యివ్వాలి. జబ్బుకు మందు చీటీ రాసిచ్చి మీరు కొనుక్కోండి అంటే చాలా అసహ్యంగా చూస్తారు. యింకా వాళ్ళు యీ కన్సల్టేషన్ ప్రాక్టీసుకు అలవాటు పడలేదు."

రాజా పాస్ అయి యింటికి వొచ్చి 'నాన్నా! నా చదువు అయిపోయింద'నగానే అతను వొక్కసారిగా వయస్సు తిరిగి వొచ్చిన వాడిలా ఉత్సాహపడ్డాడు. అతని తమ్ముళ్ళూ, చెల్లెళ్ళూ- యిక ఆనందాన్ని పట్టలేకపోతున్నారు. తన గురించి వీళ్ళంతా ఎన్నో ఏళ్ళు కష్టపడ్డారు. ఇక వీళ్ళకు విశ్రాంతి యివ్వాలి అనిపించింది. తండ్రితో 'నాన్నా! యిక నీవు యింటింటికీ సైకిలుమీద వెళ్ళి మందివ్వడం ఆపేయ్!'' అన్నాడు.

రాజాతండ్రి రామచంద్రుడు ఈ యాభై ఆరేళ్ళ వయసులో సైకిలుమీద ఇంటింటికి వెళ్ళి- యింజక్షను యిచ్చేవాడు. అతను ఆ చుట్టుపక్కలున్న నాలుగు పల్లెలకూ రోజుకొకసారియైనా వెళ్ళి వచ్చేవాడు. రోజు మొత్తం మీద అతని సైకిలు వొక ముప్పై అయిదుమైళ్ళు నడిచేది.

ఈ వయస్సులో-అతను అన్నన్ని మైళ్ళు వెళ్ళి వస్తూన్నాడంటే అది తనగురించే అని రాజాకు తెలుసు. అందుకే 'యిక యింటికి వచ్చినవాళ్ళకే వైద్యంచేయి - పల్లెపల్లెకు వెళ్ళొద్దు' అన్నాడు.

'సరే! మొదట నువ్వు డిస్పెన్సరీ పెట్టి దానిమీద ఆదాయం మొదలుకానీ! అప్పుడు నీవు చెప్పినట్లే చేస్తానులే' అన్నాడు.

తండ్రిని తను బలవంతంచేసి లాభంలేదు అనుకుని, సికిందరాబాదులో దగ్గర దగ్గర పదేళ్ళ తర్వాత కాలు పెట్టేడు రాజా.

సికిందరాబాదులో యీ పదేళ్ళలో ఎంతో మార్పొచ్చింది. వీధులన్నీ కిక్కిరిసిపోయేయి. రోడ్లు విశాలం అయేయి. రోడ్లమీద ట్రాఫిక్కు విపరీతంగా పెరిగిపోయింది. ఏ వీధిలో చూసినా డాక్టర్లే. వొకప్పుడు పిడికిలిలో యిమడగలిగే సికింద్రాబాదు ఎలా పెరిగిపోయింది? ఇక్కడ ఎంత మంది డాక్టర్లు ఉన్నా తక్కువే అనిపిస్తోంది. అయిదు అంతస్తుల భవనాలు మెయిన్ రోడ్డుకి ప్రక్కనే లేస్తున్నాయి. క్రింద షాపులకు మడిగలు. పైన కుటుంబాలకు ఫామిలీ పోర్షన్‌లూ, ప్రతీ పదిగజాలకూ వొక క్రొత్త కన్‌స్ట్రక్షన్.

మెయిన్‌రోడ్డు ఈ చివరనించి ఆ చివరి దాకా వొకసారి నడిచేడు. ప్రతీ యిరవై గజాలకు వొక డాక్టరు. ప్రతీ డాక్టరు దగ్గరా సంతరణ జరుగుతూన్నంత జనం. మెయిన్ రోడ్డుమధ్యలో వొక మడిగకు-'టులెట్' అని బోర్డు. రోడ్డు చివరకూడా అదే బోర్డు.

జరిగినకథ - 1: డాక్టర్ రాజా ఎం. డి. లో గోల్డ్ మెడల్ సంపాయించుకొంటాడు. ఇప్పుడు అతను తన కుటుంబాన్ని పోషించవలసి వున్నది. రాజా, మంజుల ఇరువురూ ఒకరినొకరు పరస్పరం ప్రేమించుకొంటారు. అతను ప్రాక్టీసు పెట్టి, కొంత ఆర్థికస్తోమత చిక్కిన తరువాత పెళ్ళి చేసుకోవాలని నిర్ణయించుకొంటారు.

మధ్యలో ఉన్న మడిగను విచారిదామని, అడిగేడు అద్దె ఎంత? అంటూ యాభైవేలు పగిడీ, నెలకు రెండువందలు అద్దె.

'యాభైవేలా?' అన్నాడు షాక్‌తో.

'నలభై అయిదు వేలదాకా నేనే ఆఫర్ యిచ్చేను. అతను యాభైకి దిగటంలేదు' అన్నాడొకాయన.

తర్వాత రెండో మడిగె విచారించేడు అది ముప్ఫై అయిదువేలకుంది. డిస్పెన్సరీ రోడ్డుమీద అయితే బాగుంటుందనుకొన్నాడు. కాని తను ఇన్నివేలు ఎక్కడ యిచ్చుకోగలడు? రోడ్డుకి ఉన్న సందుల్లో విచారించేడు. రోడ్డుకు దూరం అవుతూన్న కొద్దీ పగిడి తగ్గసాగింది. ఎంత దూరం వెళ్ళినా రెండు వేలకు తక్కువ గది అంటూ లేదు.

తనకు అంతంత యివ్వే స్తోమతలేదు. రెండు నెలల అడ్వాన్సూ, టేబిలూ, కుర్చీలూ అంతా కలిపి ఒక అయిదు వందల దాకా తను తట్టుకోగలడు. అంతకంటే మించి తనకు సాధ్యంకాదు.

తను స్పెషలిస్టు కాకపోతే పట్నానికి దూరంగా పెట్టుకొనేవాడు. కాని స్పెషలిస్టు ఎప్పుడూ ఊరికి సెంటర్లోనే ఉండాలి.

సాయంత్రం దాకా నాలుగు కొట్లు విచారించి, అసంతృప్తితో బస్సు పట్టుకుని తనవల్లెటూరు వెళ్ళిపోయేడు.

తండ్రితో జరిగిందంతా చెప్పి, 'నాన్నా! నేను యిక్కడే ప్రాక్టీసు మొదలు పెడతాను' అన్నాడు.

'ఇక్కడ నీకు స్థలం లేదు రాజా, నువ్వు రెండు రోజులు గడువియ్యి, నేను విచారిస్తానుగా. సికిందరాబాదులో డాక్టర్ విశ్వం అని పెద్ద సర్జన్ ఉన్నాడు! మన కరణానికీ అతనికీ మంచి స్నేహం. వాళ్ళిద్దరూ చిన్నప్పుడు కలిసి చదువుకున్నారు. ఇతను వొక్కమాట డా. విశ్వంతో చెప్పి మనకు సహాయం చేయమంటే అతను తప్పకుండా చేస్తారు. స్వతహాగా విశ్వం చాలా మంచివాడని ప్రతీతి.'

'అతనుమటుకు ఏం చేయగలరు నాన్నా? డబ్బు తప్పితే యింకే లాభంలేదు మడిగ సంపాయించే విషయంలో మటుకు...'

'చూద్దాంలే!' అన్నాడు తండ్రి.

మర్నాడు కరణం దగ్గరనించి ఉత్తరం తెచ్చి కొడుకుకు యిచ్చేడు. 'నీవు వెళ్ళి ఈ రోజే కలుసుకో' అన్నాడు తండ్రి.



అలాగే! అంటూ పది గంటలకు భోజనం చేసి మెల్లిగా వొంటిగంటకు చేరుకున్నాడు విశ్వం నర్సింగ్‌హోంకి.

అప్పటికే జనంతో ఉంది నర్సింగ్‌హోం. విశ్వం నర్సింగ్‌హోంలోనే తన షాపీ కూడా ఉంచుకున్నాడు.

తను వెళ్ళి వెళ్ళగానే లోపలికి వెళ్ళి అతన్ని కలిసేద్దాం అనుకున్నాడు. కాని యింతమంది పేషంట్సుని తోసుకొని, వైద్యశాస్త్రానికి సంబంధించిన, తన స్వంత పని గురించి అతన్ని కలవడం బాగుండదు. అందర్నీ అయిపోనీ! అని అనుకుని అక్కడే ఉన్న స్టూల్ మీద కూర్చున్నాడు. తన్ను చూసినఅటెండరు కుర్రాడు దగ్గరికి వొచ్చి తనకూ వొక నెంబరు యిచ్చేడు క్యూలో తనే ఆఖరు తన నెంబరు వచ్చేటప్పటికి మూడుఅయింది.

లోపలికి వెళ్ళి తన్ను తాను పరిచయం చేసుకుని కరణం ఉత్తరం ఇచ్చేడు ఉత్తరాన్ని చదివి విశ్వం రాజాతో "ఈ కాలంలో మడిగ దొరకాలంటే బోలెడంత డబ్బు పోయాలి—డాక్టర్. బిగినర్స్, మినించికాదు అంతంత డబ్బు పెట్టడం. మీకు అబ్జెక్షన్ లేకంటే యీ నర్సింగ్‌హోంలోనే ఆ మూల మలుపు గది ఖాళీగా వుంది. దాన్ని స్టోర్ రూంగా వాడుకుంటున్నా. మీరు ప్రాక్టీసు చేసుకుంటా నంటే ఆగది ఖాళీచేయించి రేపుయిస్తాను నా మెడికల్ కేసులన్నీ మీకే పంపిస్తాను. ఏమంటారు?" అంటూ అడిగేడు బాగ్ సర్దుకుంటూ.

'అంతకంటే యింకేం కావాలండీ, చాలా థాంక్స్' అన్నాడు రాజా.

డాక్టర్ యింటి దగ్గర కొంతమంది గెస్ట్‌లు వొచ్చేరనీ మెసేజ్ వచ్చింది. 'వాళ్ళు రాకపోతే మీతో కొంతసేపు గడిపేవాడ్ని; నన్ను క్షమిస్తారా' అన్నాడు విశ్వం.

'వెళ్ళండి సార్' అని 'అద్దె ఎంత?' అన్నాడు.

'నాకు అసలుఅద్దె తీసుకోవాలని లేదు; ఎందుకంటే దాన్ని అద్దెకివ్వాలనే ఉద్దేశంతో నేను ఉంచుకోలేదు. కాని యిప్పుడు మీదగ్గర ఏం తీసుకోకపోతే మీకు చాలా ఎంబరాసింగ్‌గా ఉంటుంది. అందుకే నెలకు వంద ఇవ్వండి' అంటూ బయటికి వచ్చేడు.

'థాంక్స్ సార్' అన్నాడు రాజా.

'రేపు వచ్చేముందు మీ బోర్డు వొకటి తెచ్చి తగిలిస్తే— నలుగురికీ తెలుస్తుంది.'

'సరేసార్, నమస్తే' అని సంతోషంగా హోటల్‌లో కాఫీ త్రాగి తన పల్లెకు వెళ్ళే బస్సు ఎక్కేడు.

* * *

డాక్టర్ రాధాకృష్ణ యింటర్‌లో నాలుగు సార్లు తప్పి— చదివి ఫెయిల్ అయే అంత బుద్ధితక్కువ పని యింకేంలేదు అన్న నిర్ణా రణకు వచ్చి, కళ్ళు తెరచి ప్రపంచాన్ని పరికించేడు. ప్రతిచోటా నిజాయితీ విలలేకుండా, అవసరంలేకుండా వెలివేయబడి ఉంది. తన పద్ధతులు మార్చేసేడు. పద్ధతులతోపాటు అవతారం కూడా మార్చేసేడు. తలమీదఉన్న చిన్న వెంట్రుకలను పెంచేసి అమితాబ్ కటింగ్ చేయించేడు. హైహీల్సు, బెల్ బాటమ్స్, చేతికి ఒక స్టీల్ కడియం 'స్టూడెంటు అంటే అణుకువకు మారురూపం కాకుండా, భయంకరంగా కనపడాలి. కనిపిస్తే ఎదుటివాళ్ళకు కంపరం ఎత్తాలి' — అన్నట్టు కనపడసాగేడు.

అయిదోసారి యింటర్ గైడ్స్ పెట్టుకుని కాపీవేసి యింటర్ అయిందనిపించేడు. అప్పటికే అతని వయస్సు యిరవైమూడు

'ఇప్పుడు ఏంచేయాలి?' అన్న ప్రశ్న పాస్ అయింతరువాత అతనికి కలిగింది.

యింటరుకి తన కండల్నిపోషించే ఉద్యోగంరాదు ఏదైనా బిజినెస్ చేద్దామంటే తన దగ్గర డబ్బులేదు. అసలు డబ్బేఉంటే తను యీచదువంటూ ఎందుకు చదివేవాడు?

తనకు యీమధ్య షోకులు ఎక్కువయేయి,

నర్సింగ్ హోం

తండ్రిని డబ్బు అడగాలంటే కొంచెం సిగ్గుగా ఉంది ఆ సిగ్గును చంపేందుకు విశ్వ ప్రయత్నం చేసినా పూర్తిగా చావటం లేదు. అందు గురించి చిన్న సైజ్ బిజినెస్ ఎన్నుకున్నాడు. అందులో అయిదో పదో వస్తే దాంతో తన రోజూ సరదాలు లాగేస్తున్నాడు

కాని తనకు యిలా బ్రతకాలని లేదు. మహారాజులా అన్ని షోకులతో బతకాలని ఉంది. అది ఎలాసాధ్యం అవుతుంది అనుకున్న సమయంలో యింటర్ అత్తెసరు మార్కులతో పాస్‌అయేడు.

ప్రస్తుతం దమ్మిడీకుకూడా కొరగాని యీ డిగ్రీతో ఏంచేయాలి అన్న ఆలోచన.

తనా ఏ బీ.యస్‌సి , ఎం ఎస్‌సి యో చేసిటీచరుగా పోలేడు అందులో ఆదాయం సంవత్సరానికి పదికంటే పెరగదు. బీకాం చేసి ఎకౌంటెంట్‌గా పోలేడు,తనకు లెక్కలు అంతగారావు. కాబట్టి ఏడ్యకేట్ అవుదా మంటే తను నోరు తెరిస్తే పువ్వులేరాలాయి ఆ పువ్వుల్ని జడ్జి సహించడు వీటన్నిటికంటే మెడిసిన్ సీటు సంపాయించి డాక్టరు అవుతే మన మార్కులకు ఏది అయినా మందని యిచ్చి పుష్కలంగా డబ్బు సంపాయించే యెంచు. కాని యీ అత్తెసరు మార్కులకు మెడిసన్‌లో సీటు ఏవరిస్తారు ? వెనుకబడిన తరగతులవాళ్ళకే యీ మార్కులతో సీట్ దొరుకుతుంది. తను ఏ తరగతివాడైనా ఫర్వాలేదు. ఆ వెనుకబడిన తరగతి సీటు సంపాయించాలి.

చాలా కష్టపడి వెనుక తరగతి జాతి వాణ్ణన్న సర్టిఫికేట్ పొంది, స్కూల్ రికార్డు కూడా మార్పించి మెడిసన్ సీటుకుఅప్లికేషన్ పెట్టేడు సీటు వచ్చింది. దానికి తోడు స్కాలర్‌షిప్! పుస్తకాలను కూడా ఫ్రీగా ఆ సర్టిఫికేట్‌మీదే సంపాయించేసేడు.

అతని చేతులో స్కాలర్‌షిప్ డబ్బు ఆడు తూంది. అతను పట్నంలో పేరు పొందిన టైలర్ దగ్గర అన్నీ టెరిలిన్ బట్టలే లేటెస్ట్ ఫాషన్‌తో తనే సలహాయిచ్చి కుట్టిం చేసుకున్నాడు.

మెడికల్‌కాలేజీలో రాధాకృష్ణలా బట్టలు తొడిగేవాళ్ళే లేరు అన్న పేరు పడ్డాడు. అతను కాలేజీ కల్చరల్ సెక్రటరీగా కంటెస్ట్ చేసి, ఎలక్షన్లలో చాలా గొడవపెట్టి, ప్రొఫెసర్ల దృష్టికి చేరుకున్నాడు.

ఆ ఎలక్షన్సులో కాలేజీ ప్రెసిడెంటుగా నిలబడే కుర్రాడి దగ్గర, నీకు సపోర్టు చేస్తానంటూ డబ్బు కొట్టేసి, ఖర్చు పెట్టేసుకున్నాడు

రెండో సంవత్సరం పరీక్షల టైముకి రాధాకృష్ణ నోటెడ్ ఫిగర్ అయ్యేడు

అతని లెక్చరర్లూ— అతనితో 'నువ్వు క్లాసెస్‌కు సరిగా రావటంలేదు, నీ అటెండెన్స్ చాలా తక్కువగా ఉంది ప్రొఫెసర్లకు కంప్లెంట్ చేస్తాము. నిన్ను పరీక్షకు కూర్చోనియ్యం' అంటూ అతన్ని బెదిరించేవారు అతను వాటిని లక్ష్యపెట్టలేదు.

సరిగా పరీక్షలు నెల ఉన్నాయనగా, యిక అటెండెన్స్ అందరిదీ రెండు రోజుల్లో చూస్తారు ప్రొఫెసర్లు అని అనుకున్న టైముకి రాధాకృష్ణ వొకరోజు ప్రిన్సిపాలు లేని సమయంలో— అటెండెన్సు రిజిష్టరు ఉన్న స్థలాన్ని కాల్చేసి అటెండెన్సు రిజిష్టరు నామరూపాలు లేకుండా చేసేడు. లెక్చరర్స్‌కి యీ సంగతి తెలిసినా యీ సంఘటనతో కొంత భయపడి యితని గురించి ప్రిన్సిపాల్‌కు చెప్పకుండా, 'పోనీలే పరీక్షకు కూర్చుంటే కూర్చున్నాడు. పరీక్షాధికారులే అతన్నిచూసుకుంటారు పరీక్షకు కూర్చున్నంత మాత్రాన పాస్ కావాలి అని ఎక్కడ వుంది—' అంటూ వొదిలేసేరు. పరీక్షకే కూర్చోలేడు అనుకున్న రాధాకృష్ణ రోల్ నెంబరుతో ఎగ్జామ్స్ గదిలో కనిపించేటప్పటికి అతని స్నేహితులు ఆశ్చర్యపోయేరు మొదట.

మెడికల్ కాలేజీలో అన్నిటికంటె సులభం పరీక్షకు కూర్చోడం. అన్నటికంటే కష్టం పరీక్ష పాస్ అవడం పుస్తకాలు చూసి థీరీ రాసినా ప్రాక్టికల్ దెబ్బతింటాడు థీరీలోనూ పాస్ మార్కులు రావాలి, ప్రాక్టికల్స్‌లోనూ పాస్ మార్కులు రావాలి రెండింటిలో ఏందులో ఫెయిల్ అయినా రెండూ తిరిగి యివ్వవలసిందే! ఇంకో సంగతి-లెక్చరర్స్‌మీద అధికారం చెలాయించొచ్చుకాని బాస్‌లముందు పిల్లిలా ఉండాల్సిందే వాళ్లతో అగౌరవంగా ప్రవర్తించినా, అణకువ చూపించకపోయినా ఆ విద్యార్థి జీవితాంతం కాలేజీ విడవలేడు, ఆ సబ్జక్టు పాస్ కాలేడు.

రాధాకృష్ణ ధాటికి, కాలేజీలో మిగిలిన వాళ్లు భయపడినా బాస్‌లు మాత్రం అతన్ని అందరిలో వొకళ్లగానే చూసేవారు.

రాధాకృష్ణ సెకండ్ యియర్ పరీక్ష తప్పేడు ప్రాక్టికల్స్‌లో ఎగ్జామినర్ 'యూ సుపిడ్ ఫెలో! నీకు ఫండమెంటల్స్ కూడా రావే! మెడికల్ టరమ్స్ అనేందుకు నోరు కూడా తిరగడే' అంటూ అతన్ని బాగా దులిపి పంపించేసేడు.

అప్పటినుండి రాధాకృష్ణ దండయాత్ర మొదలయింది వరుసగా రెండేళ్లు తప్పేడు. అంటే నాలుగుసార్లు. అప్పటికి అతని వయస్సు యిరవైఏడు అతని నరాల్లో అల్లర్లు మొదలయేయి. పరీక్షలు ఏమయినా ఫర్వాలేదు. రాత్రి అయిందంటే ఆడపిల్ల ప్రక్కనలేకుండా అతనికి రోజు గడవటంలేదు.

వొకరోజు అవతలికిపోయేందుకు జేబులో డబ్బులు లేక అవస్థపడూ—యీరోజు ఎలా గడుస్తుందా అని — అనుకున్నరోజు అతని అత్తకూతురు ఊరినించి వచ్చింది. రాధాకృష్ణకు సుగుణ మొదటినించీ అనుకున్న సంబంధమే 'పిల్లకు యిరవైఏళ్ళు వొచ్చేసేయ్ ! మెట్రిక్యులేషన్ కూడా పూర్తయింది' అంటూ అతని మేనమామ గొడవ పెట్టేస్తున్నా 'చదువుపూర్తికాకుండా ఎలా?' అంటూ దాటేస్తూవొచ్చేవాడు.

ట్రెయిన్‌లో అలసిపోయి వచ్చినవాళ్ళు ఆరోజు రాత్రి భోంచేసి పడుక్కున్న తర్వాత, మరదలు సుగుణని మాటల నెపంతో తన గదిలోనే ఉంచేసేడు కాబోయే భార్యాభర్తలు —ఎన్నాళ్ళ తర్వాతో కలుసుకున్నారు. మాట్లాడుకోనీ ! అంటూ అందరూ అంతగా పట్టించుకోలేదు. అందరూ పడుకున్నతర్వాత సుగుణను స్వాధీనం చేసుకున్నాడు రాధాకృష్ణ.


ఆమె ఉన్న వారంరోజులూ, అతను బయటికి పోవలసిన అవసరం అసలు కలుగలేదు. ఆమె వెళ్ళిన తర్వాత తిరిగి పాత కూపానికి తరలేడు

రాధాకృష్ణ తండ్రి మామూలు చిన్న క్లర్కు. అతనికి ఉద్యోగం చేయాలంటే విసుగు తినిపడుకో అంటే సంవత్సరం తరబడీచేయగలడు. కొడుకు తొందరగా డాక్టరు అవుతాడు, తమ ఉద్యోగం రిజైన్ చేసి తినిపడుకోచ్చు అని ఊహ యిచ్చిన ఉత్సాహంతో ఆరోజుగురించి ఎదురుచూస్తూ యీ రోజు వెళ్ళొని ఉన్నాడు.

కాని రాధాకృష్ణ ప్రతి ఆరునెలలకూ ఫెయిల్ అవుతూంటే అతనికి బ్లడ్ ప్రెషర్ పెరుగుతూవచ్చింది. కొడుకుని యిష్టం వొచ్చినట్లు తిట్టేవాడు తండ్రిని తను దేనికీ డబ్బు అడక్కపోయినా, రెండు పూటలా యింతపడేసేందుకే యిన్ని తిట్లా ! తన బట్టా, స్కూల్‌ఫీజులూ, యితర ఖర్చులేగాని తను తండ్రిమీద రుద్ది ఉంటే అతను ఏం చేసేవాడో ! అప్పుడప్పుడు రాధాకృష్ణ ఆలోచించేవాడు.

వొక నాలుగు నెలలకు, రాధాకృష్ణ మేనమామ సుగుణను తీసుకుని రాత్రి యింటికి వొచ్చి పెద్ద ఘర్షణ పెట్టేడు. తన కూతురికి నాలుగోనెల కడుపనీ, దానికి వెంటనే పెళ్లి చేయాలనీ, అందర్నీ పిలిచే

(52 వ పేజీ చూడండి)



విజయవాడ కార్పొరేషన్ :

మూడు దశాబ్దాల మాట. ఒక ఇటలీ పత్రికా రచయిత విజయవాడకు విచ్చేసినాడు. ఆయన దుర్గగుడి పరిసరాల నుంచి పట్టణాన్ని తిలకించి ఆనందం పట్టలేక మీ బెజవాడ మా వెనిస్ నగరంలా ఉందండీ. ఊరినిండా కాలువలు ఊరి పక్కన నది. ఊరి మధ్యన అందంగా కొండలు, గుట్టలు—వోహో! ఎంత అందం! కాని, శుభ్రత ఒక్కటే తక్కువ. కాలువ గట్లను చక్కా చేసి, గుట్టల మధ్య రోప్‌వే వేయించి, నది ఒడ్డులో పార్కులు వేయిస్తే అచ్చంగా వెనిసే అన్నాడు. వట్టి వెర్రిబాగులవాడు అన్నాము అంతా కలిసి.

“మేము ఆంధ్రులం. అపరిశుభ్రత మా జన్మ హక్కు” అని మరీ మరీ చెప్పాం. కాని, మూడు దశాబ్దాలలో విజయవాడ పరిస్థితిలో కొంత మార్పు రాకపోలేదు. గవర్నర్ శ్రీ అబ్రహాం జూన్ 11న జారీచేసిన ఆర్డినెన్సువల్ల విజయవాడ నగరపాలక సంస్థ స్థాయికి ఎదిగింది గనుక, తదనుగుణంగా అందాలవాడ కాగలదని ఆశించవచ్చు. శ్రీ అజిత్‌సింగ్ పుణ్యమా అని ఆనాడు విజయవాడ కొంత అందాలు దిద్దుకుంది. మా ఊరిని నీవెవరోయ్ అందంగా చేయడానికి?—అని పట్టణపు పెద్దలు అతన్ని నానాతిప్పలూ పెట్టారు. అతనిని మరొక చోటికి మార్చే వరకు వారు కునుకు తీయలేదు. కార్పొరేషన్‌కు రాబోయే ప్రత్యేకాధికారి అలాటి విఘ్నాలన్నింటినీ తోసుకొంటూ ముందుకు వెళ్లి విజయవాడను విభూత్య రీతులలో తీర్చిదిద్దుతారని ఆశించవచ్చు.

హైదరాబాదు నోట్‌బుక్

“ప్రజాసారధి” సాయం పత్రిక :

ముఖ్యమంత్రి శ్రీ అంజయ్య మే 22న ప్రెస్‌క్లబ్‌లో “ప్రజాసారధి” సాయంకాల పత్రికను ఆవిష్కరిస్తూ, ప్రభుత్వం పత్రికల స్వేచ్ఛకు ఆటంకం కలిగించదని, ప్రజాస్వామ్యం మనుగడకు పత్రికా స్వేచ్ఛ ఎంతయినా అవసరమని నొక్కి చెప్పారు. నిష్పక్షికంగా వార్తలు వ్రాయవలసిన బాధ్యత పత్రికలపై వుందని ఆయన అన్నారు. పత్రికలు, ప్రజలు ఇచ్చే సలహాలను మంత్రులు పాటించాలని, ఆయన అన్నారు. న్యాయశాఖామంత్రి శ్రీ అయ్యపురెడ్డి మాట్లాడుతూ, పత్రికల స్వేచ్ఛకు హద్దులు నిర్ణయించుకోవలసిన వారు పత్రికల అధినేతలేనని అన్నారు. పత్రికలు, ప్రభుత్వం రెండూ ప్రజా ప్రతినిధులేనని విధాన పరిషత్తు ఉపాధ్యక్షుడు శ్రీ కేశవరావు అన్నారు. కార్మిక శాఖామంత్రి శ్రీ జి. వెంకటస్వామి తమ ప్రసంగంలో పత్రికలు ప్రస్తుతం తమ వెంట పడ్డాయని, పత్రికలు వ్యక్తిగత విమర్శలు లేకుండా వ్యవహరించాలని అన్నారు.

శ్రీ పెండేకంటి ప్రసంగం :

ఇండో—అరబ్ లీగ్ జూన్ 15న ఏర్పాటు చేసిన ఒక సమావేశానికి అధ్యక్షత వహించిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య ప్రసంగిస్తూ, ఇరాక్, ఇరాన్ దేశాలు రెండూ భారతదేశానికి మిత్ర దేశాలే గనుక వాటి మధ్య యుద్ధం విచారకరంగా ఉందని ఐక్యరాజ్యసమితి ఈ సమస్య పరిష్కారానికి త్వరలో కృషి చేయాలని అన్నారు. ఇజ్రాయెల్ ఇరాక్‌పై యుద్ధవిమానాల చేసిన దాడిని భారతదేశం ఖండించిందని, అరబ్బుల న్యాయమైన కోర్కెలను భారతదేశం ఎల్లప్పుడూ బలపరుస్తున్నదని ఆయన అన్నారు. ఇరాక్ రాయబారి శ్రీ ఫాదిల్ ఎస్. అల్ అజాని ప్రసంగిస్తూ ఇరాన్-ఇరాక్‌ల మధ్య జరుగుతున్న యుద్ధాన్ని పరిష్కరించేందుకు ఎవరు మంచి సూచన చేసినా తాము స్వీకరిస్తామన్నారు. 1975లో ఉభయ దేశాల మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం సరిహద్దుల పునర్వ్యవస్థీకరణ జరుగవలసి ఉండని, కాని ఆ ఒప్పందాన్ని ఇప్పటి ఇరాన్ నాయకులు తుడిచిపెట్టారని, షా పాలన కాలంలో పధ్నాలుగేళ్లపాటు ఇరాక్‌లో తల దాచుకున్న ఆయతుల్లా ఖొమైనీ అధికారంలోకి వచ్చిన పిదప గతాన్ని మరచి, మస్లిములా విద్వేషాలను రెచ్చగొడుతున్నారని, ఇరాక్‌లో ముస్లిములు అత్యధిక సంఖ్యలో ఉన్నప్పటికీ మత ప్రసక్తిరహిత రాజ్యమని ఆయన అన్నారు. భారతదేశానికి ఏటా 60 లక్షల టన్నుల పెట్రోలు సరఫరా చేస్తున్నామని భారతీయ సంస్థలకు తమ దేశంలో ఎన్నో పనులు చేసేందుకు అవకాశం కలిగించామని ఆయన అన్నారు. ఒరిస్సా మాజీ గవర్నరు విహార్ అన్సార్ అలీఖాన్ ప్రసంగిస్తూ ఇస్లాం ఏర్పడక ముందే భారత - ఇరాక్ దేశాలకు సంబంధం ఉండేదన్నారు. ఆర్థికశాఖ మంత్రి శ్రీ ఎం. ఎ. అజీజ్, భారీ పరిశ్రమల శాఖామంత్రి శ్రీ ఎం. బాగారెడ్డి, విధాన పరిషత్తు ఉపాధ్యక్షుడు శ్రీ కె. కేశవరావు ప్రసంగించారు.

ఉపశ్రుతి :

పుస్తకావిష్కరణోత్సవాలు మరీ ఎక్కువయి పోయాయి. సినిమా చూస్తే వినోదం— అన్నారు నాతో ఒకరు. సినిమాలను వినోదంకోసం చూస్తున్నారుగా అలాగే పుస్తకం కూడా ఆవిష్కరించే ముందే ఆ పుస్తకం చదివితే మంచిది అన్నారు మిత్రులు చీమకుర్తి శేషగిరిరావుగారు. ఇంతకూ ఎవరికీ వినోదం? అని ప్రశ్నించారు మిత్రులు మావిడిపూడి కృష్ణమూర్తిగారు. రచయితకు, ఆవిష్కర్తలకు, వక్తలకు వినోదం. పరస్పర ప్రశంసలు వినలేక శ్రోతలకు విషాదం అన్నారు—ప్రక్కన ఉన్న మరొకరు.

— తిరుమల రామచంద్ర.




పెరిగే పిల్లలకి కావాలి కాంప్లాన్
కేవలం కాంప్లాన్® లోనే వాళ్ళకు ప్రతి రోజూ అవసరమయ్యే 23 కీలక ఆహార పదార్థాలున్నాయి
పెరిగే పిల్లల పోషణకి, ప్రత్యేకంగా కొన్ని ఆహార పదార్థాలు అవసరమవుతాయి. ఎందుకంటే సామాన్యంగా వారి పెరుగుదల 15, 16 ఏళ్ళొచ్చేసరికి రమారమి పూర్తవుతుంది గనక.
అందుకే, మీ పిల్లలకు అవసరం కాంప్లాన్— యిప్పుడే. కాంప్లాన్‌లో ప్రోటీన్లు (20%) వుండటమేగాకుండా, పిల్లలకు లభించగల అత్యుత్తమమైన ప్రోటీన్లు (పాల ప్రోటీన్లు) ఉన్నాయి మరి. పెరిగే వయస్సులో వారికి అవసరమయ్యే 22 యింకా యితర కీలక ఆహార పదార్థాలున్నాయి కూడాను. గుర్తుంచుకోండి, కాంప్లాన్, డాక్టర్లు ఎక్కువగా సిఫార్సు చేసే ఆరోగ్యబద్ధమైన ఆహారం.
కాంప్లాన్ రుచికరమైన చాక్లెట్, ఏలక్కాయ-కుంకుమపువ్వు, స్ట్రాబెర్రీ సువాసనలలో దొరుకుతుంది—ప్లెయిన్ (సాదా)గా కూడా.
కాంప్లాన్®
—సంపూర్ణంగా ఆరోగ్యబద్ధమైన ఆహారం
Glaxo
Complan
COMPLETE PLANNED FOOD
STRAWBERRY FLAVOUR
ఉచితం!
32 పేజీల పుస్తకం
"కుటుంబానికంతటికీ శరీర పోషణకు సలహాలు"
50 పైసల స్టాంపును జతపరిచి వీరికి రాయండి :
పోస్ట్ బ్యాగ్ నం. 19119 (కాంప్.) G-94
బొంబాయి—400 025

అది గ్రీష్మఋతువు మధ్యాహ్నకాలం. ఎండ ప్రచండంగావుంది. వడగాడ్పు హోరున వీస్తూ మనిషిని కూడా ఆవిరిని చేసేటట్టుంది.



పరీక్ష

ఎల్యా నారాయణ్

చిరంజీవి పీక్కుపోయిన ముఖంతో హుస్సురని నిట్టూర్చుతూ యింటికివచ్చాడు. చన్నీటితో ముఖం కడుక్కొని, తేలబడి ఈజీ ఛైర్‌లో వాలిపోయాడు కొడుకు ముఖంలో చిందులాడుతున్న నిరాశా, నిస్పృహలను చూసి భారంగా వంటింటికేసి వెళ్ళింది జానకమ్మ.

బాధగా కణతలు నొక్కుకుంటున్నాడు చిరంజీవి. ఏదో అంతులేని ఆవేశం, ఏదో చెయ్యాలన్న పట్టుదల మనిషిని నిలువెత్తున ఊపేస్తున్నాయి.

సరిగ్గా యింకా రెండు రోజులు వున్నాయి పరీక్ష ఫీజు కట్టడానికి. తను ఆ నంభై రూపాయలు కట్టకపోతే పరీక్షకు కూర్చోబెట్టరు. ఇన్నాళ్ళూ తను చదివిందీ వ్యర్థమవుతుంది. ఇంట్లో వున్న కాస్త నగానట్రా తన మూడేళ్ల చదువుకే అర్పితమయ్యాయి. పోనీ స్కాలర్‌షిప్ లాంటి దేమైనా వచ్చిందా అంటే, తనేదో అగ్రకులం వాడట! అలాంటి స్కాలర్‌షిప్‌లకు తను అర్హుడు కాడట. ఏ ఏమిటీ కులాల ప్రసక్తి. అగ్రకులాల వారందరూ ఐశ్వర్యంతో తులతూగుతున్నారా? వాళ్ళలో పేదవాళ్ళు లేరా? మరి వాళ్ళ సంగతేమిటి? "మేం వెనకబడిన కులాల వారినే ఉద్ధరిస్తాం" అని మడిగట్టుకు కూర్చుంటే, మిగతావారి సంగతేమిటి? తను గొప్ప కులంలో పుట్టడమే గొప్ప నేరంగా పరిగణించింది. అసలీ కులాలు, మతాల ప్రసక్తి యెందుకు? మనిషిని మనిషిగా యెంచి చూసినపుడు ఈ కులాలేగా??

చిరంజీవి మనస్సు చికాకుతో, అశాంతితో వీగిపోయింది. తను ఈ ఫీజు నిమిత్తమయి ఎందరెందరినో అడిగి చూశాడు. అందరూ మొండి చెయ్యి చూపించారు. పాపం! వారికి మాత్రం ఎక్కడి నుండి వస్తుంది? తను

ఆశగా కళ్ళు విప్పి చూసుకుంటూ తిరుగుతూ కనిపిస్తున్నాయి. జీవితం చివరి దశవరకూ కష్టాలే అనుభవించి, యింకా అవకాశంవుంటే తనకొడుక్కు పాయసదానాన్న అదుర్దా కనిపిస్తోంది శిథిల భవనంలావున్న తన తల్లి దీన ముఖవైఖరి చూడగానే చిరంజీవి గుండె కలుక్కుమంది. ఈ చల్లని తల్లిని, ఆమృతమూర్తిని సుఖపెట్టని తన జన్మ ఎందుకనుకున్నాడు. తనలో పొంగే భావపరంపరను అణచుకుంటూ "ప్రయత్నిస్తున్నానమ్మా! నువ్వేం గాభరా

వీక్‌నెస్ ఎలా వచ్చింది? ఒకవేళ పరీక్షను తలుచుకొని 'నెర్వస్' అవుతున్నారా? సన్నని శుష్కహాసం చిరంజీవి పెదవులమీద వెలిసింది.

పార్కులోవున్న వీరేశలింగం గ్రంథాలయంకి వెళ్ళాడు. ఆరోజు పేపరు తీసుకొని ఓ మూల కూర్చొని చదవసాగాడు. యథాలాపంగా పేపర్‌ని తిరగేస్తున్న చిరంజీవి హఠాత్తుగా ఒకచోట ఆగిపోయాడు. గుండెలు వేగంగా కొట్టుకుంటున్నాయి. జాగ్రత్తగా పేపర్‌ని మడిచి చదవసాగాడు—

స్నేహితుడు ఫీజు డబ్బు రేపు ఇస్తానన్నాడమ్మా. ఇక నువ్వేం దిగులుపడకు" అన్నాడు.

"దీపం పెట్టేవేళకు ఎంత మంచి మాట చెప్పావురా" అని సంతోషంగా లోనికి నడిచింది.

కలుక్కుమంది చిరంజీవి హృదయం. తను అబద్ధం చెప్పి, తల్లిని వంచిస్తున్నాడు. కానీ తప్పదు తను నిజం చెప్పితే ఆ హృదయం తట్టుకోలేదు.

భగవంతుడు తనకి ఐశ్వర్యం యివ్వకపోయినా సంపూర్ణమైన ఆరోగ్యవంతమైన శరీరాన్ని మాత్రం యిచ్చాడు. తను సునాయాసంగా నాలుగు వందల సి. సి. రక్తాన్ని దానం యివ్వొచ్చు.

అర్ధరాత్రి తండ్రి తప్పతాగి వచ్చాడు తూలుతూ. కాస్సేపు తిట్లతో అరుపులతో మారుమ్రోగి, ఒంటిగంటకు మళ్ళీ ప్రశాంతత ఆవరించింది. నిద్రపట్టడంలేదు చిరంజీవికి. ఎప్పుడెప్పుడు తెల్లారుతుందాని యెదురు చూస్తున్నాడు గొంతులో గుటకపడక దగ్గు తెర వచ్చింది. కాస్సేపు గిలగిలలాడాడు. అబ్బ! ఏమిటీ దగ్గు. ఈ పరీక్షలముందు ఏం జ్వరం ముంచుకువస్తుందో? అలా మాగన్నుగా ఉండిపోయాడు.

* * *

మర్నాడు ఉదయం హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ దగ్గర బెరుగ్గా నిలబడ్డాడు చిరంజీవి. అంతా ఒకటే గాభరాగా వుంది చిరంజీవికి. మెల్లగా వార్డ్ బాయ్‌ని అడిగేడు డబ్బెంత యిస్తారని. వంద సి సి.కి పదిహేను రూపాయలిన్నాడు. చిరంజీవి హృదయం ఆనందంతో గంతులు వేసింది. నర్స్ రాక కోసం ఎదురుచూస్తూ, ఆలోచిస్తున్నాడు. అతని కళ్ళముందు తను ఫీజు కట్టినట్టు,

చూస్తూనే వున్నాడు, తన మిత్రుల దైనందిన జీవితాల్ని. 'రేపు' అన్న పదం చిరంజీవి గుండెల్లో భయాన్ని, ఆందోళనను రేకెత్తిస్తూంది. బలవంతంగా కళ్ళు మూసుకున్నాడు.

చిరంజీవి తండ్రి లోకనాథం ఒక ప్రైవేట్ ఫరంలో వాచ్‌మెన్‌గా పని చేస్తున్నాడు. అతనికొచ్చే జీతం అతని తాగుడుకే సరిపోదు. ఇంట్లో పెళ్ళాం బిడ్డలు ఎలాగున్నారన్న సంగతి వాడి కక్కరలేదు. భార్య అంటే వాలుగుతంతే ఏదో, వేళకి తిండి పెట్టేది అని లోకనాథం భావం. లేకగా తిరిగే తండ్రి పైన చిన్నప్పటినుండీ ఏటువంటి అభిప్రాయంలేదు చిరంజీవికి, సృష్టిలో యిలాంటి మనుషులూ వుంటారని తెలుసుకున్నాడు. తను చాలా తొందరపడి కాలేజీలో చేరాడని బాధపడే వాడు. యిల్లు గడవడానికై తన తల్లి కుట్టు మిషన్‌పనులు వగైరాసంపాదనకు, తనూ తోడు వుంటే ఎంత బాగుండేదోనని అనిపిస్తోంది వ్వాడు. ఆ హాతు లెరుగకుండా పై చదువులు చదవడం యెంతకష్టమో జీవితంలో మొదటి సారిగా తెలుసుకున్నాడు.

సమయం మూడు గంటలు కావస్తోంది. అంతవరకూ వంటింటిలో కునికిపాట్లు పడుతున్న జానకమ్మ ఉలిక్కిపడి లేచింది. కొడుక్కు యింతవరకూ భోజనం పెట్టలేదన్న భావంతో తన్ను తాను నిందించుకుంటూ చిరంజీవి దగ్గరకొచ్చి, "భోజనానికి లే నాయనా!" అంది మౌనంగా కాళ్ళు కడుక్కొని, పీట వాల్చుకుని కూర్చున్నాడు.

"ఫీజు విషయం ఏమయింది నాయనా!" అన్నది జానకమ్మ.

తలెత్తి తల్లి కేసి చూసాడు. ప్రపంచంలో ఉన్న మాతృత్వానికి ప్రతీకగా వుంది జానకమ్మ గుంటలుపడ్డ ఆ కళ్ళలో తన కొడుకు భవిష్యత్‌పట్ల ఆరాటం, జీవితపు ఆశలు, పడకు!" అని కంచం ముందు నుంచి లేచిపోయాడు.

సాయంత్రం ఐదయినా యింకా వేడి గాల్పులు వీస్తూనే వున్నాయి. పార్కుదాకా వెళ్దామని బయలుదేరబోయాడు. గడప దాటి రెండడుగులు వేసేలోపలే, దగ్గుతెర ఉప్పెనలా ముంచుకువచ్చి, చిరంజీవిని ఉక్కిరిబిక్కిరి చేసింది. గుండెల్ని కోసుకుంటూ, ప్రేగుల్ని మెలితిప్పుతూ వచ్చిన దగ్గుతెరకు తల్లడిల్లిపోయాడు.

జానకమ్మ హడలిపోతూ "ఏమయిందిరా?" అంటూ దగ్గరకు వచ్చింది. గొంతును సవరించుకుంటూ "పొలమారిందమ్మా" అని మంచినీళ్ళు తాగి బయలుదేరాడు.

నిర్విరామంగా రోడ్డుమీద బండ్లు, మనుషులు ఎవరికోసం ఆగకుండా ముందుకు సాగిపోతున్నారు.

చిరంజీవి పార్కుకు చేరేటప్పటికి ఒళ్ళంతా చెమటలు పట్టి, ఆయాసపడిపోయాడు. తనలో ఈ అకాల అశక్తికి ఆశ్చర్యపోయాడు. మాంచి ఫుట్‌బాల్ ఆటగాడ్ని. ఎన్నిమైళ్ళు నడిచినా ఆయాసం చెందని వాడిని; కానీ, ఈ అయిదు ఫర్లాంగులు నడిచేసరికి యింత

"సమత రచయిత్రి, సంఘ సంస్కర్త శ్రీమతి భారతీముఖర్జీ తన ముప్ఫయి అయిదో జన్మదినాన్ని పురస్కరించుకొని, హాస్పిటల్‌కు రక్తదానం చేసారు. ఈవిడ ఏటేటా యిలా రక్తదానం చెయ్యటం పరిపాటి. అలా చెయ్యడంవల్ల తనకెంతో ఆత్మశాంతి లభిస్తుందని ఈమె పేర్కొన్నారు ఆరోగ్యశాఖామంత్రి ఒక ప్రత్యేక సందర్భంలో ప్రస్తావిస్తూ ఈమెను అభినందించారు."

చిరంజీవిలో ఉత్సాహం పెల్లుబికింది. పదే పదే ఆ 'కాలమ్'ని చదువుకున్నాడు. నిజమే! రక్తదానం చేస్తే ప్రతిఫలంగా డబ్బునిస్తారు. కొందరు ఫ్యాషన్ కోసం చేస్తే, కొందరు త్యాగం కోసరం చేస్తే, తను తన అవసరాన్ని గడుపుకొనడానికై చేస్తాడు. తనని యింత వరకూ వేధించిన సమస్య క్షణంలో తేలిపోయింది. యింటికి బయలుదేరాడు చిరంజీవి. తుఫాన్ పిదప ఆవరించిన ప్రశాంతి కలిగింది. "భగవాన్! నీవు దయామయుడివి" అనుకున్నాడు.

కొడుకు ముఖంలో కొత్త వెలుగులు చూస్తూ, ఏదో అడగబోయింది జానకమ్మ. అప్యాయంగా తల్లికేసి చూస్తూ— "ఒక పరీక్షలో గెలుపు సాధించినట్టు, తల్లి పాదాలకు నమస్కరిస్తున్నట్టు, సజల నేత్రాలతో తల్లి తనని గర్వంగా చూస్తూ అక్కున చేర్చుకున్నట్టు వంటి దృశ్యాలు గోచరిస్తున్నాయి.

"ఎస్ మిస్టర్!" అంది నర్స్ చిన్నగా నవ్వుతూ. నమస్కరిస్తూ "నా పేరు చిరంజీవి రక్తం దానం చెయ్యాలని వచ్చాను" అన్నాడు తడారుతున్న కంఠంతో.

"యూ ఆర్ వెల్‌కమ్" అని చిరంజీవి పేరు, వయసు వగైరాలన్నీ రిజిష్టర్‌లో రాసుకుని, లోపల డాక్టర్ దగ్గరకు తీసుకెళ్ళింది. డాక్టర్ ప్రోత్సాహకరంగా భుజంతట్టి చిరంజీవి రక్తాన్ని కాస్త పిరెంట్‌లోకి తీసుకుని పరీక్షించసాగాడు.

పదినిముషాలనంతరం, డాక్టర్ పెదవి విరుస్తూ, "సారీ మిస్టర్! మీరు బ్లడ్ డొనేట్ చెయ్యడానికి పనికిరారు" అన్నాడు.

చిరంజీవికి ఏమీ అర్థంగాక, అయోమయంగా చూస్తూ "సార్!" అని అన్నాడు అస్పష్టంగా!!

"ఎస్ మిస్టర్! మీ బ్లడ్‌లో టి. బీ; బాక్టీరియాలు వున్నాయి. ఇప్పుడే జబ్బు ఇనిషియల్ స్టేజిలో వుంది. త్వరగా ట్రీట్‌మెంట్ తీసుకుంటే నయమవుతుంది. ఐ యామ్ సారీ!" అని డాక్టర్ వెళ్ళిపోయాడు.

భూమి గిర్రున తిరుగ సాగింది. తన కళ్ళ ముందరే ఆశాలత కూకటి వేళ్ళతో సహా కూలిపోయింది. తన భవిష్యత్తు సజీవంగా సమాధి అవుతున్నట్టుంది. అంతరంగం అట్టడుగుల్ని చీల్చుకుంటూ కన్నీటిధార ఉబుకుతోంది.

చైతన్యరహితంగా, నిస్తేజంగా అలా విలపిస్తూ వుండిపోయాడా విధివంచితుడు ◉



24-7-1981 శుక్రవారం మొదలు 30-7-1981 గురువారం వరకు

మేషం — ఆదాయంలో లోపముంటుందని గాని, అవకాశాలు ధన సంపాదనకు లోపించగలవని గాని, రాజకీయంగా బాగుండదని గాని, ప్రయత్నిస్తే లాభించే మార్గం లేదని గాని చెప్ప వీలు లేదు. స్త్రీలకు: సర్వ రంగాలలో అనుకూలత చెప్పవచ్చు. ముఖ్యంగా విద్యావైజ్ఞానిక రంగాలలో ప్రగతి గలవారం.

వృషభం — దూర ప్రాంతాలకు వినోదానికో, విద్యా ప్రయత్నానికో, ధనార్జనకోపోవాలని యత్నిస్తారు. లాభించే విషయాలలో నష్టం రాకుండా చూసుకోవాలి. డబ్బు అందే, క్రయ విక్రయాలలో అనుకూలత కూడా సంభవమనే చెప్పాలి. స్త్రీలకు: కుటుంబ బాధ్యతలు అధికం కావటం, విలాస వస్తు సేకరణకు అవకాశముండటం గమనించదగిన విషయం.

మిథునం — మాటకు మన్నన కనిపిస్తుంది. పెద్దల సహాయ సంపత్తులందుకో నున్నారు. అధికారులెవరో మీకు సహాయం చేయనున్నారు. చాలనుంది విషయంలో ప్రమోషన్ సంభవం. నూతనోద్యోగ ప్రయత్నాలు చేయండి. ఫలవంతం కాగలవు. స్త్రీలకు: నూతనోత్సాహంతో అన్ని రంగాలలో ముందడుగు వేస్తారు.

"వధువు కావలెను" అంటున్న వామనుడు!

"పొటి వాడికి పుట్టెడు బుద్ధులు"

ఏదో సామెత చెప్పాగే ఇట్లాగ యీ తాడికొండ రఘు ఎత్తు రెండడుగుల తొమ్మిది అంగుళాలే కాని సర్కస్ లో అందర్నీ నవ్వించడంలో ఇతని ఎత్తు చాలా ఎక్కువ!

చాలారకాల ఫీట్సు చేస్తాడు. "కేవలం వెకిలి చేష్టలు చేసి నవ్విస్తాననుకుంటు న్నారేమో - నేను స్ప్రింగ్ 'వల'లో బ్యాలన్సు చేసూ ఫీట్సు చేస్తాను" అన్నాడతడు.

రెండుమూడు సర్కస్ కంపెనీలలో పని చేశాడు. ది గ్రేట్ రామన్ సర్కస్‌లో ఫీట్సు చేస్తున్నప్పుడు ఇతన్ని పట్టుకొని ఫొటో తీసి యింటర్వ్యూ చేయడం జరిగింది.

'జెమినీ సర్కస్' లో ఓరియంటల్ సర్కస్‌లలో కూడా జనాల్ని కడుపుబ్బ నవ్వించాడు. వయస్సేం తక్కువలేదు, పాతిక సంవత్సరాలున్నాయి. అందుకే "వధువు కావాలి" అంటున్నాడు.

హైదరాబాద్ సిటీకి దగ్గిరగా వున్న రాంపల్లి అనే గ్రామంలో పుట్టిన రఘు ఆరోతరగతి తర్వాత మరి చదువుకోలేదు. జీవితాన్ని చదువుతూ సర్కస్‌లో చేరాడు. వాళ్ళ కుటుంబంలో ఎవ్వరికీ యీ వామన రూపం రాలేదట! తనకే యిట్లావచ్చింది అని చెప్పాడు.

ఫొటోలో "జోకర్" వేషం తీసేసి హీరోవేషంలో వున్నాడు గాని 'బఫూన్'గా మేకప్ చేసుకుంటే తమాషాగా ఉంటాడు.

[ఫొటో, వివరాలు—బోనేపల్లి మురళి]

వారఫలం

కర్కాటకం:— ఆదాయమున్నది. అవకాశాలున్నాయి. అయివోజు కలదు. ఆశించిన విషయాలలో అనుకూలత కూడా సంభవం. దూరదేశాన్నుండి, ధనర్జనా విషయమై ప్రగతి కనిపిస్తుంది. స్త్రీలకు: సంతాన విషయంలో, వస్తు సేకరణ విషయంలో సర్వానుకూలత గలవారం.

సింహం:— ఇంకా 'శని గ్రహ' బాధ తప్ప లేదని గ్రహింపనున్నారు. ఇతరులకు యిచ్చిన ధనం, తిరిగి రావటానికి ఎంతో శ్రమ చేకూరుతుంది. ఆర్జన విషయాలలో శ్రద్ధ కుంటువడుతుంది. స్త్రీలకు: బంధు విరోధం, మిత్రవర్గీయులతో గోష్ఠి, కించిత్తు ఆదాయం గలదినం.

కన్య:— కుటుంబ సభ్యులతో మనస్తాపం కలిగే వారం. వాదోపవాదాలు కూడా ఉండగలవు. ఎవరికో యివ్వవలసిన ధనాన్ని గూర్చి, కుటుంబ సభ్యులలో మనస్తాపాలు రానున్నవి. జాగ్రత్త! స్త్రీలకు: వయసు వచ్చిన వారికి, వైవాహిక ప్రయత్నాలు జరుగుట, నూతనోద్యోగ ప్రయత్నాలకు కించిత్తు అవకాశంకల్గటం ఈవారఫలం.

తుల — రాశికి వ్యయంలో గల గ్రహాలు, అనవసరపు ఖర్చులకు కొందరకు, శుభ వ్యయానికి కొందరకు దారి తీయగలవు. చాలమందికి క్రీడావనిలో, రాజకీయ రంగాన అనుకూలత చేకూరగలదు. స్త్రీలకు: విద్యా వైజ్ఞానిక రంగాలలో, సదవకాశాలు లభిస్తాయి. గ్రహించండి.

వృశ్చికం — వ్యాపారం బాగా సాగుతుంది. క్రయవిక్రయాలలో మీది పై చేయిగాఉండ గలదు. పలు విషయాలలో చొరవ ఏర్పడే అవకాశముంటుంది. కుటుంబ వ్యవహారాలలో అనుకూలత చేకూరగలదు. స్త్రీలకు: నూతనోద్యోగ ప్రాప్తి, పైయంతస్తుకు పోయే మార్గం కూడా ఉన్నది.

ధనుస్సు — చాలమందికి మీ వ్యాపారంలో దైనందిన వ్యవహారాలలో అనుకూలత గలదినాలే. వారం మధ్యలో వయసు మీరిన వారు ఎంతో జాగరూకత వహించవలసి ఉంటుంది. ధనం వ్యయం చేయుగల వ్యవహారాలు కూడా కొన్ని కనిపించగలవు. స్త్రీలకు: ఉద్యోగ, వ్యాపారక్రమంలో నూతనావకాశాలు లభించ గలవు.

మకరం — క్రయ విక్రయ లాభం, పత్రికా ప్రకటనలో అనుకూలత, భూముల నుండి లాభదాయకంగా, కొందరు భూమి గాని, గృహంగాని, వాహనం గాని, వస్త్రాలు గాని, అమూల్య వస్తువులు కొనే ప్రయత్నం కూడా చేయుగలరు. స్త్రీలకు: వైద్య వృత్తి, ఉపాధ్యాయ వృత్తి, వ్యాపారం చేసే వారైతే లాభించే వారం. క్రీడావనిలో అవకాశం గలవారం.


కుంభం — చలనచిత్ర రంగంలో గాని, ఆటపాటల్లో ప్రవేశ మున్నవారికి గాని, దూరప్రాంతాన వ్యాపారం జరిపే వారికి గాని, వల్లని వస్తువుల వ్యాపారం సాగించే వారికి గావి అనుకూలత సంభవం. స్త్రీలకు: కుటుంబ భారం, స్వల్పముగా ధనలబ్ధి గల వారం.

మీనం — గత కొన్ని వారాలకన్నా మీ స్థితిలో లాభదాయకమైన మార్పు కనిపిస్తుంది. గ్రహించండి. వ్యాపార వృత్తులందు చాలమందికి అనుకూలత చెప్పదగిన వారం. స్త్రీలకు: నూతన వస్తు సేకరణ, క్రొత్త వారితో పరిచయం, ఏమైనా వస్తువులు చేయిదాటి పోయి ఉంటే దొరికే భోగట్టా తెలియుటం వారవిశేషం

— విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి



బలహీన వర్గాలకు చేయూత



శ్రీమతి ఇందిరాగాంధి (ప్రధానమంత్రి)

శ్రీ టి. అంజయ్య (ముఖ్యమంత్రి)

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమాన్ని అమలు జరపడంలో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా ఉంది. ఈ కార్యక్రమంలో భాగంగా బలహీన వర్గాల సంక్షేమానికి ఇటీవలి సంవత్సరాలలో అమోఘమైన పథకాలెన్నింటినో అమలు జరుపుతున్నారు.

సంక్షేమ కార్యక్రమాలలోని కొన్ని ముఖ్యాంశాలు :

★ **మిగులు భూముల పంపిణీ :** 74,062 మంది షెడ్యూలు కులాల వారికి 1.05 లక్షల ఎకరాలు 24.371 మంది షెడ్యూలు తరగతుల వారికి 39.9 వేల ఎకరాలు 40,871 మంది వెనుకబడిన తరగతులవారికి 58.7 వేల ఎకరాలు.

★ **ప్రభుత్వ భూముల పంపిణీ :** 4,63.672 మంది బలహీన వర్గాల ప్రజలకు 8 11 లక్షల ఎకరాలు.

★ 12 లక్షల మంది పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీ. వారిలో చాలా మంది బలహీనవర్గాలవారికి చెందినవారు ఉన్నారు.

★ 12,701 మందిని వెట్టిచాకిరి నుంచి విముక్తి కలిగించారు. ఇంతవరకు 5,800 మందికి పునరావాసం కల్పించారు.

★ **వ్యవసాయ కూలీలకు కనీస వేతనాల అమలు :** వారిలో చాలామంది వెనుకబడిన తరగతుల వారు వున్నారు.

★ ప్రభుత్వ ఉద్యోగాలలో నియామకానికి వెనుకబడిన తరగతుల వారికి ఇచ్చే రిజర్వేషన్లను మరో 10 సంవత్సరాలకు పొడిగించారు.

★ వర్ణాంతర వివాహాలు చేసుకునేవారికి ప్రోత్సాహం కల్పిస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఈనాడు బడుగు వర్గాలవారు ఎంతో ఉత్సాహంతో ముందడుగు వేస్తూ ఉజ్జ్వల భవిష్యత్తువైపు పయనిస్తున్నారు.

సమాచార, పౌరసంబంధశాఖ డైరెక్టరు చే ప్రకటితము:

D.I.P.R No. 23120/Advt/Cl-3/81


బొమ్మల మహాభారతం — భారత యుద్ధం — మందపాక సీతారామాంజనేయులు

(గత సంచిక తరువాయి)



[ఇంకా ఉంది]

'అర్కుని'కి రసమయ శిల్పాంజలి 'కోణార్క'



చిన్న పిసరు చోటు లేకుండా శిల్పం జిలుగులు, అలంకరణ మెళకులు సూర్యదేవుని ఆలయం అంతటా లోపలా వెలుపలా కూడా అతిలోక సౌందర్యంతో నింపుకుని ఏడు వందల సంవత్సరాలైనా, చూపరుల ముక్కున వ్రేలేయించే కోణార్క (పూరీజిల్లా ఒరిస్సా) ప్రపంచం మొత్తంమీదనే అత్యద్భుతాలలో నొకటిగా పరిగణిస్తారు. టూరిస్ట్‌లకిచ్చే అలౌకిక అనుభూతి వర్ణింపనలవి కాదు – పైన ఫొటోలో నాట్యమండపం వున్న విశాలమైన మందిరం (ఆడిటోరియం) వెలుపలి గోడలమీద గల నృత్య భంగిమల శిల్ప చాతుర్యం "నభూతో నభవిష్యతి" – ముఖచిత్రం మీద చూస్తున్న "చక్రం" రేకుల లోపల జాగ్రత్తగా చూడండి, శృంగార ప్రియుల వొళ్లు పులకిస్తుంది!

[ఫొటో: రవిచందర్]

సీరియల్

రాగజ్వాల



చిట్టారెడ్డి సూర్యకుమారి

"రమ్య రగిలించిన రాగం ఇంకా వెలుగుతూనే వుంది. రమ్య రాగజ్వాలలో మనస్సు కాలిపోతుంది... కాలిపోతూంది. ఇక శృంగారానికి తావెక్కడ?

రమ్య రమ్మలో ఇంకా మత్తుగానే వున్నాను. మేల్కొనేదెప్పుడు? నాకు రాగోదయం అయ్యేదెప్పుడు?

శివుని మూడో నేత్రంతో మన్మథుడు బూడిదైనట్లు రమ్య రాగాగ్నిలో నా యవ్వనం కాలిపోయింది.

రమ్య మరో స్త్రీకోసం ఏమి మిగల్చలేదు. మనస్సుకు కోరికలేదు. సుఖాన్ని ఆశించనంటుంది శరీరం. మరి మరో స్త్రీకి సుఖాన్ని ఏమి ఇవ్వగలను? నిస్సహాయుడను, బలహీనుడను.

కాలిపోయిన మనస్సు - ప్రాణంలేని శరీరం నీవేమి చేసుకుంటావ్?

దేనికి పనికిరాని దాన్ని పారేస్తాం — పాతేస్తాం. అందుకే వెళ్లిపోతున్నాను. వసుంధరా! నీ జీవితంలో నుంచి నిష్క్రమిస్తున్నాను.

కొందరి జీవితాలు ఇలాగే సమాప్తమై పోతాయి. మరి కొందరు వారి తప్పేమి లేకపోయినా శిక్ష అనుభవిస్తారు. అలాంటి నిర్దోషివి. నీ స్నేహాన్ని, నీ ప్రేమను నా స్వార్థానికి వాడుకోవాలని చూశాను.

వసుంధరా! ప్రేమ ఎప్పుడు ఎక్కడ పుట్టుందో చెప్పలేం. అందులో ఏదో ప్రేరణ, పూర్వజన్మ బంధమో! బంధుత్వమో! స్నేహమో! వుండబట్టే ఒకరిని చూడగానే ఇష్టం — ప్రేమ లాంటివి కలుగుతాయి.

జీవితంలో ఎందరో తారస పడతారు. పరిచయం అవుతుంది. మరి కొందరిపై అనురాగం కలుగదేం? నీవు స్థితిమంతురాలివి. విజ్ఞానవంతురాలివి. ఎందరో విద్యావంతులు — ధనవంతులు తారసపడి వుంటారు—చూసి వుంటావు—వారందరిని కాదని కేవలం మీ ఫ్యాక్టరీలో పనిచేసే వాడిపై నీకు అనురాగం కలుగటమేమిటి? వివాహితుడను — బిడ్డకు తండ్రిని — పేదవాడిని. అన్నిటా నీ కంటే తక్కువ స్థితిలో వున్నవాడిని అభిమానించటమేమిటి? చిత్రంగా లేదూ!

నీవు ప్రేమను రెండు చేతులా అందిస్తుంటే 'నీ ప్రేమకు అనర్హుడను' అని చెప్పి సరిదిద్దవలసినది పోయి నిన్ను తప్పు త్రోవ పట్టించాను. నిన్ను కించ పరచాను. అయినా నీ గొప్ప మనస్సు చూపించి నా తప్పు క్షమించి నా కొడుకును స్వీకరించావు. నీది ఎంతో వున్నతమైన మనస్సు. నీ ప్రేమ గొప్పది! అందుకే నీవు బంగారు జీవితం గడపాలని, నీవు ప్రేమించినంతగా నిన్ను ప్రేమించే వ్యక్తి నీకు దొరకాలని కోరుకుంటున్నాను.

వసుంధరా! నీ హృదయానికి గాయం చేస్తున్నానని తెలుసు. నీవు నన్ను ఎంతగా కోరుకుంటున్నావో తెలుసు — నీవు నన్ను క్షమించవని తెలుసు నన్ను నేను మోసం చేసుకుంటూ నిన్ను మోసం చేయలేను. అందుకే వెళ్లిపోతున్నాను. వసుంధరా! నాకు క్షమలేదు. నన్ను ప్రాణప్రదంగా ప్రేమించిన రమ్య నన్ను క్షమించలేదు. నిర్దాక్షిణ్యంగా వెళ్లిపోయి శిక్షించింది.

(గత సంచిక తరువాయి)

ఏ దోషములేని నీవు శిక్ష అనుభవించకూడదు— పండంటి సంసారం నీకు వుండాలి. నీకు అన్ని విధాలా తగిన వ్యక్తి, నీ ప్రేమకు అర్హుడైన వ్యక్తి నీకు దొరకాలి. మంచి జీవితం నీకుండాలి — అని హృదయ పూర్వకంగా కోరుకుంటూ నిన్ను ఆశీర్వదిస్తున్నాను.''

'శ్రీ'ని కోల్పోయిన కాంత్ — అని శ్రీకాంత్ వ్రాసిన సుదీర్ఘమైన లేఖను చదువుకున్న వసుంధర శూన్యంలోకి చూస్తూ వుండిపోయింది.

అక్కడ ఓ దేగ చేరవలసిన గమ్యం తెలియక ఏకాంతంలో తిరుగుతూ — తిరుగుతూనేవుంది.

* * *

శిశిరం కరిగిపోతూ వసంతాన్ని తట్టి లేపింది. వసంతం వొళ్ళు విరుచుకుంది. ప్రకృతి పువ్వుల మయమయ్యింది. కాలానికి కాలు ఆగదు — వసంతాన్ని — గ్రీష్మంలోకి లాక్కుపోయింది. ఆ మాకుడుకు ఎండలు మెండుగా కాశాయి. ఆ వెంటనే శ్రావణ భాద్రపదాలు వర్షాన్ని వెంట బెట్టుకు వచ్చాయి. భూదేవి ఎండకు ఎండి వర్షానికి తడిసి — చీకాకుపడింది. శరదృతువును రమ్మని తొందరపెట్టింది. భూదేవి ఆ చల్లని వెన్నెలలో సేదతీరింది. హేమంతం మంచు కురిపించి ప్రకృతి మాతను చల్లబరిచింది. అలా ఋతువు వెంబడి ఋతువు మారుతూ కాలచక్రాన్ని ముందుకు నెట్టుతూవుంది.

మారుతున్న కాలంతో మార్పు చెందుతున్న ప్రకృతి — కొన్నిసార్లు వికృతంగా మారింది. గాలివానలతో గడగడ లాడించింది. భీభత్సం చేసింది. ప్రకృతిలోనే కాదు — దేశంలోను ఎన్నో మార్పులు వచ్చాయి. 'ఇండియా ఇందిర, ఇందిర ఇండియా అన్నవాళ్ళే — ఇందిరాగాంధిని గద్దెనుంచి దింపేశారు. 'జనతా' ప్రభుత్వాన్ని చేపట్టింది. మొరార్జీ ప్రధాని అయ్యాడు. ఆయనెంతోసేపు లేదు. దిగిపోయాడు. చరణ్ సింగ్ ప్రధాని కుర్చీ పట్టుకున్నాడు. అలా ఎక్కి కూర్చున్నాడో లేదో — ఆయన్ని లాగేశారు. మళ్లీ ఇందిరని 'సింహాసనం' ఎక్కించారు. అంతరిక్షంలో తిరుగుతున్న స్కైలాబ్ దభాలున క్రిందపడిపోయింది.

దేశంలో ప్రకృతిలో ఎన్నో మార్పులు జరిగాయి. కొందరిలో ఏ మార్పు వుండదు. యాంత్రికంగా జీవితం గడిచిపోతుంది. ఈ రోజు ఏమయ్యిందో రేపు అదే జరుగుతుంది. ఎల్లుండింతే జరగబోతుంది. చావు ఎప్పుడు వస్తుందో చెప్పలేరు కాని, జీవితం ఎలా ముగుస్తుందో వూహించగలరు. వారే నర్స్ - దేవుని డాక్టర్లు. ఆ దేవునికి అంకితమైన జీవితాలు అలాగే గడుస్తాయి. జీవితంలో నర్స్‌గా మారి తెల్లటి దుస్తులు ధరించకపోయినా — కొందరు పైకి కనబడకపోయినా సన్యాసుల్లా జీవిస్తారు.

ఆకాశంలో నిల్చున్న సూర్యుడు చురుక్కుమంటున్నాడు. డాక్టరమ్మ గది ముందు ''క్యూ'' ఇంకావుంది. తరగనంటోంది. డాక్టర్ వసుంధర ఓపిగ్గా ప్రతి పేషంట్‌ను పరీక్షగా చూస్తూవుంది. చెప్పేవి వింటూవుంది. మధ్య, మధ్య ఆ ప్రక్క కుర్చీలో కూర్చున్న యువకుడివైపు చిరునవ్వుతో చూస్తూంది.

ఆ యువకుడు కూడా ఆమె ఓపికకు పరీక్ష పెట్టినట్లు కూర్చున్నాడు. క్రాఫ్ నుదుటిమీద పడుతూంది. పలుచని చెంపలు, పొడుగాటి ముక్కు, అతని కళ్ళు చూసే విధం, నవ్వు — సుపరిచితమని

జరిగిన కథ — 6: నాగయ్య, అమరేశ్వరిలకు ముగ్గురు కూతుళ్ళు, ఒక్క కొడుకు విష్ణు. పెద్ద కూతుళ్లిద్దరు ఉద్యోగాలు చేస్తున్నారు. మూడవ కూతురు రమ్య, ఎదురింటి శ్రీకాంత్ ప్రేమించుకొంటారు. వాళ్ళొకరోజు లేచిపోయి గుళ్ళో పెళ్లి చేసుకొని, కొత్త జీవితం ప్రారంభిస్తారు. ఇంటి యజమాని వెంకట్రావ్ భార్య సుగుణ రమ్యను తన సొంత చెల్లెలుగా చూసుకొంటుంటుంది రమ్యకు గర్భం వస్తుంది. ఈ వార్త పిల్లలు పుట్టని సుగుణకు బాధ కలిగిస్తుంది. కానీ ఆమె కూడా గర్భవతి అవుతుంది. వెంకట్రావ్‌కు కూతురు పుడుతుంది. శ్రీకాంత్ చిన్ననాటి స్నేహితురాలు డా॥ వసుంధర అతనితో అంత క్లోజ్‌గా ఉండడం సహించలేకపోతుంది రమ్య. రమ్య కొడుకు సుందర్‌కి ఓ రోజు జబ్బుచేస్తే వసుంధరే ఆదుకొంటుంది. అప్పట్నుంచీ వసుంధరను చేరదీస్తుంది రమ్య. వసుంధర శ్రీకాంత్‌ను తనవాడిగా చేసుకోవటానికి ప్రయత్నిస్తూంటుంది. తన వాడనుకొన్న శ్రీకాంత్ వసుంధర సొంతమైనాడని అనుమానించిన రమ్య, బాబుని వసుంధరకు అప్పగించి ఎటో వెళ్లిపోతుంది. శ్రీకాంత్ ఆ షాక్ నుంచి తేరుకొని తన దగ్గరకు వస్తాడన్న ఆశతో ఎదురు చూస్తుంటుంది వసుంధర.

పిస్తాయి వసుంధరకు. చూడగానే ఆ అబ్బాయి తనకు తెలుసు అనిపించింది. అందుకే ఆ మెడికల్ రెప్రజెంటేటివ్ చెప్పేదంతా ఓపిగ్గా వింటుంది. సాంపిల్స్ తీసుకుంటోంది. జ్ఞాపకం పెట్టుకుని ఆ మందులు వ్రాస్తుంది. వారానికోసారి పిలిచినట్లు వస్తాడు. తను పిలిచేదాక ఓపిగ్గా కూర్చుంటాడు.

అతను కాలుమీద కాలు వేసుకుని, కుర్చీచేతుల మీద చేతులు పెట్టుకుని—చురుగ్గా చూస్తున్నాడు. కాసేపు గోడవైపు, మరి కాసేపు పేషంట్లవైపు; ఒక్కొక్కసారి కిటికీలోనుంచి బయటవున్న వేపచెట్టు వైపు చూస్తూవున్నాడు. ఒకసారి టైం చూసు



కున్నాడు. పన్నెండున్నర అయ్యింది. ఏదో జ్ఞాపకం వచ్చినట్లు బయటికి వెళ్ళాడు. వసుంధర అటు చూసింది. అతను వెళ్ళిపోతున్నాడు. ఆయాను పిలిచింది. అతన్ని పిలుచుకు రమ్మని చెప్పి, ప్రక్కనే వున్న తన గదిలోకి వెళ్ళింది. అతను టకటక మని బూట్ల చప్పుడు చేస్తూ రాలేదు. బూట్లు వున్నా మెత్తగా నడచి వచ్చాడు. పొడుగైనవాడు నిల్చుంటే తలెత్తవలసి వస్తోంది.

"ఏమిటి ?! కోపం వచ్చినట్లు వెళ్ళిపోతూ వున్నారు ? ముందు పేషంట్లను పంపేస్తే, తీరిగ్గా మీరు చెప్పే విషయాలు వినవచ్చు అని – అనుకున్నాను."

"మీ మీద కోపం రావటం జరుగని పని ... ఒంటి గంటకు ఒక ఫ్రెండు రమ్మన్నాడు. ఇల్లు చూపిస్తానన్నాడు. నాకు ఈ జిల్లా ఇచ్చారు. ఇకమీదట ఇక్కడే వుంటాను..."

సన్నగా పొడుగ్గా వున్న ఆ యువకుడి స్వరం బొంగురుగా వుంది.

అబ్బాయిలకు మీసాలు వస్తూ స్వరం మారుతుంది. అంతవరకు అమ్మాయి స్వరంలా మృదువుగా వుండే గొంతు హఠాత్తుగా బొంగురుపోయి మగవాడి స్వరాన్ని పలుకుతుంది. అలా వుంది అతని స్వరం – ఆ సమయంలో అబ్బాయిలు ఇతరులతో – ఇంటివాళ్ళతోకూడ మాట్లాడేందుకు సిగ్గుపడతారు. తప్పించుకు తిరుగుతారు. ఆ సమయంలో మారిన గొంతు ఇంకా సర్దుకున్నట్లు లేదు. పైగా సిగ్గు, బిడియం. అతని బిడియాన్ని పోగట్టాలని అనుకుంటుంది.

బాగ్‌లోనుంచి సాంపిల్స్ తీస్తుంటే – వారించి "మీకు ఇల్లు కావాలంటె – మీది పెద్ద ఫామిలీ కాకుంటే... క్లినిక్‌లో ఓ చిన్న ఇల్లు వుంది. అందులో వుండవచ్చు. సాయంకాలం నాలుగు గంటలకి రండి. ఇల్లు చూద్దురు. నాకు మందుల గురించి చెప్పేదురు" అంటూ లేస్తూ "ఇందిరాగాంధి నగర్‌లో క్లినిక్..." అంటూ జేబులోనుంచి అడ్రస్ వున్న కార్డు తీసి ఇచ్చింది.

"థాంక్స్" అన్నాడు.

"ఓ. కె" అని చెప్పి తిరిగి 'ఓ. పి.' కి వెళ్ళింది.

*   *   *

గోడమీది గడియారం నాలుగు గంటలు కొట్టింది. వసుంధర అద్దం ముందు నిలబడి చీర సరిచేసుకుంటూ వుంది. ఆ ప్రక్కనే మంచంమీద పడుకుని వసుంధరను చూస్తున్న ఏడేళ్ల సుందర్ "మమ్మీ ! నీవు చాలా అందంగా వున్నావు. బ్లూ సారీ చాలా బాగుంది" అన్నాడు.

వయస్సుకు మించిన మాటలు మాట్లాడుతాడు. ప్రతిసారీ ఆ మాటలకు ఆశ్చర్యపోతూ వుంటుంది వసుంధర.

"థాంక్స్" చెప్పింది వసుంధర.

బల్లమీద వున్న మల్లెపూలు తెచ్చి ఇచ్చాడు. నవ్వుతూ తీసుకుంది.

"అబ్బ! అప్పుడే వచ్చాయా మల్లెలు !!" అంటూ వాటిని వాసన చూసింది.

"కమ్మగా వున్నాయి కదూ..."

"అవును – నీ పళ్ళవరుసలా వున్నాయి..."

"కాదు – నీ కళ్ళల్లా వున్నాయి..."

"మై గాడ్..." అంటూ సుందర్‌ని అక్కున చేర్చుకుంది.

"నీ కిన్ని మాటలు ఎవరు నేర్పారురా కాంతి?" అంటూ నుదుటిపై ముద్దు పెట్టుకుంది.

సుందర్ వయస్సువాళ్ళు ఎవరూలేరు. అతని కంటే చిన్నవాళ్ళు లేరు. ఎప్పుడూ పెద్దవాళ్ళతో వుండటంతో పెద్దవాళ్ళు సంభాషించినట్లు సంభాషణ సాగిస్తాడు. అటు రమ్య – ఇటు శ్రీకాంత్ వెళ్ళిపోయారు, సుందర్‌ను తనకు వదిలేసి. చిన్నపిల్లవాడ్ని పెంచడం అంత సులువు కాదని తెలుసుకుంది. పైగా ... అన్నయ్య వదినలు అభ్యంతరం తెలిపారు. తిరిగి ఆసుపత్రిలో చేర్పింది. ఆయా మల్లమ్మను పెట్టింది. తనూ ఆ గదిలోనే చాలావరకు గడిపేసేది. శ్రీకాంత్ వెళ్ళిపోయిన రోజు ఆటాక్ వచ్చింది. సుందర్‌ను తీసుకుని 'వెల్లూరు' వెళ్ళింది. ఢిల్లీ నుంచి డాక్టర్స్‌ను రప్పించింది. ఆపరేషన్ చేసారు. ఆరునెలలు ఆసుపత్రిలోనే వుండవలసి వచ్చింది. ఆ ఆసుపత్రిలోనే చేరి అక్కడ పనిచేస్తూ పని నేర్చుకుంది. ఆ ఆసుపత్రే వారికి ఇల్లయ్యింది.

వసుంధర చూపే జాగ్రత్తను – ప్రేమను చూసి వసుంధర కొడుకు అనే అనుకున్నారు అక్కడివాళ్ళు. నా కన్న కొడుకు కాదని ఎందరికి చెప్పతుంది. చివరికి కొడుకుగానే అంగీకరించింది.

త్వరలో "కోరిక తీరే వేళ"

సుందర్ ఆపరేషన్‌కి ఎంతో ఖర్చు అయ్యింది. అంతకంటే విలువ కట్టలేనిది, వసుంధర ప్రేమ – పడిన శ్రమ– చేసిన సేవ. ముందు తన బాధ్యతగా, తన కర్తవ్యంగా ఎంచి బాబుకు ఒక డాక్టరుగా సేవ చేసింది. ఆ సేవలోనే అనురాగోదయమయ్యింది. ఆ చిన్నవాడు గుండ్రటి కళ్ళతో నమ్మకంగా తనను చూసుకున్నప్పుడు, గుండె ప్రేమతో బరువెక్కేది.

సుందర్ తననే తల్లిగా భావించాడు. ఎవ్వరు నేర్పకుండానే, మమ్మీ అని పిలిచాడు. ఆ పిలుపు మొదట్లో తనను కదిల్చివేసింది. ఆ పిలుపులో కనబడిన తీయదనానికి లొంగిపోయింది. ఎందరో తనను ఏమేమో అనుకున్న గాలి కబుర్లు తనను కదల్చలేకపోయాయి. ఆ తల్లి తనయుల బంధం – ఎవ్వరూ విడదీయలేనంత గట్టిగా పెనవేసుకుపోయింది.

తాము వినింది గాలి కబురు, ఆ పిల్లాడు వసుంధర కొడుకు కాదు. వసుంధరకేం ఖర్మ చాటు మాటుగా కని పెంచటానికి. ఏ మగాడైనా ఏం తక్కువని వదిలేస్తాడు, అని సరిపెట్టుకున్నా– వసుంధర, సుందర్‌లను చూసి చెవులు మోసం చేయవచ్చు – కళ్లు మోసం చేయవు అనుకునేవారు.

అందువల్లనే వసుంధరకు పెళ్ళి సంబంధాలు ఆ దరిదాపులకు రాలేదు. సంస్కార హృదయులమంటూ వచ్చిన వారికి నిజంగా సంస్కారమెంత వుందో వూహించిన వసుంధర మరి పెళ్ళి మాట తలపెట్టలేదు.

ఇది తను చేతులారా చేసుకున్న పాపం. అనుభవించక తప్పదు. ప్రేమ పక్షుల్లాంటి భార్యా భర్తల మధ్య తను వెళ్ళి, వారి ఎడబాటుకు కారణమైంది. ఈ శిక్ష తనకు పడవలసిందే అనుకునేది. ఆ శిక్షను అనుభవించటానికే తయ్యారైంది.

తండ్రి బ్రతికి వున్నంతకాలం ఎవ్వరూ ఏమీ అనలేదు. అనటానికి సాహసించలేదు. ఆయన హఠాత్తుగా గుండెపోటుతో మరణించారు. అప్పుడే అన్నీ తారుమారైనవి. అన్నయ్యలు అధికారంలోకి వచ్చారు. వదినల పెత్తనం ప్రారంభమైంది.

తను నర్సింగ్‌హోమ్ పెట్టాలనుకుంది. చాలా వరకు పనులు పూర్తి అయినవి. నాన్నగారి సహాయ ప్రోత్సాహాలు కరువైనవి. అన్నయ్యలు ముఖం చాటు చేశారు. ఆ పని పూర్తికాలేదు. మున్సిపల్ డాక్టర్‌గా పనిచేస్తూ సాయంకాలం నాలుగు గంటల నుండి ఎనిమిది గంటల వరకు క్లినిక్ చూస్తుంది. తన యిల్లు కూడా మార్చి వేసింది. మేడపై భాగంలో తాను వుంటూ క్రింది రెండు భాగములు క్లినిక్ కోసం వుపయోగిస్తుంది. మరో రెండు గదులు ఖాళీగా వున్నాయి. ఓ చిన్న ఫామిలీ ఆనందంగా గడిపేయవచ్చు. మరో ఫామిలీ వుంటే సరదాగా గడిపేయవచ్చు. సుందర్‌కి తోడుగా వుంటారు, అని తలపు వచ్చి ఆ గదులు అద్దెకు ఇవ్వాలనుకుంది.

సరిగ్గా ఆ సమయంలోనే ఆ అబ్బాయి వచ్చాడు. ఎందుకో అతనంటే ఇష్టం కలిగింది. అందుకే రమ్మనింది.

చెప్పినట్లు సరిగ్గా నాలుగు కొట్టగానే జట్కా బండిలోనుంచి – పెట్టె బెడ్డింగ్, మరికొంత సామానుతో దిగాడు అతను. సామానుతోసహా దిగిన అతనిని చూసి వాచ్‌మన్ పైకి వచ్చి "అమ్మా! చుట్టాలు వచ్చారు" అని చెప్పాడు.

"చుట్టాలా ?" వసుంధర, సుందర్ ఒకరి ముఖాలు ఒకరు చూసుకున్నారు.

వారికోసం ఎప్పుడు, ఏ చుట్టాలు రాలేదు. పండుగలకు, మరింకేవైనా కార్యాలు జరుగుతే వదిన ఫోన్‌లో పిలుస్తుంది రమ్మని. బంధువర్గం అంతా వచ్చి వెళ్ళాక ఎవరూ లేని సమయంలో సుందర్‌ని తీసుకుని వెళ్లేది. భోజనం చేసి వచ్చేసేవాళ్ళు.

"మమ్మీ ! వాళ్ళకి మనమంటే ఇష్టంలేదు కదూ ?" అని అడిగాడు ఒకరోజు. పిల్లలకి ఎదుటి వారి స్పర్శలోనే తెలుస్తుందంట వారికి ప్రేమ వుంది లేనిది.

తరువాత వారి ప్రపంచం వాళ్ళే సృష్టించుకున్నారు. వారికున్న స్నేహితులు, ఆత్మీయులు కొద్దిమందే. వారితోనే కాలక్షేపం – రాకపోకలు. వసుంధరకున్న కొద్ది సమయంలో వారిద్దరే గడిపేస్తారు.

"కాంతి ! సన్‌డే – అశోక్‌వాళ్ళ పిక్‌నిక్ వెళ్తారంట – వెళ్తావా – నీవు రమ్మంటే నేను వస్తాను" అంటుంది – ఎప్పుడైనా సుందర్‌ని బయట తిప్పాలనిపించినప్పుడు.

"వద్దులే మమ్మీ ? మనిద్దరము హాయిగ మన ఇంట్లోనే వుందాం –" అని అంటాడు.

సుందర్ ఏదో ఆకలింపు చేసుకున్నట్లు

పదిమందిలో కలిసిపోడు. ఒంటరిగా ఎంతసేపైనా వుంటాడు. ఆయా మల్లమ్మతో గడిపేస్తాడు. ఎప్పుడు, ఎవరిని, దేనికి తొందరపెట్టడు. సర్దుకుపోతాడు. మమ్మీని కష్టపెట్టడు, చెప్పినట్లు వింటాడు. వసుంధర తోటి డాక్టర్లతో లేదా పెద్ద ఆఫీసర్లతో వున్నప్పుడు సుందర్ చనువుగ వసుంధర దగ్గరకు పోడు. వూహ తెలుస్తుంది. వచ్చింది మాటలే అయినా గ్రహింపు శక్తి ఒక మోతాదు ఎక్కువే. అందుకే అంతమంది వున్నప్పుడు తను వెళ్తే మమ్మీ ఇబ్బందిగా ఫీల్ అవుతుందని, తన రాక ఆమెకు సంతోషం కలిగించదని — ఆమె తడబాటులో తెలుసుకుని, ఆ రోజునుంచి పదిమంది మధ్య వసుంధర వున్నప్పుడు ఆ ఛాయలకు పోడు.

మల్లమ్మ ఆ పిల్లాడి తెలివితేటలకి అబ్బుర పడుతుంది.

ఈ రోజు వాళ్లింటికి చుట్టాలు వచ్చారంటే ఆశ్చర్యం వేసింది. అలాగే ఒకరి చేయి ఒకరు పట్టుకుని బాల్కనిలోకి వచ్చారు. అతను పైకి చూశాడు. వసుంధరకి నవ్వు వచ్చింది.

నవ్వుతూ "రండి... రండి" అని చెప్పి — ఆ ప్రక్కనే నిలబడిన వాచ్‌మన్ — చిన్నస్వామితో "ఆ సామాను లోపలి గదిలో పెట్టు — శుభ్రం చేసి వుందో లేదో చూసిపెట్టు" అని చెప్పింది.

గేటు దగ్గర నిలుచున్న అతను మేడపై వున్న వారిని చూస్తూ నిలుచున్నాడు. వసుంధర నడుం చుట్టూ చెయ్యి వేశాడు సుందర్ సుందర్ తలను దగ్గరగా తీసుకుని నిలుచున్నది వసుంధర. ఒకరినొకరు పట్టుకున్న తీరులోనే తెలుస్తుంది. వారిద్దరిమధ్య వున్న అనురాగం — అనుబంధం — ఆత్మీయత — వారిద్దరి గురించి విన్నఅతను, విస్మయంగాచూశాడు.

"అతను మన డాడీ అయితే ఎంత బాగుండు మమ్మీ' సుందర్ మనస్సులోనే అనుకున్నాడు. ఏదో ఒకరోజు వాళ్ల డాడీ అలా వస్తాడని ఆ చిన్న మనస్సు అనుకునేది. ఏదో ఆశ, మరేదో తపన — ఆ చిన్నవాడు ఏదో అన్నట్లుఅనిపించి -తలపట్టుకుని తనవైపు తిప్పుకుంది.

"ఏమన్నావ్ కాంతీ ?"

"నేనా?! ఏమనలేదే!" అన్నాడు తడబాటుగా.

రాగ జ్వాల

"అతను మనకు చుట్టాలా ? మనకు ఫ్రెండేనా ?" కళ్ళు పెద్దవిచేసి ఆశగా అడిగాడు.

సుందర్ తలను అదుముకుంది. వసుంధర నడుం వరకు వచ్చిన సుందర్ తల. కడుపుకు ఆనుకుంది.

అతను మెట్లెక్కి వచ్చాడు. కూర్చోమని కుర్చీ చూపింది. ఎదురుగా వసుంధర, సుందర్ కూర్చున్నారు.

అతను కూర్చుంటూ "హలో సుందర్ !" అన్నాడు.

"నా పేరెలా తెలుసు ?!" అని ఆశ్చర్యంగా అడిగాడు.

"నీ పేరు సుందరా !? సుందరంగా వున్నావని సుందర్ అన్నాను."

"మీ పేరు కూడా సుందరేనా ?"

అతను నవ్వుతూ "మూర్తి" అన్నాడు.

"ఏ మూర్తి ? కృష్ణమూర్తినా...సత్య..."

"కాంతీ ! అలా మాట్లాడవచ్చా ?"

"మీరేమి అనుకోవద్దు — మా వాడికి మాటలు ఎక్కువ" అంది వసుంధర.

"మీరొక్కరే వచ్చారు — మీ ఫామిలీ ... "

"సెటిల్ అయ్యాక తరువాత పిలుచుకు వస్తాను."

"ఫామిలీ అంటే ?" మధ్యలో సుందర్ ప్రశ్నించాడు.

"అన్నీ కావాలి" అని నవ్వుతూ, "భార్య, పిల్లలు అని అర్థం."

"పిల్లలు ఎందరు ?"

'ఓరి పిడుగా' అన్నట్లు చూసి, "ఇంకా లేదు ... " మూర్తి అన్నాడు తల వంచుకుని.

మల్లమ్మ చల్లటి పానీయాలు పట్టుకువచ్చింది. సుందర్ అందుకుని మూర్తికి, వసుంధరకు ఇచ్చి తానొకటి తీసుకున్నాడు.

వసుంధర లేచింది. మూర్తి కూడా లేచాడు

"మీరు కూర్చోండి — నేను క్లినిక్‌కు వెళ్తాను. కాంతీ — అంకుల్‌కి ఇల్లు చూపించు విసిగించకు. భయపడి పారిపోతారు" అంటూ ప్రియంగా సుందర్‌వైపు చూసి వెళ్లింది.

ఆసుపత్రిలో సీరియస్‌గా గంభీరంగా, ఆఫీసర్‌లా వుంది. ఇంట్లో అమ్మాయిలా చలాకిగా నవ్వుతూ — అబ్బాయికి తల్లిలాగ ప్రేమను కురిపిస్తూ వుంటే ఆమెను ఇంకా చూడాలనిపించింది.

"మమ్మీ అందంగా వుంది కదూ ?"

'ఓర్నీ!' అన్నట్టుగా చూశాడు.

"అంకుల్, రండి ఇల్లు చూపిస్తాను."

తిరిగి కూర్చుంటూ "ఇల్లు చూడటమంటే బోర్. ప్రత్యేకంగా ఏముంటుంది. మనకు తెలిసినవే. చూసినవే. బెడ్‌రూం, బాత్‌రూం, కిట్చన్."

"తమాషాగా మాట్లాడుతారు" అంటూ దగ్గరకు వచ్చి నిలుచున్నాడు.

సుందర్‌ను ఎత్తుకుని తొడపై కూర్చో బెట్టుకుని "వూ ... నీ గురించి చెప్పు వింటాను."

"నా గురించి ఏమి చెప్పాలి ? ... మమ్మీ నన్ను ఇంకా బడికి పంపలేదు. నాకు స్నేహితులు ఎవరూ లేరు. నాతో స్నేహం చేస్తావా అంకుల్ ?"

"ఎవరూ లేరూ ? అవునా ?"

"వున్నాడు ఒకడు అశోక్ అని, వాడంటే నాకు ఇష్టం లేదు."

అంతలో వాచ్‌మన్ వచ్చాడు. సామానులు గదిలో పెట్టానని చెప్పాడు.

సుందర్ మూర్తి వెంట నడుస్తూ "మీరు మా యింట్లో ఎప్పటికీ వుండిపోతారా ?"

"ఈ వూరిలో వున్నంతవరకు వుంటాను."

"అంటే ?"

"ట్రాన్స్‌ఫర్ వస్తే వెళ్లవలసి వుంటుంది"

"రేపే రాదుగా ?"

"రాదు." సుందర్ చెయ్యి పట్టుకుని తన గదిలోకి వెళ్లాడు.

ఆ గదిని చూసి తృప్తిగ నిట్టూర్చాడు త్రీ స్టార్ హోటల్ గదిలా అక్కడికక్కడే అన్ని సౌకర్యాలు వున్నాయి.

"మమ్మీ ఇది స్పెషల్ వార్డ్‌గా వుంచాలను కుందిట."

"మరెందుకు పెట్టలేదు ?"

"అవన్నీ నేను పెద్దయ్యాక చెప్తానందట."

అక్కడ మందుల బాగ్ చూసి "అంకుల్ మీరు డాక్టరా . !" కళ్ళు విప్పారించి అడిగాడు.


"లేదు. యాక్టర్ నవుదామనుకున్నాను కనీసం డాక్టర్‌నవ్వా కాలేకపోయాను. అందుకే మందులు పట్టుకుని తిరుగుతున్నాను." మూర్తి నిట్టూర్చాడు.

ఏదో అర్థం చేసుకుని సానుభూతిగా సుందర్ చూస్తుంటే, మూర్తి పెద్దగా నవ్వాడు. అమాంతంగ పైకి ఎత్తి ఎగురవేసి ముద్దు పెట్టుకుంటూ

"నిన్ను ముద్దు చేయకుండా వుండలేక పోతున్నారా" అన్నాడు.

సుందర్ మూర్తి మెడను కావిలించుకున్నాడు. ఇన్నాళ్ల మగవాడి స్నేహం కోసం ఎదురుచూసిన సుందర్, మూర్తి భుజంపై వాలిపోయాడు.

(ఇంకా వుంది)



National

నిప్పో సూపర్

20% ఎక్కువగా మన్నుతుంది. లీక్ అవదు. ఇది ప్రపంచ ప్రసిద్ధి చెందిన జపాన్-నేషనల్ కంపెనీ సాంకేతిక విధానంతో తయారుచేయబడింది. అత్యుత్తమంగా పని చేస్తుంది. దీర్ఘకాలం మన్నుతుంది. నాణ్యతకి సంబంధించిన ISI హెవీ డ్యూటీ చిహ్నంతోవున్న మొట్టమొదటి బ్యాటరీ నిప్పో సూపర్. ఇది ఖరీదయిన ట్రాన్సిస్టర్లకు మరియు టేప్ రికార్డర్‌లకు అనువైనది.





National **నిప్పో సూపర్**

ప్రపంచ ప్రసిద్ధిచెందిన జపాన్‌లోని నేషనల్ కంపెనీ సాంకేతిక విధానంతో తయారుచేయబడింది.

INL-2473

రసాస్వాదన

చిగుళ్ళు దూయ ఒడిన మొక్కల హాహా కారాలలో
పగిలిన గుండెల పదును నాదాలలో
విరిగిన ఎముకల స్మశాన సరసాలలో
నీరెండిన కళ్ళతో ప్రకృతిని చూస్తూ
రసాస్వాదన చేస్తున్నా

కాలం చేసిన ప్రతిజ్ఞలోని ఆర్తనాదాలలో
కన్నులు చూడని వెగటు కథల వెతలలో
బ్రహ్మ చేజారి చితికిన మూగ బ్రతుకులలో
గీతలే చెరిగిన రాతలతో ప్రకృతిని చూస్తూ
రసాస్వాదన చేస్తున్నా

కట్టె లోపలి మనసులకు విప్పుంటించి
నిప్పు లోపలి మమతకు మంచు పుట్టించి
మంచు లోపలి మానవతను గాలించి రగిల్చి
రగిల్చిన ప్రేమ సెగలో ప్రకృతిని చూస్తూ
రసాస్వాదన చేస్తున్నా

— వై. శ్రీనివాసరావు

ప్రశ్నావళి

—కె. రామలక్ష్మి

పి ఆర్ - పట్టపల్లె

ప్రపంచంలోకెల్లా తల్లితండ్రి ప్రేమకంటే స్నేహితుడి ప్రేమ గొప్పదంటాడు – మా దిలీప్ కుమార్

★ ఆయనగారి సొమ్మేం పోయిందీ? ఏమేనా అంటాడు మరి మీరేమనుకుంటున్నారు? స్నేహితుడ్ని తాగించను తల్లి మెళ్లో పుస్తె తెంపు కెళ్లినా తప్పులేదంటారా? చూడండి భిన్నత్వంలో– ఏకత్వం సాధించడం స్నేహం అంతేగాని డూప్లికేటుగా మారడం కాదు!

జి ఎల్ ఎన్. – ఖర్గపూరు

రూల్ ఆఫ్ ది గేమ్ ఏమిటో?

★ ఏముంటుందీ? నిబంధనలు పాటించు!

జి ఎస్. ఆర్ - బొంబాయి

అందినది అదుపులో పెట్టుకోలేక, అందనివాని కోసం ఆశపడుతున్నాడు నా స్నేహితుడు రాజా ఎలా బుద్ధి చెప్పడం?

★ లేనివారికి చెప్పినా దండగ చెప్పినా మనం అసూయకొద్దీ చెప్తున్నాం అనుకొనే ప్రమాదం వుంది దూరంగా వుండడం – ఉత్తమ పద్ధతి

నేను ఒక బీదపిల్లను ప్రేమించాను పెళ్లి చేసుకుందుకు కూడా సిద్ధం వాళ్లవాళ్లు ఒప్పుకున్నారు కాని మా తల్లితండ్రులు ఒప్పుకోవడం లేదు మావాళ్లు ఒప్పుకోని పెళ్లి నేను

★ ఎలా ఒప్పుకుంటారు? పేదపిల్ల ఏం తెస్తుంది?! ప్రేమించేముందీ సంగతులు కూడా ఆలోచించుకోవాలి ఈనాటి కుర్రాళ్లు అమ్మ నాన్నల కొంగు వదలరు కోరుకున్న అమ్మాయిని చేసుకోవాలన్న కోరిక చంపుకోలేరు, ఆశ కంతెక్కడ? నేనీ పిల్లనే చేసుకుంటానని నచ్చచెప్పే ధైర్యం లేదు పోరాడే చేవ లేదు మీలాంటి పిరికివాడిని ప్రేమించినందుకా అమ్మాయికి – కావలసిందే – బాగా శాస్తి!

అబ్దుల్లా – ఉరవకొండ

అగ్గిపుల్ల బయటికి వస్తే మండి బూడిద లవుతుంది ఆడది గడప దాటితే.

★ అగ్గి అవుతుంది! అందుకే మీకు భయం– అందుకే – ఇంటిని అగ్గిపెట్టె చేసి గడపదాటనీయకుండా వుంటే మీకు ధైర్యంగా వుంటుంది! మాతిలో కప్పలాగా పడివున్నంత కాలమే – స్త్రీ అవమానాలు సహించకల "ఓర్పు" కల్గివుంటుంది ఆత్మగౌరవానికి ఆర్థిక స్వాతంత్ర్యం కూడా వస్తే– మనిషిలాగా మండిపడుతుంది – మీ వంటింటి కుందేలు!

బి జి కె. – గూడూరు

మీరు ఎక్కువగా ఎందుకూ పనికిరాని ప్రశ్నలకే ప్రాముఖ్యం యిస్తున్నారు. అటువంటి వాటికి స్వస్తి చెప్తూ విజ్ఞానదాయకం, ఉపయోగకరం అయ్యేవాటికి ప్రాధాన్యం యివ్వండి ఇప్పుడు నేను శ్రీ వెంకటేశ్వరస్వామి భక్తుడను స్వామివారికి ప్రతిరోజూ అలంకరణ చేస్తారు కదా – వాటి పద్ధతులు తెల్పండి?

★ నాయనా కృష్ణుడూ, మీ సుదీర్ఘమైన లేఖ చదివాను దర్శనం చేసుకుని బయటపడితే చాలనుకునే భక్తి నాది! బాగా అలంకరణల విశేషార్థాలు యిప్పుడు నేను చెప్పకపోతే – నన్నాడిపోసుకోవడమే కదా ఫలితం?! తక్షణం టి టి డి. వారికి రాస్తే – తమక్కావలసిన వివరాలన్నీ అందిస్తారు చూడండి, ఏది ఉపయోగం? ఏది నిరుపయోగం అన్న అనుమానం రానేకూడదు ఎవరి ఎవరి అవసరాలు, సరదాలు వారివే! మీకు నచ్చనిదంతా చొప్పదంటు అనుకోకూడదు

జి ఏ ఆర్ – పొందూరు

మీరు సమాధానం చెప్పలేని ప్రశ్న వేస్తే మీరు ఏం చేస్తారు?

★ మీకు తెలియదేమిటి – తూర్పు!

జీవితంలో సమస్యలకి పరిష్కారం దొరకనిచో మనిషి చావడమే మేలు కదా!

★ కాదు చావడం – కూడా బాధ్యతల తప్పించుకోడం లాంటిదే పరిష్కారం దొరకక పోదన్న ఆశ మనిషిని నడిపిస్తుంది

వి. ఎస్. ఆర్ - తాళ్లపాలెం

అందలం ఎక్కించినా అధఃపాతాళానికి తొక్కినా – అది ఒక్క ఆడజాతికే చెల్లిందంటాను మీరేమంటారు?

★ కాదంటే వూరుకుంటారా! కాని చిన్న ఎమెండ్మెంటు అందలం ఎక్కించడానికీ, అధఃపాతాళానికి తొక్కడానికీ కారణం ఎవరని ఆలోచించరేం?!

వి ఎస్ కె - వెంకటగిరి

ఉపాధ్యాయులపట్ల ఆంధ్ర ప్రభుత్వము చాలా నిర్లక్ష్య భావం చూపిస్తున్నది దానికి కారణం ఏమిటి?

★ అసలు ఆ ప్రభుత్వం దేనిపట్ల లక్ష్య భావం చూపిస్తోందనీ?! గూండాలు రాజ్యం ఏలుతున్నారు! ఆగండి – అణిచేస్తాం అంటున్నారు ముందర తెలుగు తల్లికి చేతులెన్నో తేల్చనివ్వండి – తరవాత – ఏ చేతిలో విద్య పెడతారో చూద్దాం!!

డి ఎల్ ఆర్ - డిగ్బోయి

నా స్నేహితుడు ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు పెండ్లి అయిన తరువాత ఆమెలో మొదటి ప్రేమ లేని ఎడల వాడు విడాకులు, స్త్రీలతో కాలక్షేపం

★ స్నేహితుడ్ని బెడ్‌రూంలో వదలండి బాబూ! వారి సంసారం చక్కగా సాగాలంటే తమలాంటి జెలగలు కాస్త దూరంగా వుండాలి! మీ స్వార్థంతో వారి జీవితాలు పాడుచేయకూడదు ★


మంగళకరమైన వెన్నెల మోమును
మెరుగు పరచటానికి
ఐటెక్స్
మాట్ ఫినిష్ తిలకం
దేశమంతటా నాగరిక యువతులు కోరి ధరించేది ఐటెక్స్ తిలకం నారీమణుల ముఖ వికాసాన్ని అద్భుత సౌందర్యాన్ని ప్రస్ఫుటం చేసేటందుకే కన్నులకింపైన 14 రంగులలో దొరుకుతున్నవి. శాస్త్రీయ విధానంలో తయారుచేయబడు ఐటెక్స్ తిలకం చర్మానికి ఎటువంటి హానియు కలుగజేయదు
EYETEX
EYETEX
ఐటెక్స్
38 సంవత్సరములుగ మీ నమ్మకానికి
పాత్రమైన ఉన్నతమైన ఉత్పన్నం
అరవింద్ లాబరేటరీస్ మద్రాసు 600 033

దేవుడు చూస్తూనే వున్నాడు

భాగవతుల సుబ్రహ్మణ్యం

కొందరు కొన్ని పనులు గొప్పకోసం చేస్తారు మరికొందరు నిష్కామంగా చేస్తారు ఇంకొందరు స్వలాభాపేక్షతో చేస్తారు కొంతమంది ముందు ఏ కోరికా లేకుండానే పని ప్రారంభించినా, అది లాభసాటిగా కన్పిస్తే వ్యాపారంగా మార్చాలని ఆలోచిస్తారు ఇంకొంతమంది అక్కడితో ఆగక అత్యాశా ప్రలోభంలో పడుతూంటారు అయితే ఎవరెలా చేస్తున్నారో, ఎందుకు చేస్తున్నారో ముందుగా ఊహించడం మాత్రం కష్టం

''తోటపల్లికాడ బస్సు పడిపోయినచోట దేవుడు వెలిశాట్ట!''

''ఏడు కొండలూ దిగి వేంకటేశ్వరస్వామి నాగావళీ తీరానికి వేంచేశాట్ట''

''రోజూ తనను దాటిపోతూన్నారని, బస్సు ప్రమాదం జరిపించి, తనకుతానై స్వామి బయట పడ్డాట్ట''

ఇలా అచిరకాలంలోనే రకరకాల కథలు ప్రచారంలోకి వచ్చాయి దాంతోపాటే అక్కడ ఆ పరిసరాల్లోనూ మార్పులు వచ్చాయి ఆ మార్పులకు కారకుడు ధర్మరాజేనని మీకు తెలుసు!

తుప్పలూ, డొంకలూ, ముళ్లపొదలూ పెరిగిన ఆ ప్రాంతమంతా ప్రస్తుతం శుభ్రంగా నున్నగా చేయబడింది

దేవుడు వెలిసినచోట కొద్ది రోజుల్లోనే తాత్కాలికంగా తాటాకుల షెల్టర్ వెలిసింది

ఎండా, వానా వంటి ప్రకృతి వైపరీత్యాలకు దేవుడు ఇబ్బంది పడకుండా గట్టి ఏర్పాట్లు చెయ్యాలన్నారు కొందరు

అదను చూసి ధర్మరాజా ఓ శుభ ముహూర్తాన కొడుక్కి బస్సులూ — బాధ్యతలూ అప్పజెప్పి, నది వడ్డున కుటీరం ఒకటి ఏర్పాటు చేసుకున్నాడు

ప్యాంట్లూ, చొక్కాలు తొడగడం మానేశాడు పంచె — పైమీద కండువాతో, నుదుట నామాలతో అచ్చమైన భక్తుడిలా తయారయ్యాడు ఇక తానక్కడే ఉండిపోతాననీ, దేవుడి సాన్నిధ్యంలో తన శేషజీవితాన్ని గడిపేయడానికి నిశ్చయించుకున్నానని ప్రచారం చేయించాడు

ఇంటినుంచి అర్చనక్కావలసిన పళ్లెం, పంచపాత్ర, వెండి పూలసజ్జ మొదలైనవన్నీ తెప్పించాడు రోజూ నదిలో స్నానం చేసి, అర్చన చేసి, జేగంట వాయించి, నైవేద్యం పెట్టి, అదార్న పోయేవాళ్లకు ప్రసాదం పంచిపెట్టసాగాడు

దేవుళ్లూ, దేవతలూ, దెయ్యాలూ, భూతాలూ, బాబాలూ వంటివి ఈ దేశంలో చాలా యింటరెస్టింగ్

(గత సంచిక తరువాయి)

సబ్జక్ట్లవుతూంటాయి ఏ మారుమూల ప్రాంతంలో నయినా అందులోనూ వేంకటేశ్వరస్వామి అంతటి వాడు సాక్షాత్తూ తమకు దగ్గరగా వెలిశాడన్న విషయం ప్రచారం చేయడానికి అట్టే శ్రమ పడక్కర్లేదు కూడానూ కొద్ది రోజుల్లోనే ధర్మరాజా కోరుకున్న ప్రచారం రానేవచ్చింది

సరిగ్గా ఆ సమయంలోనే మరో ఎత్తు వేశాడు ధర్మరాజా

వెలిసిన వెంకటేశ్వరస్వామి చాలా మహత్తు గలవాడని, ఏది కోరుకుంటే అది అక్షరాలా తప్పక జరుగుతుందని, మొన్ననే చచ్చిపోవలసిన ఓ నాయుడి కొడుకు స్వామి దయవల్ల బ్రతికి ఆరోగ్యంగా వున్నాడని ప్రచారం సాగించాడు.

మరో నెల్లాళ్ల తర్వాత ఇంకో మహత్యం గురించిన ప్రచారం ప్రజల్లోకి వదిలాడు

ఈ అనవసర ప్రచారమేమిటని దేవుడు ఆశ్చర్యపోయినట్టున్నాడు అయినా కిమ్మనకుండా వూరుకున్నాడు

''స్వామీ! నీ పేరిట అబద్ధాలాడుతున్నానని అన్యథా భావించకు ఇదంతా నీ కోసమే! నీ ఆలనా పాలనా చూడ్డం నా ఒక్కడి వశమా? నువ్వే చెప్పు నీ గురించి ప్రచారం చేయిస్తే నీ మీద గురి కుదిరి నలుగురూ ఇక్కడకు వస్తారు దేవుడి దగ్గరకు వచ్చేవాళ్లు ఉత్త చేతుల్తో రాయగదా! పత్రం, పుష్పం, ఫలం, తోయం అంటూ ఏదో ఒకటి తెస్తారు ఇలా కొన్నాళ్లకి నీకు గుళ్లు గోపురాలు కట్టిస్తారు రాజభోగాలు జరిపిస్తారు నిత్యం నీరాజనాలు పడతారు చేయునది, చేయుంచునది అంతా నీవే గ్రహించు! నన్ననుగ్రహించు'' అని ఏకాంతసేవలో చెప్పుకుని, లెంపలేసుకొనేవాడు ధర్మరాజా

''బావుంది ధర్మరాజా! నీ ప్లాన్ సక్సెస్! షో'' అన్నాడు దేవుడు

కొద్దిరోజుల్లోనే భక్తులు రాసాగారు వాళ్లని చూసి మరి కొందరు, వాళ్లని చూసి యింకొందరు ఇలా రోజురోజుకూ భక్తకోటి పెరిగిపోసాగారు

''జనం నిజంగా వెర్రివాళ్లు వాళ్లు ఎప్పుడు దేనికి బ్రహ్మరథం పడతారో చెప్పడం కష్టం స్వామీ, ఇందులో నా స్వార్థం ఏమీలేదు అంతా పరమార్థమే! ఇందులో అంతరార్థాన్ని మన్నించి నన్ను దీవించు స్వామీ!'' మొక్కుకున్నాడు ధర్మరాజా

''భక్తాగ్రణీ! నీ పథకం అమోఘం కానీ జాగ్రత్త! జనం ఆవేశపరులు తొందరపడ్డావో తోలు తీసేస్తారు'' ధర్మరాజాలోని మనిషి హెచ్చరించాడు

''ఏమిటి నీడి వైఖరి? కానీ — చూద్దాం' అని అప్పటికి ఊరుకొన్నాడు దేవుడు

దేవుడు వెలిశాడన్న మాట అంచెలంచెలుగా వెళ్లి ప్రసిద్ధ వార్తగా మారి, వూళ్లన్నీ తిరిగి, 'తోటపల్లి దగ్గర వెలసిన శ్రీ వెంకటేశ్వరస్వామి చాలా మహిమలు గలవాడు ఏది కోరితే అది జరుగుతుంది' ఎట్సెట్రా వగైరా చిలవలూ పలవలూ చేరి బ్రహ్మాండమైన ప్రచారంలోకి వచ్చింది

ఈ విధమైన మార్పుకోసమే ఎదురుచూస్తున్న ధర్మరాజా భక్తులు తమ కానుకలూ అవీ సమర్పించుకోవడానికి ఇబ్బంది లేకుండా హుండీ ఏర్పాటు చేశాడు హుండీమీద 'కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ స్వామివారి ఆలయ నిర్మాణ సహాయార్థం' అని వ్రాయించాడు

అంతే! కుప్పలు తెప్పలుగా ధన కనక వస్తు వాహనాలు కురిశాయి ప్రజల్లోని మూఢభక్తి వెల్లువలా పెల్లుబికింది తల నీలాలూ, నిలువు దోపిడీలూ, ఏడువారాల నగలూ, ఆభరణాలూ — ఒకటేమిటి? జనం భక్తి పారవశ్యంలో మునిగి తోచినదల్లా దేవుడికి సమర్పిస్తున్నారు

నెల తిరక్కుండానే ఆలయ నిర్మాణం ప్రారంభమైంది మలయాళ స్వాములవారి శిష్యులుగా పరిగణింపబడుతున్న స్వామీ చిదానంద సరస్వతుల వారు లిఖించిన శుభ ముహూర్తాన ఓ బ్రహ్మాండమైన ఆలయ నిర్మాణానికి పునాదులు పడ్డాయి

దేవుడు వెలిశాడన్న వార్తకంటె ఆలయ నిర్మాణం అట్టహాసంగా జరుగుతుందన్న వార్త విశేష ప్రాముఖ్యం వహించి, ఊరూరా వాడవాడ ధనవంతుల ఇనప్పెట్టెల్లో ఇరుక్కొని మూల్గుతున్న నోట్ల కట్టల్ని బయటకు లాగింది

పదివేల రూపాయల కంటే ఎక్కువ చందా యిచ్చినవాళ్ల పేర్లు పాలరాతిమీద చెక్కించి ఆలయంలో ప్రదర్శిస్తామని — ఓ ఆశ కల్పించాడు ధర్మరాజా

జరిగిన కథ—1 : గుమ్మలక్ష్మీపురం ఫస్ట్ బస్ ప్రమాదానికి గురవుతుంది ఆ బస్ ఓనర్ ధర్మరాజా బస్సును పల్లంనుంచి మెరకకు కూలీలచే తరలించుతున్న సమయంలో వేంకటేశ్వరస్వామి విగ్రహం బయల్పడుతుంది దానిని ఏంచేయాలో తల బద్దలుకొట్టుకొని ఆలోచించినమీదట ఓ ఆలోచన అతని బుర్రలో మెరుస్తుంది

"వెధవది, బ్రతుకు శాశ్వతం కాదు. పదివేల రూపాయలు పోతేనేం — తరతరాలు చెప్పుకోడానికి పేరైనా మిగుల్తుంది. డబ్బు సంపాదించుకోవచ్చు ఏ విధంగానైనా సరే! కాని పేరు ప్రతిష్ఠలూ, పుణ్యం పురుషార్థం సంపాదించుకోవడానికి మళ్ళీ మళ్ళీ అవకాశం రావాలనుకుంటే మాత్రం వస్తుందా" అనుకున్నవాళ్ళంతా వెంట వెంటనే డబ్బు యివ్వడానికి సిద్ధపడ్డంతో ఆలయ నిర్మాణం రెట్టింపు వేగంతో చురుగ్గా సాగిపోతోంది.

భక్తి ముదిరి పిచ్చిగా మారిన ఓ వణిక్ప్రముఖుడు తన దగ్గర వున్నదంతా ఊడ్చి స్వామివారి పేర వ్రాశేశాడు. వారికీ వారి కుటుంబానికీ వారి పేరున తరతరాలుగా ప్రతియేటా స్వామివారి కల్యాణం జరిపించి ప్రసాదం అందజేస్తాం అన్నారు.

తరతరాలకూ పుణ్యం సంపాదించి కూడబెట్టెయ్యాలనే సదుద్దేశ్యం గలిగిన మరి కొందరు కూడా తమ యావత్ ధనాన్ని దేవుడికి సమర్పించడానికి ఉత్సాహం చూపించారు. ఇవన్నీ ప్రచారానికి బాగా వుపయోగపడుతున్నాయ్. డబ్బున్న వాళ్ళనందర్నీ దేవుడి దగ్గరకు రప్పిస్తున్నాయ్.

లెక్కలకు అందనంత ధనం ప్రోగుపడుతోంది చందాల రూపంలో. అదిగాక నిత్యం వచ్చే సామాన్యులు వేసే చిల్లరకు అంతేలేదు. వేంకటేశ్వర స్వామి అంటే జనంలో ఎందుకో అంత గొప్ప విశ్వాసం, భక్తి వచ్చేస్తాయి. ధర్మరాజా ఆనందం పట్టలేకపోతున్నాడు.

"ఆహా! నిజంగా ధర్మరాజా ఎంతటి ధర్మాత్ముడు! ధన్యజీవి. స్వయంగా స్వామివారి సేవలో సదా మునిగితేలే అదృష్టం కలిగింది కదా" అంటూ భజనచేసే కాకా రాయుళ్ళని అనువిత్యం తన వెంట వుంచుకున్నాడు.

గొప్ప గొప్ప వాళ్ళంతా ధర్మరాజా దగ్గరకు వచ్చినపుడు ఈ కాకారాయుళ్ళు చుట్టూ చేరి ఆయన్ను యథాశక్తి పొగుడుతూండాలి. ఇదీ వాళ్ళ డ్యూటీ. వీళ్ళ ధర్మరాజా ఆశ్రిత వర్గంలోని అనామధేయులు. ఆయనకు బహు విధేయులు.

ఆలయం మామూలుగా అన్నిటి మాదిరిగా కడితే బావుండదన్నారు. ఏదైనా ప్రత్యేకత చూపించాలన్నారు. అసలు దక్షిణాదిన యిటువంటి దెక్కడా లేదనిపించేటంత గొప్పగా కట్టాలన్నారు. అలాగని ఉత్తరాది ఆలయ నిర్మాణపు ధోరణులూ కనిపించకూడదన్నారు. అసలు ఈ ఇండియాలోనే ఇటువంటి ఆలయం ఇదొక్కటే అనిపించేలా కట్టిస్తే బావుంటుందన్నారు.

పలువురు చేరి పదిసార్లు సమావేశాలు జరిపి, మధుర నుంచి, కాంచీవరం నుంచి శిల్పులను రప్పించారు. అవసరమైన సాధనసామగ్రి తెప్పించారు.

ఒకవైపు గాలిగోపురం లేస్తోంది. మరోవైపు ధర్మరాజా బ్యాంక్ బ్యాలెన్సు పెరుగుతోంది.

ఒకవైపు ప్రహరీగోడ విస్తరిస్తోంది. మరోవైపు ధర్మరాజా కీర్తిచంద్రికలు వ్యాపిస్తున్నాయి.

విశాలమైన నాలుగెకరాల నదీతీర ప్రాంతంలో అత్యంత శోభాయమానంగా ఆలయ నిర్మాణం పూర్తయింది.

ముఖ ద్వారాలు ఏడూ దాటి, ధ్వజ స్తంభం ముఖమంటపం గర్భగుడిలోకి వెళ్ళడానికి కనీసం పావుగంట పట్టేలా ఏర్పాటు చేశారు.

ప్రధాన ద్వారానికి ఒక ప్రక్కన కల్యాణ కట్ట, మరోవైపు వరసగా సత్రవులు కట్టారు. తలనీలాలు తీయించుకున్న బోడిగుళ్ళు మునగడానికి నదీ తటం దగ్గరనుంచి ఒక కాలువ ద్వారా నీరు ప్రవహించేలా తటాకం కట్టించారు.

ఒకప్పుడు బీడు భూమి అది. నేడు అక్కడ సుందర తరుశాఖల కాలవాలమైన ఉద్యానవనాలూ, రమణీయ శిల్పశోభా అలరారుతున్నాయ్.

వీటితోపాటు అక్కడో షాపింగ్ కాంప్లెక్సు కూడా ఏర్పాటు చేశారు. అవిగాక చిన్న చిన్న పాకదుకాణాలు వాటంతట అవే ఏర్పాటయ్యాయ్.

దక్షిణాదిన మిగతా చాలా ఆలయాలకు వున్నట్లే యిక్కడా రెండు పెద్ద కల్యాణ మంటపాలు కట్టించారు. 'దేవుడి సన్నిధిలో పెళ్ళి చేసుకోవాలనుకొనే భక్తవరేణ్యులకు సదవకాశం కల్పిస్తున్నాం. మంటపం ఫీజు నామమాత్రంగా పాతిక రూపాయలు' అన్నారు.


మొత్తమ్మీద అచిరకాలంలోనే అన్ని హంగులతోనూ దేవాలయం పూర్తి చేశారు.

"దేవుడు చూస్తూనే వున్నాడు" ఈ వ్యవహారమంతా!!

* * *

కాలప్రవాహంలో మనిషి జీవితంలోనూ, అలవాట్లలోనూ, నైజంలోనూ మార్పులు రావడం సహజం. కొందరిలో ఆ మార్పు స్పష్టంగా

[36వ పేజీ చూడండి]



సినిమా విశేషాలు -జి. వి. జి.

జతగాడులో అతగాడు

గోపి (కృష్ణ) ప్రవేశిస్తూనే 'గుడ్‌మార్నింగ్ సార్ ! అన్నాడు లక్ష్మీపతి (నాగభూషణం) తలెత్తి చూశాడు కూర్చోమని సైగ చేసి ఎగాదిగా చూస్తూండిపోయాడు గోపీకి ఏమీ అర్థం కాలేదు ఉన్నట్టుండి లక్ష్మీపతి ఊఁ ఏదీ – ఒకసారి నిలబడు చూడు ! అన్నాడు గోపీ నడిచాక ఏమిటి, సార్ ఇది నేనొచ్చింది ఉద్యోగం కోసం కావాలంటే సర్టిఫికేట్స్ చూసుకోండి అన్నాడు

ఆ కాగితాల్లో ఏముందయ్యా – కాపీ కొట్టి అయినా మార్కులు సంపాదించొచ్చు మంచి నడకనుబట్టి నడత మంచి చూపునుబట్టి సమర్థత తెలుసుకోవచ్చు నాక్కావలసిన అర్హతలన్నీ నీలో ఉన్నాయి

థాంక్యూ సార్ !

మిస్టర్ గోపీ ! నాకు ఒక్కగానొక్క బిడ్డ పేరు శాంతి తల్లి లేకపోవడంతో చాలా గారాబంగా పెంచాను అందువల్ల మొండితనం, మంకుపట్టు ఎక్కువయ్యాయి పెళ్ళి చేస్తే దారిన పడ్తుందేమో అనుకుంటే ససేమిరా చేసుకోనంటుంది ఎందుకో గాని మగవాళ్ళని అంటే గిట్టదు మద్రాసులో మా బ్రాంచ ఆఫీస్ మేనేజ్ చేస్తానంటూ వెళ్లింది హెడ్ ఆఫీస్ కంటే లాభాలు చూపిస్తానని ఛాలెంజ్ చేసి మరీ వెళ్లింది చిన్నవయసు అనుభవం తక్కువ గిర చూపించేటప్పటికి వర్కర్స్ అంతా స్ట్రయిక్ చేశారు ఫ్యాక్టరీ అస్తవ్యస్తంగా ఉంది అది మూసేస దామ్మా అంటే నాకు అవమానం అంటుంది చూడూ నువ్వెళ్లి ఆ ఫ్యాక్టరీని ఒక దారిలో పెట్టాల్సిన బాధ్యత నీది ''

గోపీ ముఖం వికసించింది 'ఓకే సార్ ! ఇలాంటి ఛాలెంజ్ పనుల్లోనే నాకు థ్రిల్ దొరుకుతుంది

సరే కాని, నిన్ను నేను అప్పాయింట్ చేశానని మా అమ్మాయికి తెలియకూడదు మండిపడుతుంది ఎలాగైనా అమ్మాయి గుడ్‌విల్ సంపాదించుకొని, నువ్వే పనిలో ప్రవేశించు

అలాగే సార్ !'' అంటూ గోపి బయలుదేరడానికి సిద్ధమయ్యాడు

శాంతి పాత్రను సంగీత ధరిస్తోందని తెలిపారు డైరెక్టర్ బోయిన సుబ్బారావు చందమామ ఎక్సర్స్ జతగాడు చిత్రానికి పి వి కృష్ణప్రసాద్ నిర్మాత



సావిత్రి

సావిత్రి' తమిళ చిత్రం విడుదలయాక వాదోపవాదాలు రేకెత్తించి కోర్టుదాకా వెళ్లింది న్యాయాధికారులు తిలకించి, ఆ చిత్రం ఏ కులాన్నీ కించపరిచే రీతిలో లేదు గనుక ప్రదర్శనార్హమైనదని తీర్పు ఇచ్చారు సావిత్రి ఓ అందమైన యువతి ఆర్థిక పరిస్థితులవల్ల ఆమెను ఒక రెండో పెళ్ళివాడికిచ్చి వివాహం జరిపిస్తాడు తండ్రి ఆమె యౌవనం



అడవి కాచిన వెన్నెలవడంతో దుర్భర జీవితాన్ని గడపలేకపోతుంది బస్తీ నుంచి వచ్చిన ఓ స్ఫురద్రూపి ఆమెను మోదంటురాయిలా ఆకర్షిస్తాడు ఒక పక్క కట్టులు తెంచుకుని ప్రవహించే వాంఛ మరోవంక సంప్రదాయం కుటుంబ గౌరవాల గురించి హెచ్చరిక చేసే అంతరాత్మ చివరికి అంతరాత్మను వాంఛే గెలుస్తుంది తత్పరిణామాలను ఆమె ఎదుర్కోక తప్పలేదు ఇలా ఎన్నో మలుపులతో సాగే ఈ కథ తొగడ మలయాళంలో ప్రయాణంగా తయారైంది అందులో లక్ష్మి నాయిక తమిళ తెలుగు చిత్రాలలో మేనక నాయిక వినోద్ రమణమూర్తి మనోరమ సందిళాదోన్ మాస్టర్ రమేష్ తక్కిన నటవర్గం ఎం ఎస్ విశ్వనాథం సంగీతం, రామచంద్రబాబు ఛాయ, వరసింహారావు కూర్పు నిర్వహించారు జూలైలో విడుదలవుతుందని ముద్దుకృష్ణ మూవీస్ అధినేత వెంకట్రామచౌదరి తెలియజేశారు


'ప్రేమ మందిరం'


శ్యాంప్రసాద్ ఆర్ట్ ప్రొడక్షన్స్

జూలై 6 నుండి ఆగస్ట్ 6 వరకు ఒకే షెడ్యూల్‌లో పూర్తిగా ఔట్‌డోర్‌లో తయారవుతుంది అన్నారు విజయబాపినీడు ఈయన నేతృత్వంలో మాగంటి రవీంద్రనాథ్ చౌదరి నిర్మించే కొత్త చిత్రంలో మురళీమోహన్ రాధిక శరత్‌బాబు మోహన్‌ప్రసాద్ ప్రభాకరరెడ్డి ప్రతాప్‌పోతన్ ప్రభ రమాప్రభ ఆదిగా గలవారుంటారు జి రామమోహనరావు దర్శకుడు

విజయనిర్మల దర్శకత్వంలో కొత్త చిత్రాలు

అంతం కాదిది ఆరంభం అనంతరం కృష్ణ హీరోగా జయలక్ష్మి ఆర్ట్స్ వారి చిత్రానికి ఆగస్ట్ నుంచి ఎం బాలకృష్ణ ప్రారంభించే స్టార్ ఇంటర్నేషనల్ వారి చిత్రానికి విజయనిర్మల స్క్రీన్‌ప్లే దర్శకత్వ బాధ్యతలు వహిస్తారు





'అంతం కాదిది ఆరంభం'

స్వయంవరంలో పరస్పరం

రావు గోపాలరావు నీరసంగా కూర్చొని ఉన్నారు గుమ్మడి రాగానే నీకు షాక్ అయిన న్యూస్ చెప్పాలి - మనం ఆ కోకో డ్రింక్స్ ఏజెన్సీస్‌కు డబ్బెట్టాంగా ? ఇప్పుడు గవర్నమెంటు దాన్ని స్వాప్ చేసింది,' అన్నారు

గుమ్మడి అయోమయంగా చూశారు 'మరి మనమిచ్చిన అడ్వాన్స్

ఏం అడ్వాన్సా ? మనం చేసింది బ్లాక్ అడ్జస్ట్‌మెంట్ కదా ? జెండా ఎత్తేశాక జండాపై కపిరాజు లేడు

అంటే మనమిచ్చిన పదిహేను లక్షలూ

'పోయినట్టేనోయ్ అందుకే కదా ఈ బాధంతా ఏదైనా - తినేవాళ్ళకు అదృష్టం ముండాలయ్యా కనీసం యాభై లక్షలయినా లాభం వస్తుందనుకున్నాను అందుకే మావాడి పేరున పెట్టాను వాడికి తినే రాత లేదు పోయింది '


అయితే నేనేం చెయ్యాలి ?

ఏం చేస్తావ్ ? పదిహేను లక్షలూ నీపర్సనల్ అకౌంట్‌లో వేసుకోవాలి ఇప్పుడు కంపెనీ అక్కౌంటులో వేశామనుకో కంపెనీ దివాలా తీస్తుంది కంపెనీ దివాలా తీసిందనుకో పరపతి పోతుంది పరపతి పోయిందనుకో - మనిద్దరం పోతాం అందుకే ఎవరో ఒకరు నిలబడుంటే ఆ రెండో వాడికి సాయం చెయ్యొచ్చు సరే నువ్వేమీ వర్రీ అవకు నేనొస్తాను అంటూ రావు లేచారు

దాసరి నారాయణరావు కథ స్క్రీన్‌ప్లే మాటలు దర్శకత్వంలో డి సత్యనారాయణ రాజు సమర్పించే లక్ష్మిగణేశ చిత్ర వారి స్వయంవరం చిత్రానికి డి రామరాజు డి విజయరామరాజు నిర్మాతలు శోభన్‌బాబు జానా ఏచూరి గణేశ్ పురుషోత్తం జయప్రద అంజలీదేవి, రమాప్రభ పుష్పలత, రూపాచక్రవర్తి గౌరి పాత్రధారులు నిర్వహణ ఎ సుబ్రహ్మణ్యం

ఆగండి ! ఆలోచించండి !

కొత్త నటీనటులతో సెప్టెంబరు నుంచి షూటింగ్ మొదలెడుతున్నాం ' అన్నారు డైరెక్టర్ చందమూరి రమేష్ సూర్య ఆర్ట్స్ మూవీస్ వారి ఈ చిత్రానికి డి వి సూర్యకుమార్ నిర్మాత



'స్వయంవరం'లో అంజలి, జయప్రద

సినిమా

ప్రేమ మందిరంలో ప్రేమ కోసం మందు

రాజశేఖరం (ఎ ఎన్ ఆర్) మంచం మీద కూర్చొని తాగుతున్నాడు హేమ (అంబిక) వచ్చి, చివాలున అతని చేతిలోని గ్లాసు పట్టుకొని ఆపింది "బావా, ఏమిటిది ?"

"కాలక్షేపం "

"కాలక్షేపానికి నేనున్నాగా ?"

"నిన్నిలా తాగలేనుగా ?"

"నేను తాగమన్నది చెడిపోవటానికి కాదు, గతాన్ని మర్చిపోవటానికి "

"కాని, నేను తాగేది అందుకు కాదు, గతాన్ని జ్ఞాపకం చేసుకోడానికి "

"జ్ఞాపకం చేసుకొని ఏం చేస్తావ్ ?"

"ఛస్తాను "

"మనిషి పుట్టింది చావటానికి కాదు "

"మరెందుకు ? ఏడవటానికా ?"

"అనుభవించటానికి "

"బాధల్నా ?"

"జీవితాన్ని "

"పిచ్చిదానా ! జీవితం అంటే – అడ్రస్ లేని పోస్ట్‌కార్డులాంటిది ఆదెక్కడెక్కడో తిరుగుతూనే ఉంటుంది ఎప్పటికీ చేరదు అలాంటి జీవితం మీద నమ్మకం పెట్టుకున్నావ్ మనిషి కూడా అడ్రస్ లేకుండా పోతావ్ !"

"నాకు జీవితం మీద నమ్మకం లేకపోయినా-మనుషుల మీద నమ్మకం ఉంది "



'విశ్వశాంతి మూవీస్'లో శివాజీ, జానకి



'శ్రీ లక్ష్మీనారాయణ వైభవం'లో శ్రీప్రియ

"అది మరీ ప్రమాదం మనిషిని నమ్మటం కంటే మందుని నమ్మటం మంచిది వాడు పొడిచి పొడిచి, నలిపి నలిపి చంపుతాడు ఇది సైలెంట్‌గా చంపేస్తుంది," అంటూ రాజశేఖరం ఇంకో గుక్కెడు పుచ్చుకున్నాడు

హేమ అక్కడ మరో క్షణం నిలువ లేక వెళ్ళిపోయింది

సురేష్ ప్రొడక్షన్స్ "ప్రేమ మందిరం" చిత్రాన్ని దాసరి నారాయణరావు కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వంలో డి రామానాయుడు నిర్మిస్తున్నారు

'కార్టూనిస్టులకు' సూచనలు!

- ★ కార్టూన్‌లను మంచి డ్రాయింగు కాగితంమీద ఇండియన్ ఇంకుతో గీసి పంపాలి
- ★ ప్రతీ కార్టూన్ వెనుక కార్టూనిస్టు పేరు, చిరునామా ఉండాలి.
- ★ వ్యంగ్య చిత్రాలు ప్రస్ఫుటంగా సాధ్యమైనంతవరకూ వాటిపై 'వ్యాఖ్య' చదవటానికి ముందే నవ్వించేవిగా అర్థవంతంగా వుండాలి!
- ★ వ్యాఖ్య చిన్నదిగా క్లుప్తంగా వుండాలి అక్షరాలు కుదురుగా మొదటిసారి చదివినప్పుడే అర్థం అవ్వాలి! కార్టూన్ మీద పేరూ వూరు అన్నీ రాస్తే అవి తిరస్కరింపబడే అవకాశాలుంటాయి.
- ★ సొంత చిరునామా గల తపాలా బిళ్ళలు అంటించిన కవరుగల కార్టూన్‌లను తిప్పి పంపడం జరుగుతుంది. దారిలో పోయేవాటికి మా బాధ్యతలేదు.
- ★ ఎన్నుకొన్న కార్టూన్‌లలో అన్నీగాక కొన్ని మాత్రమే ఒక్కోసారి వేసుకోడం జరుగుతుంది పరిశీలనకి ఐదారువారాలు పట్టవచ్చు.
- ★ పండుగల కార్టూన్‌లు – బాగా ముందుగా వాటి కవరు మీద ఆ "ప్రత్యేక" సందర్భాన్ని పేర్కొంటూ పంపడం అవసరం.
- ★ రంగుల కార్టూన్‌లు, పెన్సిలు బొమ్మలు, తెల్లకాగితంమీద వేసిన బొమ్మలు పంపవదని మనవి.
- ★ మా కార్యాలయానికి స్వయంగావచ్చి కార్టూన్‌లు అందజేసేవారు కూడా స్వంత చిరునామాగల స్టాంపులంటించిన కవరు జతచేయాలి. కాపీ కార్టూన్‌లు పంపరాదు.

– సం॥



ఆంధ్రసచిత్రవారపత్రిక

రచయితలకు గమనికలు

★ ఆంధ్ర సచిత్ర వారపత్రికకు కథలూ ఇతర రచనలు పంప దలచుకున్నవారు సంపాదకుడు, ఆంధ్ర సచిత్ర వారపత్రిక, గాంధీ నగరం, విజయవాడ–520 003 అన్న చిరునామాకి వ్రాయాలి.

★ కవరు మీద శీర్షిక పేరు పేర్కొనడం మంచిది. రచయితలు తమ పూర్తి పేరూ చిరునామా రచన చివరకూడా స్పష్టంగా వ్రాయాలి– హామీ పత్రం జత చెయ్యాలి.

★ గేయాలు తిప్పి పంపబడవు. వీటి పరిశీలనకు కూడా సుమారు ఏడు నుంచి ఎనిమిది వారాల గడువు అవసరం.

★ కథలుగానీ, ఇతర రచనలుగాని తిప్పి పంపబడాలని కోరుకునే వారు– వారి స్వంత చిరునామా గల తగినన్ని తపాలా బిళ్ళ లంటించిన కవరు పెట్టడం అవసరం.

★ రచనల గురించి పంపిన వెంటనే గాక ఎనిమిది వారాల తరువాత మాత్రమే వాటిపై నిర్ణయం కోసం ఎదురుచూడడం మంచిది. రచనల గురించి ఉత్తర ప్రత్యుత్తరాలకి తావులేదు కానీ–తప్పనిసరి పరిస్థితులలో వాటిపై వ్రాసి పంపినప్పుడు రచయితలు– రచన పేరు– అది పంపిన తేదీ, వివరంగా వ్రాయండి. వాటి గురించి పరిశీలించడం కష్టం.

★ మా కార్యాలయానికి రచనలు తెచ్చి ఇచ్చేవారు కూడా పై నిబంధనలన్నీ పాటించాలి. వారికి కూడా స్వంత చిరునామా గల తగినన్ని తపాలా బిళ్ళ లంటించిన కవరు జత చెయ్యాలి అన్న నిబంధన వర్తిస్తుంది.

★ కార్టూన్లు పంపేవారు కూడా 8 వారాలలోగా మా మీద ఉత్తరాల దాడి చెయ్యకూడదు... ప్రతి కార్టూన్ వెనుక పూర్తి పేరు, చిరునామా వ్రాయాలి

★ ప్రత్యేక సందర్భాలుగా చేసిన కార్టూన్ల కవర్ల పై ఆ విషయం వ్రాస్తే వాటి పరిశీలన త్వరితంగా జరుగుతుంది.

★ కార్టూన్ల ఎంపిక తరువాత వాటి ప్రచురణ వీలు వెంబడి జరుగుతుంది.

★ రచయితలకు కార్టూనిస్టులకు ఒక్క ఉత్తరాలు, ప్రశ్నావళి, డాక్టర్ సలహాల శీర్షికలో 'పద్మ' వారికి తప్ప తతిమ్మా అందరికీ; అవి వద్ద ''ప్రతు''లు — కాల క్రమంలో వాటి పారితోషికాలను పంపుతాము. కాపీలు టపాలో పోయే ప్రమాదం వుంటుందే తప్ప పంపకపోవడం జరుగదు. సం.

సినిమా

కొండవీటి సింహం

ఎన్. టి. ఆర్ ద్విపాత్రాభినయం నిర్వహించే రోజామూవీస్ వారి చిత్రానికి పై పేరు పెట్టినట్లు డైరెక్టర్ కె. రాఘవేంద్రరావు చెప్తూ, ''కొండవీటి ప్రాంతంలో నలుగురు బందిపోట్లు ప్రభుత్వాన్ని ఎదిరించి, ప్రజల ప్రాణాలకు అనుక్షణం ముప్పు కలిగిస్తూ, ఆ ప్రాంతంలో కల్లోలం సృష్టిస్తూంటారు. ఆ నరరూప రాక్షసుల మధ్యకు ధైర్య సాహసాలతో జొరబడి, వారిని పట్టుకొని ప్రభుత్వంచేత పతకాలు పొంది, ''కొండవీటి సింహం''గా పేరుమోసిన పోలీసు ఆఫీసర్‌గానూ, ఆయన కొడుకుగానూ శ్రీ ఎన్. టి. ఆర్. ద్విపాత్రలు ఇదివరకెన్నడూ కనీవినీ ఎరుగని రీతిలో ఉంటాయి,'' అన్నారాయన. శ్రీదేవి, జయంతి, సత్యనారాయణ, మోహన్‌బాబు, రావు గోపాలరావు, అల్లురామలింగయ్య, నాగేష్, గీత,



'రుద్రతాండవం'లో సునీత

సుభాషిణి వగైరా నటవర్గం. జూలై 16 నుంచి20 వరకు చిత్రీకరించే పతాక సన్నివేశాలతో పూర్తవుతుందని నిర్మాతలు ఎం. అర్జునరాజా, కె. శివరామ రాజు తెలియజేశారు. సత్యానంద్, వేటూరి, చక్రవర్తి, కె. ఎస్. ప్రకాష్, భాస్కరరాజు, కోటగిరి వెంకటేశ్వరరావు తెర వెనుక కృషి చేస్తున్నారు.

బిజీ అవుతూన్న సులక్షణ

బేబీ డాలీగా లోగడ పలు చిత్రాలలో నటించి, ''శుభోదయం'' చిత్రం నాయికగా ప్రశంసలందుకున్న నటి, నర్తకి సులక్షణ ఇప్పుడు ''మా ఇంటి ప్రేమాయణం, ఆటుపోట్లు(?) అల్లుకొంటున్నారు, ప్రేమ నక్షత్రం'' చిత్రాలు కాక కన్నడంలో హీరో రాజ్‌కుమార్ సరసన, తమిళ–మలయాళ భాషల్లో ఎ. వి. శశి దర్శకత్వం నెరపే చిత్రంలో, వాసుదేవ రావు మలయాళ చిత్రంలో, మరికొన్ని కన్నడ చిత్రాల్లో నాయికగా నటిస్తోంది.


సంతకాపసమడు

ఎన్ టి ఆర్ పిక్చర్సు వారి చిత్రానికి ఎన్ టి ఆర్ దర్శకత్వం వహిస్తూ మేనమామ — మేనల్లుడుగా రెండు విభిన్న పాత్రలు పోషిస్తారు ఫిబ్రవరిలో షూటింగ్ ప్రారంభమై, నాలుగు నెలల్లో పూర్తవుతుంది పరుచూరి సంభాషణలకర్త మోహన్‌కృష్ణ ఛాయాగ్రాహకుడు పుణ్యదంపతులు చిత్రం కూడా ఫిబ్రవరిలో సెట్స్‌కు వెళ్తుంది

రామకృష్ణా సినీ స్టూడియోస్ చిత్రాలు

హిందీ హిట్ చిత్రం ఆశా ఆధారంగా తయారయ్యే అనురాగ దేవత చిత్రం షూటింగ్ జూలై 5కు పూర్తయినట్లు డైరెక్టర్ తాతినేని రామారావు చెప్పారు ఎన్ టి ఆర్ జయసుధ, శ్రీదేవి బాలకృష్ణ గుమ్మడి నూతన్‌ప్రసాద్ అల్లురామలింగయ్య, మిక్కిలినేని అన్నపూర్ణ బేబి అనూరాధ పాల్గొన్నారు చక్రవర్తి సంగీత దర్శకుడు నందమూరి మోహనకృష్ణ ఛాయాగ్రాహకుడు నందమూరి హరికృష్ణ నిర్మాత విజయదశమికి విడుదలవుతుంది

కె బాపయ్య దర్శకత్వం వెలువన అగ్గిరవ్వ జూలై 11న విడుదలవుతుంది ఎన్ టి ఆర్ దర్శకత్వంలో శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి చరిత్ర షూటింగ్ ఆగస్టుకు పూర్తవుతుంది



'ఘరానా గంగులు'లో ఒక దృశ్యం

సత్యభామ


సంతం సట్టుదలలో ఎప్పుడూ తనదే పైచేయిగా ఉండాలని అనాడు తాపత్రయ పడింది సత్యభామ మా పిక్చర్‌లో హీరోయిన్ కూడా అలాంటిదే అందుకే శ్రీ సారస మూవీస్‌వారి చిత్రానికి సత్యభామ అనే పేరును నిర్ణయించాం అన్నారు డైరెక్టర్ కె రాఘవేంద్రరావు జయసుధ, చంద్రమోహన్ నాయికా నాయకులు కె వి ఆర్ చౌదరి సమర్పణలో కె సారధి నిర్మాత మౌనగీతంగళ్ తమిళ చిత్రం ఆధారంగా తయారయ్యే ఈ చిత్రానికి జూన్ 5న విజయా గార్డెన్స్‌లో ప్రారంభోత్సవం జరిగింది తదుపరి షూటింగ్ జూలై 21నుంచి జరుగుతుంది

చెరుకూరి ప్రకాశరావు చిత్రం

లోగడ వీరాంజనేయ బాలభారతం యశోద కృష్ణ నిర్మించిన చెరుకూరి ప్రకాశరావు ముద్దుల మొగుడు అనే టైటిల్‌ను రిజిస్టర్ చేయించారు స్క్రిప్టు కూడా సిద్ధంగా ఉంది. ఇదే కాక శ్రీకృష్ణ కుచేల బ్రహ్మరథం ద్రౌపది స్క్రిప్టులు కూడా నా దగ్గర రెడీగా ఉన్నాయి. నాకు పౌరాణికాలు తీయడమంటేనే ఎంతో ఇష్టం. ఆర్టిస్టుల కాల్షీట్లు సమయానికి లభిస్తే ముందుగా శ్రీకృష్ణ కుచేల తీయాలని ఉంది,' అన్నారాయన

కన్నీటికి నోరొచ్చింది

నా తొలి చిత్రం వియ్యాలవారి కయ్యాలు' స్కోప్‌లో తీయబడింది ఇప్పుడు సరస నవరస చిత్ర వారి తొలిచిత్రం 'కన్నీటికి నోరొచ్చింది' కూడా స్కోపులో తయారౌతుంది,'' అన్నారు డైరెక్టర్ కట్టా సుబ్బారావు. శ్రీధర్, శారద, రావు గోపాలరావు, అల్లు రామలింగయ్య, రమాప్రభ ముఖ్య భూమికలు నిర్వహిస్తారు. కాశీ విశ్వనాథ్ రచన, చక్రవర్తి సంగీతం, రంగా ఛాయతో టి.వి. సత్యానందం, ఏడిద రాధారాణి నిర్మాతలు. మచిలీపట్నంలో పూర్తిగా ఔట్‌డోర్‌లో ఒకే షెడ్యూల్లో పూర్తవుతుందని నిర్మాణ పర్యవేక్షణ జరిపే ఏడిద గోపాలరావు తెలిపారు.



'సీతాకోక చిలుక'లో అరుణ, మురళి



'విశ్వప్రశాంత్ మూవీస్' చిత్రంలో జయలక్ష్మి, కృష్ణ

సి ని మా

రామాపురంలో సీతలో రాద్ధాంతం చేసిన విశ్వం

"అక్కా, సీతక్కా!" అంటూ విశ్వం (చంద్రమోహన్) పరుగున వచ్చాడు.

"రా, విశ్వం! ఎప్పుడొచ్చావ్?" అంది సీత (ప్రభ) మందహాసంతో

"నేనొకటి అడుగుతాను చెప్పు"

అతనేం అడుగుతాడో సీతకు తెలుసు "శేషగిరి" అంటూ ఆగింది

"చెప్పు — వాడిక్కడికొచ్చాడా, లేదా ?"

"శేషగిరి మీ బావగారి స్నేహితుడు కదా ?"


"వాడు బావ స్నేహితుడా? లుచ్ఛా లోఫర్ వాడిదగ్గర నువ్వు డబ్బు తీసుకున్నావా?"

"అది కాదు, విశ్వం! పిన్నమ్మ ఉన్నట్టుండి ఇంటిమీద పడింది ఇంట్లో సామానంతా బయట వేస్తానంది అప్పుడు తనే వచ్చాడు ఈ ఇంటి పరువు వీధికెక్కకుండా డబ్బిచ్చి పిన్నమ్మను పంపేశాడు మన చేతికి డబ్బందగానే తిరిగిచ్చేస్తాం నాకు నువ్వెంతో — శేషగిరి అంతే"

"ఏమిటీ? నేనూ, శేషగిరి ఒకటా? పరువూ మర్యాదా లేకుండా బజార్లో తిరిగే ఆ శేషుగాడూ నేనూ ఒకటైపోయామన్న మాట నీ దృష్టిలో చాలక్కా చాలు బాగా బుద్ధి చెప్పావు ఎన్ని కష్టాలొచ్చినా — ఈ ఇంటి పరువూ బాధ్యతా మోయాలనుకున్నాను పరువూ మర్యాదా కాపాడాలనుకున్నాను కానీ, నీ ఇంటి పరువు నువ్వే కాపాడాలనుకున్నప్పుడు మేమంతా ఎందుకు? మా అవసరం లేదు నీకు ఈ ఇంటికీ, మాకూ ఉన్న సంబంధం మురళి బావ పోయినా ఇంకా ఉందనుకున్నాను కానీ, ఈ రోజుతో నువ్వే దాన్ని తెంపేశావ్ ఈ రోజు నుంచీ నీకూ, మాకూ ఎలాటి సంబంధమూ లేదు," అంటూ విశ్వం కోపంగా వెళ్లిపోయాడు

సీత స్థాణువులా నిలుచుండిపోయింది

హీరో రామకృష్ణ ప్రధాన పాత్ర ధరిస్తూ సమర్పించే ఆర్ కె మూవీస్ "రామాపురంలో సీత" చిత్రాన్ని ధవళ సత్యం స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వంలో జి శ్రీనివాస్, జి గణేశన్ నిర్మిస్తున్నారు



దేవుడు చూస్తూనే వున్నాడు. .

(29వ పేజీ తరువాయి)

బయటకు కనిపిస్తే మరి కొంతమందిలో అది అంతర్లీనంగానే వుండిపోతుంది అయితే అక్కడక్కడా మార్పులేని, మార్పుకోరని మనుషులూ వుంటారనుకోండి కాని చాలా తక్కువ కొన్ని విధాల మార్పులు మనిషి పెరగడానికి దోహదం చేస్తే, మరికొన్ని మనిషి పతనానికి దారితీస్తాయి ఏదేమైనా పరిస్థితులూ — వాతావరణ ప్రభావం మనిషిలోని మార్పుకు ప్రధాన కారణాలవుతాయన్న విషయం నిర్వివాదాంశం

అంతవరకూ కేవలం బస్సులూ, లారీలు ఆగినప్పుడు మాత్రమే వుండే గిరాకీ ప్రస్తుతం ఆలయం వచ్చిన తర్వాత అధికం అయింది

దేవుడి దయవల్ల కాఫీ వ్యాపారం బాగా పుంజుకొంది అంతవరకూ పాకలో నడుపుతున్న దుకాణం రేకుల షెడ్డులోకి మారింది

కొత్తగా దేవుడి పేర్నవెలసిన శ్రీనివాసనగర్‌లో చాలామంది నివాసం ఏర్పరుచుకున్నారు పూర్వం నుంచీ కానుల టీకి వున్న పేరు ప్రఖ్యాతుల మూలంగా, కొత్తగా ఎన్ని హోటళ్లు తయారయినా, కానులుమీద దెబ్బ తియ్యలేకపోయాయి అవేవీ కూడా!

కానులుకు నిజంగానే కాసులమీద ఆశలు పుట్టాయి పక్కా వ్యాపారి అయిపోయాడు ఫలితంగా టీలో మునుపటి క్వాలిటీ పడిపోయింది వర్షం వచ్చినప్పుడు వాగావరి నీళ్లలా ఎర్రగా మారిపోయింది మామూలువాళ్ల కంటే అధ్వాన్నంగా తయారయ్యింది

దేవుడు చూస్తూనే వున్నాడు...

కలిసొచ్చేకాలం అంటే యిలాగే వుంటుంది కాబోలు! లేకపోతే ఏమిటి, క్వాలిటీ పడిపోయినా కాసులు టీకే అందరూ ఎగబడుతున్నారంటే అర్థం?

గిరాకీ ఎక్కువ కావడంతో టీ ఖరీదు పావలాకి మారింది

అయితే కాసులు ఆశలు అంతటితో ఆరలేదు

రేకుల షెడ్డులోకి మారాక 'కాసులు విలాస్' అయికూర్చుంది క్రమంగా టీ మాత్రం కాకుండా యిడ్లీ, పూరీ, వడ వగైరా చోటు చేసుకున్నాయి అక్కడ

కాసులు దగ్గిర బిజినెస్ టెక్నిక్కులు చాలా వున్నాయి కానీ ఏం లాభం? యిన్నాళ్లూ పాపం! తన టాలెంట్ చూపించుకోడానికి అవకాశంలేక టీ నీళ్లు అమ్ముకుంటూ వుండిపోయాడు కాని, లేకపోతే ఈపాటికి అందరికీ అందుబాటులో వుండేవాడా!?

చూస్తూ చూస్తూండగానే కాసులు గొప్పవాడై పోయాడు ఆలయ నిర్మాణం ప్రారంభించి, అది పూర్తయ్యేలోపుగానే కాసులు టీ బడ్డీ కాసులు విలాస్‌గా మారి, ప్రస్తుతం 'కాసుల కేఫ్' అయ్యింది

అతని వ్యాపారం అలా దినదినాభివృద్ధి చెందుతున్నదనడానికి నిదర్శనం — ప్రస్తుతం అక్కడ వున్న రెండంతస్తుల బిల్డింగే! క్రింద టిఫిన్ సెక్షన్, పైన మీల్స్ సెక్షన్ ఒకప్పటి పూరిపాక ఛాయలేవీ మచ్చుకైనా కనిపించవిప్పుడు హోటల్లో పనిక్తుర్రాళ్ల సంఖ్య పెరిగింది ఎంగిలి గ్లాసులు కడిగే రంగడు తన సీనియార్టీ ప్లస్ సిన్సియార్టీవల్ల సూపర్‌వైజరైపోయాడు ఒంటిమీద గుడ్డలేని రంగడు యిప్పుడు ప్యాంటూ షర్టూ వేసుకొని టింగురంగాలా తయారయ్యాడు

కాసులు స్వయంగా టీ చెయ్యడం మానేసి చాలా రోజులైంది ఎప్పుడూ క్యాష్‌పెట్టె దగ్గర కూర్చోవడంతో పొట్ట బాగా పెరిగింది వంటికో వింత మెరుపు వచ్చింది చిన్నసైజు సేఠ్‌జీలా తయారయ్యాడు. 'కాసుల కేఫ్'కి డిమాండ్ బ్రహ్మాండంగా వుంది మరి!

ఈ అభివృద్ధికి తోటపల్లి వేంకటేశ్వరస్వామి దయావీక్షణాలే కారణమని నమ్మిన కాసులుకు వ్యాపారంలో బాగా కలిసొస్తున్నది దానితో భక్తి కూడా పెరిగింది ఏదో ఉడతాభక్తిగా అప్పుడప్పుడు దర్శనానికి వెళ్లి పదో పాతికో హుండీలో వేసి వస్తూంటాడు కాసులు

* * *

సడన్‌గా వచ్చేసిన ఈ మార్పుకు దేవుడే ఆశ్చర్యపోయాడు

"ఔరా! ఏమిటీ మానవ మేధ? ఒక వ్యక్తి మీద ఇంత నమ్మకం వుంచి, తమ సహాయ సహకారాల్నందించి, వాడిని పెద్దవాణ్ణి చేసేశారే! ఈరోజు యిక్కడ నాకంటే ధర్మరాజు అంటే ప్రజలకు భయభక్తులు కలిగినాయంటే కారణం ఏమిటి? ఇలాగే ఇంకా కొనసాగితే ధర్మరాజు నన్ను కూడా 'కేర్' చేసేట్టు కన్పించడంలేదు చీడ్ని యిప్పుడే ఓ చూపు చూద్దామా?!" అని అనుకున్నాడు

ప్రజల నాడి మాత్రమే కాకుండా, దేవుడి మైండ్ కూడా చదివేసిన డాక్టర్ ధర్మరాజు (కొత్తగా ఈ 'డాక్టరేట్' ఏమిటని అనుకోకండి పూర్వాశ్రమంలో డిస్పెన్సరీ పెట్టి, డబ్బున్రాలక ఏదో పల్లెపట్టులంట వైద్యం చేసుకుంటూండేవాడు లెండి) ఠక్కున దేవుడి ఆలోచనలు పసిగట్టేసి, తాను స్వంతం చేసుకొన్న ప్రజల సొమ్ములోంచి కొంత తీసి వెంటనే తన పేర్న ఓ బంగారు కిరీటం చేయించి పెట్టించేశాడు

ఇదంతా చూస్తూనే వున్నాడు దేవుడు పోనీ, భక్త పరమాణువు తెలిసో, తెలియకో స్వార్థ బుద్ధి చూపించుకుంటున్నాడు సొమ్ము కైంకర్యం చేసినా, లోపల భయం వుంది చాలు! ఆ మాత్రం పాపభీతి కూడా పోయినప్పుడు వీడి భరతం పడదాం — అని తాత్కాలికంగా వూరుకున్నాడు

సబ్బు బుడగలు

మాలిన్యాన్ని పోగొట్టి
మేలిమిగా మార్చి
మాయమైపోయే గుణం
త్యాగానికి సేవానిరతికి నిదర్శనం
సంతత సత్కారిణి క్రియాశీల
సుమానవ సుంగధ నిధి
మనుషులు నేర్చుకోవలసింది ఎక్కడో లేదు
కళ్ళముందు మెదిలే సబ్బును
చూసి ఆలోచిస్తే చాలు
అదో దివ్య సందేశం
అరిగిపోతూ అందిస్తుంది!

— జి. శ్రీశైలం

ఆలయంలో విగ్రహప్రతిష్ఠ జరగాలి దానికంటే ముందు, ప్రతిష్ఠ జరుగుతుందనే వార్త ప్రముఖంగా ప్రచారంలోకి రావాలి

కరపత్రాలు అచ్చువేశారు

తిరుపతి నుంచి ఆచార్యుల్ని రప్పించారు

వేదం చదూకొని గోదావరి మండలంలో లబ్ధ ప్రతిష్ఠులైన విప్రోత్తములకు ఆహ్వానాలు వెళ్లాయి మూలవిరాట్టును మంత్ర సహితంగా ప్రతిష్ఠించటమంటే మాటలా?

గోడల మీద పోస్టర్లు వెలిశాయి — తోటపల్లికి భక్తకోటి కదలి రావలసిందంటూ ఉత్సవాలు నిర్వహించడానికి భారీ ఏర్పాట్లు జరిగాయి

ప్రతిష్ఠ రెండురోజులుందనగా అక్కడకు చేరిన తీర్థప్రజకు చోటు సరిపోలేదు తీరం వెంట చాలా మేరకు స్థలం బాగుచేసి పందిళ్లు వేశారు. పందిళ్లలో రాత్రి పగలూ తేడా తెలీనంతగా విద్యుద్దీపాలు అలంకరించారు

భక్తులు మాత్రమే కాక పగటివేషగాళ్లూ, బుడబుడక్కల వాళ్లూ, గారడీవిద్యలు చేసేవాళ్లూ, వీధి భాగోతాలాడే వాళ్లూ, నాటకాలు వేసేవాళ్లూ, ప్లాస్టిక్ బొమ్మలమ్మేవాళ్లూ, తినుబండారాలమ్మే వాళ్లూ, ఇత్తడి రాగి కంచు స్టీలు సిల్వర్ యినుము వంటి లోహపాత్రలమ్మేవాళ్లూ . ఇలా ఒకళ్లేమిటి, అన్ని వృత్తులవాళ్లూ, అన్నివిధాల వ్యాపకాలవాళ్లూ అక్కడకు బయల్దేరారు

జిల్లా ప్రధాన కేంద్రం నుంచి మాత్రమే కాకుండా, వ్యాపార పరంగా కీలకమైన అన్నిప్రాంతాల నుంచి స్పెషల్ బస్సులు వేశారు. అవి అవిరామంగా తిరుగుతూ, రాత్రీ పగలూ భక్తజనావళిని స్వామి వారి సన్నిధికి తీసుకు రావడంలో తమ పాత్ర నిర్వహిస్తున్నాయి

రేపు ప్రతిష్ఠ అనగా ముందురోజు రాత్రి భారీ వర్షం కురిసింది — శ్రీనివాసుడు తన కరుణాకటాక్ష వీక్షణాలను చల్లగా ప్రసరిస్తున్నాడని చెప్తున్నట్టుగా

తెల్లవారింది—

సూర్యోదయాత్పూర్వమే నాగావళీ నదీజలాల్లో స్నానం చేసిన వేదవిదులు మడిబట్టలను ఆరబెట్టుకుంటున్నారు

ధర్మరాజు ఏ చోట చూసినా తానే అయినట్టు కన్పిస్తున్నాడు

ప్రతిష్ఠకు కావలసిన సంభారాలు సమకూర్చడంలోనూ, మంచీ మార్చలం ఏర్పాటు చేయడంలోనూ, తరలివచ్చిన ప్రజానీకానికి సంతర్పణలు చూడడంలోనూ ఇలా ఎక్కడ ఎవరికి ఏం కావాలో చూసుకుంటూ, హడావుడిగా తిరుగుతున్నాడు.

ఒకవైపు వేదమంత్రాల ఘోష.

మరొకవైపు వాయిద్యాల విన్యాసాలు.

ఇంకొకవైపు తారాస్థాయిలో భక్త సమూహాల గోవింద నామస్మరణ.

అక్కడ చేరిన ప్రతి వ్యక్తిలోనూ ఏదో తెలియని ఆనందం

అదో వింత అనుభూతి

సాయంత్రానికి ప్రతిష్ఠ జరిగింది.

రాత్రంతా హరిద కాలక్షేపాలు, హరికథలూ, బుర్రకథలూ, నాటకాలూ ఒకటేమిటి—నయనానంద కరంగా ప్రతి ఫర్లాంగుకూ ఒక్కొక్క స్టేజి చొప్పున కట్టి వచ్చిన యాత్రికులకు ఘనంగానే ఆనంద వినోదాల్ని పంచిపెట్టారు

ఉదయం నుంచీ సాయంత్రం లోపుగా హుండీ అరవంద సార్లు నిండింది ప్రతి అరగంటకోసారి క్లియరెన్స్ తప్పనిసరైంది

శ్రీనివాసుడ్ని అనుక్షణం వదలని 'శ్రీలక్ష్మి' వైభవం రెండు గదులలో నిండిపోయింది

ఆ గదుల్లో రూపాయికాసులు, చిల్లరనాణాలు, బంగారుకాసులు, వెండి వస్తువులు, బంగారు ఆభరణాలూ — జనం తమకు తోచినదల్లా సమర్పించుకున్నారు

ప్రతిష్ఠ జరిగిన తర్వాత, మూడు రోజులపాటు సాగిన ఉత్సవంలో కల్యాణం, తోమాలసేవ, తెప్పోత్సవం, చందనార్చన, సహస్ర కుంకుమార్చన, పూలంగిసేవ వంటి వేడుకలన్నీ కన్నుల పండువగా జరిగాయి


ఈ నాలుగు రోజులూ ధర్మరాజుకు కంటిమీద కునుకు లేదు కేవలం వేడుకల నిర్వహణ భారంవల్ల కాదు వచ్చిపడుతున్న ధనరాశులను ఏం చెయ్యాలి?

National నోవీనో స్పెషల్



జపాన్ తయారీ అంత మంచి ఇండియన్ బ్యాటరీ.

సహజమే! ప్రపంచ ప్రసిద్ధమైన నేషనల్, జపాన్ వారి సహకారంతో,
ఇండియాలోని అత్యాధునికమైన ఒక ఫ్యాక్టరీలో తయారైంది మరి,
నోవీనో స్పెషల్! నోవీనో ఫ్యాక్టరీలో, కచ్చితమైన నాణ్యత
తెప్పించడానికి, ప్రతి ఉత్పాదనా దశలోనూ ఎంతో
జాగ్రత్త తీసుకోబడుతుంది. అందుకే ఎక్కువ
వెలుతురూ, ఎక్కువ మన్నికా కలిగి,
మోసపోవడానికి వీలులేని
బ్యాటరీ మీకు దొరుకుతుంది.
అదే, జపాన్ సాంకేతిక
జ్ఞానం, ఇండియా నైపుణ్యాల
మేలు కలయిక!
అదే నోవీనో స్పెషల్‌ను
అంత విశిష్టంగా రూపొందించేది!



రాత్రిని పగలుగా
మార్చే బ్యాటరీ.

National నోవీనో

మరింతమేలైన బ్యాటరీ

లఖన్‌పాల్ నేషనల్ లిమిటెడ్
బరోడా, గుజరాత్
నేషనల్, జపాన్‌వారి సహకారంతో
ఒక ఉమ్మడి సంస్థ.

Sista's-LNL-374/81 TEL

దేవుడు చూస్తూనే వున్నాడు...

ఎక్కడ దాచాలి ? ఏ అక్కౌంట్లలో జమ వేయాలి ? — ఇవే ఆలోచనల్తో నిద్ర దాక సతమతమైపోయాడు.

దిగ్విజయంగా వేడుకలు ముగిశాయి.

వచ్చినవాళ్లంతా చాలామంది వెళ్లిపోయారు.

వాతావరణంలో మళ్లీ పూర్వపు ప్రశాంతత నెలకొంటోంది.

తాను సాధించ దల్చుకున్న పని సాధించడంతో తన అవతారాన్ని చాలించేసి, మళ్లీ గృహస్థాశ్రమం స్వీకరించేశాడు ధర్మరాజు. తోటపల్లిలోనే ఓ మంచి బంగళా కట్టుకొని కుటుంబంతో సహా వుంటున్నా డిప్పుడు.

* * *

వేడుకలు ముగిసిన వారం రోజుల తర్వాత ...

ఆఫీసురూంలో కూర్చొని, సవిలాసంగా త్రిబుల్ ఫైవ్ సిగరెట్ కాలుస్తూ, కాగితాల మీద కూడికల్తో కుస్తీ పడుతున్నాడు ధర్మరాజు.

ఈవారంరోజుల్లోనూ జమ అయిన మొత్తం ధనంఎనిమిదిలక్షల రూపాయలు. నిర్వాహణ ఖర్చుల క్రింద భారీగా లెక్కలు చూపించినా, అవి రెండు లక్షలకు కూడా దాటడం లేదు. అసలు నిజానికి ప్రతిష్ఠకుపూర్వమే జమ అయిన నిధుల నుంచి ఈ నిర్వాహణ ఖర్చు పెట్టడం జరిగింది. అంటే ఈ నాల్గురోజులరాబడిలోనూ ఒక్క పైసా కూడా ఖర్చు పెట్టలేదన్నమాట.

అయితే ధర్మరాజు బ్రెయిన్ మాత్రం ఈ రాబడికీ, ఖర్చుకీ లంకెలు కుదర్చాలని, అక్కౌంట్స్ అడ్జెస్ట్ చెయ్యాలనీ ఆలోచిస్తున్నది ప్రస్తుతం.

కానీ ఎలా?

తనను అనుక్షణం అంటిపెట్టుకొని తిరిగే పర్సనల్ సెక్రటరీ వర్ధనరావుకూ, అసిస్టెంట్ నందాచారికీ ఈ లెక్కలన్నీ తెలుసుకదా!

తానింత లాగేసుకుంటూన్నప్పుడు కనీసం కొంచెమైనా వాళ్లకు రాల్చకపోతే వాళ్లూరుకుంటారా?

అసలు తనకిక్కడ ఎదురేమిటి ? అడిగే వాడెవడు ? లెక్కలు చూపించమనే హక్కు ఎవడి కుంది ? తనెవరికి భయపడాలి ?

వీళ్లు తనకు ఎదురు తిరిగిమాత్రం ఏంచెయ్య గలుగుతారు?

మహా అయితే తన గురించి దుష్ప్రచారం ప్రారంభిస్తారు. అంతే కదా ! అయినా తాటాకు చప్పుళ్లకు కుందేళ్లు బెదురుతాయా? అనామకు లెవళ్లో చెప్పిన మాటల్ని ప్రజలు పట్టించుకుంటారా?

అయినా కీడెంచి మేలెంచడం మంచిది గదా !

ప్రజల దృష్టిలో తానెంత మంచివాడిగా చలామణీ అవుతున్నా, తన గొప్పతనం చూసి ఓర్వలేని శత్రువర్గీయులు కూడా వుండవచ్చు ! వాళ్లందరూ అవకాశం దొరికితే తనను గురించి చెడు ప్రచారం చెయ్యడంలో తోడ్పడవచ్చు !

అంచేత నందాచారినీ, వర్ధనరావునీ మంచితనం తోనే లొంగదీయాలి.

నందాచారికి తనదగ్గర చేరినప్పటినుంచీ ఒక బలమైన కోరిక వుంది. ఆలయ ప్రతిష్ఠ జరిగిన తర్వాత ధర్మరాజు తనను పూజారిగా వెయ్యక పోతాడా — అని. చాలాసార్లు తన అభిప్రాయాన్ని ధర్మరాజు దృష్టికి తీసుకువచ్చాడు కూడాను. ఆ మాట అచారి చెప్తున్న ప్రతిసారీ 'చూద్దాం ! ఆలోచిద్దాం' అంటూనేవున్నాడు ధర్మరాజు. అందువల్ల నందాచారిని గుప్పెట్లో పెట్టుకోవడానికి ధర్మరాజుకో పథకం స్ఫురించింది.

నెలకు నాల్గయిదు వందలు జీతం యిచ్చి, ఆలయంలో పూజారిగా వేసుకొని, హారతి పట్టేటప్పుడు పళ్లెంలో పడే చిల్లరడబ్బుల్లో కొంత వాటా తీసుకోమంటే ఆచారి మహదానందంగా పడివుంటాడు. అసలే పరమ బీద కుటుంబంనుంచి వచ్చినవాడూ, ఏదో కాస్త రెండు మూడు వందలు కళ్లజూస్తే మహద్భాగ్యమనుకొనేవాడూ కనుక నందాచారి గురించిన భయమేదీ లేదు.

ఇకపోతే సెక్రటరీ వర్ధనరావు.

వీడు మొదట్లో తనకు నమ్మిన బంటులాగానే వుండేవాడు. అయితే క్రమక్రమంగా వీడికి తన తెలివితేటలు అంటినట్లున్నాయి. ఏకు మేకై కూర్చున్నాడు. వీడ్ని పీకిపారెయ్యడం తనకేం కష్టం కాదు. కాని ఆలయానికి సంబంధించిన అనేకానేక వ్యవహారాల్లో తాను చేసిన లాలూచీలూ, మతలబులు, పేచీలు, తెరవెనుక తతంగాలూ వీడికి బాగా తెలుసు. వీడ్ని తీసేస్తే ఇవన్నీ జనంలో ప్రచారం చేస్తాడు. వీడికి ఉద్యోగంలోంచి కాకుండా ఈ లోకంలోనుంచే డైరెక్ట్గా ఉద్వాసన చెప్పాలి. లేదా ఏవో ఆశలు చూపించి లోబరుచుకోవాలి. సాధారణంగా డబ్బుకు లొంగని మనిషి వుండడు. కాని వీడికి డబ్బులో పనిలేదు. తండ్రి తాతలు యిచ్చిన ఆస్తి తగలేసినంత వుంది. కేవలం దేవుడిమీద భక్తితోనే వచ్చి, తనకు అండగా నిలబడ్డాడు. తన దుశ్చర్యలు పసిగట్టి ప్రస్తుతం తనను ఏవగించుకుంటున్నాడు. వీడినెలా దారికి తీసుకురావాలన్నదే యిప్పుడు తెగని సమస్య.

"అయినా వర్ధనరావు ఇంకా కుర్రాడు. ఈ వయసులోనే పాపం ఎందుకు చంపెయ్యడం ?" అన్పించింది ధర్మరాజుకు.

అంతలోనే ధర్మరాజు లోపలవున్న మరో క్రూరమైన మనిషి గాభరాగా బయటకు వచ్చి — "ఒరేయ్ ! కనికరం చూపించావో తర్వాత విచారిస్తావ్. అన్యాయాన్ని ఎంత మాత్రం సహించని వర్ధనరావు నీకు ఎదురు తిరగక తప్పదు. అప్పుడు నువ్వేం చేయ్యగలవో ఆలోచించుకో ! అప్పుడేంచేసినా కక్షతో నువ్వే చేశావని అంటారెలాగూ. అంతవరకూ రానివ్వకుండా ముందు జాగ్రత్తపడి ఇప్పుడే ఆ పని చెయ్యడం మంచిది" అని తిరుగులేని సలహా చెప్పడంతో — "సరే ! ప్రొసీడ్" అనేసి పచ్చజెండా ఊపేసి పథకం ఆలోచించాడు ధర్మరాజు.

అనుకున్నాడేగానీ, ఒక మనిషిని చంపెయ్యడం అంతతేలికైన పనా ! అసలు ఏపనికైనా అనుభవం కావాలి. లేదా హృదయం పాషాణసదృశం కావాలి. ఎంత దుర్మార్గుడైనా అతడిలో కూడా కనీసమానవత్వం వుంటుంది. అది అప్పుడప్పుడైనా మేల్కొంటుంది. కాని డబ్బే ప్రధాన ధ్యేయంగా పెట్టుకున్న వాళ్లకి, లక్షలమీద లక్ష్మిని సొంతం చేసుకోవడానికి ఎన్ని కిరాతకాలకైనా ఒడిగడతారు. వాళ్లకు పాపం పుణ్యం ఏదీ కనిపించదు.

వర్షాకాలం. నాగావళి మాంచి పరవళ్లు త్రొక్కుతూ ప్రవహిస్తోంది. లాకులు తెరిచారు కూడా. ఒడ్డుల్ని ఒరుసుకుని పీకలోతునీళ్లతో నిండుగా పారుతోంది నది.

వర్ధనరావు ఆఫీసులో పని ఎక్కువగావున్నప్పుడు అక్కడే రాత్రి నిద్రపోతూంటాడు. ముఖ్యంగా కల్యాణాల సీజన్లో రాత్రింబవళ్లు పనివుంటుంది. కోవెలలో పెళ్లిచేసుకోడానికి వచ్చిన వాళ్లు రూమ్స్ (సత్రవుల్లో) బుక్చేసుకోవడానికీ, వంటపాత్రలు అవీ అద్దె చెల్లించి తీసుకెళ్లటానికి అలా అవిరామంగా వస్తూనే వుంటారు. వాళ్లకు సదుపాయాలు సమకూర్చడం వర్ధనరావు డ్యూటీలో భాగమే ! ఒక్కొక్కసారి పెళ్లిళ్ల సీజన్ కాక పోయినా, మరీ బద్దకంగా వుంటే రాత్రి అక్కడే పడుకొని, ఉదయాన్నే నదిలో స్నానం చేసి మళ్లీ పనుల్లో పడిపోతూంటాడు.

వర్ధనరావు కుటుంబం వీరఘట్టంలో వుంది. సాధారణంగా ఎక్కువ పనులులేని కాలంలో రోజు పదిగంటలబస్సుకు వచ్చి, సాయంత్రం లాస్ట్ బస్కు వీరఘట్టం వెళ్లిపోతూంటాడు. ఒక్కోసారి లాస్ట్ బస్ తప్పిపోతే ఉండిపోతాడు.

ఇటువంటి ఇబ్బందులుంటాయనే, ఓ రెండు జతల బట్టలు, రెండు తువ్వాళ్లు, లుంగీపంచెలు, స్నానం సబ్బు, టూత్పేస్టూ, బ్రష్షూ వంటి రోజా అవసరమయ్యే సామాన్లు ఆఫీసులో తన వెంట వుంచుకుంటాడు వర్ధనరావు.

ఇక ధర్మరాజు సంగతి సరేసరి ! తోటపల్లిలోనే కుటుంబసమేతంగా కాపురం వున్నా, ఆలయానికీ ఆఫీసుకూ చేరువగా తన కోసం ఓరెండుగదుల యిల్లు కట్టించుకున్నాడు ధర్మరాజు — సకల సదుపాయాలతోనూ. అంత దగ్గరలోనే యిల్లున్నా ఎక్కువ భాగం ఈ విడిది యింట్లోనే గడుపుతూంటాడతడు.

నడి వర్షాకాలంలో ఓనాటి తెల్లవారుఝామున వర్ధనరావుతోసహా స్నానానికి బయల్దేరాడు ధర్మరాజు.

అంతకుముందు ఆలయానికి సంబంధించిన కార్యక్రమాలు ముమ్మరంగా జరుగుతూండే రోజుల్లో కూడా తెల్లవారగట్ల యిద్దరూ కలిసే స్నానానికి వెళ్లేవారు.

ప్రాతఃకాలపు దివ్యకాంతులు నదీజలాల్లో పరావర్తనంచెంది ఒడ్డుకు ప్రతిఫలిస్తున్నాయ్.

ఇద్దరూ ఏట్లోకి దిగారు.

వర్ధనరావు పంచె తడిపి గట్టున గడ్డిమీద ఆరేసి, గావంచా కట్టుకొని స్నానం కోసం నీట్లో మునిగాడు.

ధర్మరాజు బలిష్ఠమైన చేయి, అతడి మెడమీద పడింది. మళ్లీ నీటిమీదకు చూసే అవకాశం లేకపోయింది వర్ధనరావుకు.

అంతే ! వర్ధనరావు జీవితాధ్యాయం ముగిసిపోయింది. నీట్లో ముంచేయబడిన తర్వాత వర్ధనరావు మరి తేలలేదు అక్కడ. ఎక్కడ తేలాడో ఎవరికీ తెలీదు. ఈ హత్యకు ప్రత్యక్ష సాక్ష్యమైన నాగావళి మాత్రం మౌనంగా పారుతూనేవుంది.

(ఇంకా వుంది)

సమృద్ధమైన పంటలకు





అనువైన ఎరువులను సమర్థవంతంగా ఉపయోగించండి







ప్రత్తి, మిరప పంటకు విజయ్ 17-17-17 ఎంతో అనువైన ఎరువు.

సిఫార్సు వేసిన ఎరువుల మోతాదు

	ఎకరానికి కిలోలలో	
పైరు	దుక్కిలో విజయ్ 17-17-17	పైరుమీద విజయ్ యూరియా
ప్రత్తి–నీటిసాగు పంట	120	60
మిరప	140	80


సిఫార్సువేయబడిన విజయ్ 17-17-17ను దుక్కిలో 6 సెం. మీ లోతుగా వేసి అదే చాళ్ళలో ప్రత్తి విత్తనాలను 3 సెం. మీ మీదుగా వేయండి. మిరప మొక్కలను మడిలో నాటేటప్పుడు విజయ్ 17-17-17ను నేలలో 5 సెం. మీ లోతుగాను, మొక్కలకు 5 సెం. మీ ప్రక్కగాను వేయాలి.

ప్రత్తి పంటకు, పైరుమీద విజయ్ యూరియాను మూడు దఫాలుగా విత్తిన 45 రోజులకు ఒకసారి, 60 రోజులకు రెండవసారి, 75 రోజులకు మూడవసారి వేయాలి. మిరప పంటకు విజయ్ యూరియాను మొక్కలు నాటిన 30 మరియు 70వ రోజున రెండు ధపాలుగా **వేయండి.**

ఎరువులు యింకా సమర్థవంతంగా ఉపయోగింపబడటానికి ప్రతి 5 కిలోల యూరియాతో ఒక కిలో వేప పిండిని కలిపి పంట వరుసల మధ్య 5 సెం. మీ లోతుగా వేసి మట్టితో కప్పండి.

ఇంకా వివరాలకు ఈ విరునామాకు వ్రాసి పై పంటలకు సంబంధించిన పుస్తకాన్ని తెప్పించు కొనండి.

పైర్ల సరియైన పోషణకు విజయ్




ఏరియా మేనేజరు
మద్రాసు ఫర్టిలైజర్సు లిమిటెడ్
44, కాంతినగర్
హైదరాబాద్-500 028

VIJAY

HTM-MFL-2525

సహనానికి పరీక్ష

బి.జి.యస్.రావ్



స్నానం చేసి, చీరకట్టుకుని, సింగారించుకుని, ముత్యంలా వున్న పల్లవి భర్త కృష్ణమోహన్ కోసం ఎదురుచూస్తూ కూర్చుంది.

మరో అరగంట గడిచేసరికి వచ్చాడు మోహన్ కారులోంచి దిగకుండానే గట్టిగా హారన్ మోగించాడు. వరండాలోంచి భర్తను చూసిన పల్లవి త్వరత్వరగా కారు దగ్గరకు వచ్చింది వెంటనే కారు తలుపు తీసి ప్రేమతో లోనికి పిలిచాడు కృష్ణమోహన్.

"మధ్యాహ్నం వడుం నొప్పన్నావు, పల్లూ! యిప్పుడు ఎలా వుంది?" భార్యపట్ల తనకున్న అనురాగాన్నంతా కళ్ళలో చూపిస్తూ అడిగాడు మోహన్

"ఇప్పుడు బాగానే ఉందండి అయినా మీ సమక్షంలో అన్ని రోగాలు ఇట్టే మాయమవుతాయి కాని శ్రీవారికి కంపెనీ వ్యవహారాలమీద వున్న శ్రద్ధ ఈ శ్రీమతిమీద ఉండదు, అదేమిటోకాని" చిరుకోపాన్ని ప్రదర్శించింది పల్లవి.

"అదేమిటి పల్లూ, అలా నిష్ఠూరంగా మాటాడుతావు? నాకుమటుకు నీదగ్గరే ఉండి, నీతో కబురాడుకోవాలని ఉండదా! కాని కంపెనీలో బాధ్యతకల ఉద్యోగం కాబట్టి తరచూ ఆఫీసునుంచి ఆలస్యంగా రావటం, ఆదివారాలు కూడా ఆఫీసుకు వెళ్ళాల్సిరావడం తప్పటంలేదు. కాని ఒక్కటి మటుకు నిజం"

'చాలు! చాలు! మీరింకేం చెప్పక్కర్లేదు. మనంటే నాకు చాలా ఇష్టం, నువ్వు లేకపోతే నేను బతకలేను నా కసలు జీవితంలో ఏమీ అక్కర్లేదు, నీ ప్రేమానురాగాలు తప్ప. ఇవేగా ముందు మీరు చెపబోయేవి"

"మైడియర్ పల్లూ! బిలీవ్ మీ, ఐ మీన్ వాటెవర్ ఐ సే"— పల్లవి వీపు మీద ప్రేమగా తడుతూ అన్నాడు కృష్ణమోహన్.

హోటల్ సరోవర్ దగ్గర దిగారు దంపతులు. అప్పటికే రాత్రి ఎనిమిదిగంటలు దాటింది అక్కడే భోజనం చేసి లిబర్టీలో సినిమా చూసేందుకు బయలుదేరారుకారులో. ముందుగానే టిక్కెట్లు రిజర్వ్ చేసుకున్నందువల్ల, సునాయాసంగానే హాల్లోకి వెళ్ళి కూర్చున్నారు. సినిమా చూస్తున్నంతసేపు కృష్ణమోహన్ ఒకటే అల్లరి. వారు సినిమా చూసింది చాలా తక్కువ. అయితే అది ఆమెకొక మధురానుభూతి.

* * *

"తలుపు, తలుపు" అంటూ కృష్ణమోహన్ గట్టిగా తలుపు బాదడంతో మెలకువ వచ్చింది పల్లవికి.

కలల ప్రపంచంలోంచి వాస్తవిక జగత్తులోనికి వచ్చిన ఆమెకు ఏడుపువచ్చినంత పనైంది. 'అబ్బా' ఎంత మంచి కల! ఈ యువ ఇంకొంచెం సేపు ఆగి వచ్చివుంటే ఎంత బాగుండేది? ఆ కల ఇంకొంచెం సేపు సాగేది. నిజ జీవితంలో తాము పొందలేని అనుభూతిని, ఆనందాన్ని కనీసం కలలోనైనా పొందగలిగి ఉండేవాళ్ళం కదా!" అని అనుకుంది పల్లవి.

"అవును! తనకీ, మోహన్‌కి వివాహమై ఇంచుమించు రెండేళ్ళు కావస్తున్నది. పెళ్ళైన కొత్తలో రెండు, మూడు నెలలు రోజుల్లా గడిచిపోయాయి తమది చక్కటి సంసారమనీ, తాము ఒక అనురాగ గోపురాన్ని నిర్మించుకున్నామని ఇద్దరూ మురిసిపోయారు.


సహనానికి పరీక్ష

ప్రతి రోజూ సాయంకాలం సినిమాకో, షికారుకో వెళ్ళేవారు. ఇద్దరూ కలిసే భోజనం చేసేవారు. అతనికోసం ఆమె, ఆమె కోసం అతను తమ అలవాట్లను కొన్నింటిని మార్చుకున్నారు కూడాను.

కాని ఆ తర్వాత వెంకట్రామయ్యగారి వ్యాపారంలో బాగా నష్టం రావడం, ఫ్యాక్టరీలో లేబర్ ట్రబుల్ రావడం జరిగాయి. దాంతో వ్యాపారాన్ని అమ్మేసి, ఫ్యాక్టరీని మూసివేయవలసి వచ్చింది. అప్పుల వాళ్ళ బాధ పడలేక ఆస్తినంతా అమ్మేయ్యాల్సి వచ్చింది. లక్షాధికారి వెంకట్రామయ్య విధి వక్రించటంతో ఇంచుమించు భిక్షాధికారి అయ్యారు. ఆ షాక్ తట్టుకోలేక హార్ట్ ఎటాక్ వచ్చి స్వర్గస్థులయ్యారు. తండ్రి మరణం, ఆర్థిక దుస్థితి కృష్ణమోహన్‌ను బాగా కృంగదీశాయి.

కష్టాలెప్పుడూ ఒంటరిగా రావంటారు. ఎంతో ఆరోగ్యంగా వుండే వెంకట్రామయ్యగారి పెద్దల్లుడు కారు ప్రమాదంలో మరణించడంతో, అత్తవారింట సౌభాగ్యానికి నోచుకోని గాయత్రి పుట్టింటికి చేరింది. భర్త మరణించిన దుఃఖం నుంచీ ఇంకా పూర్తిగా కోలుకోకుండానే అల్లుడు పోయి, కూతురు పుట్టింటికి చేరటం అనసూయమ్మ గారిని బాగా కృంగదీసింది.

గాయత్రిది చాలా సంకుచిత స్వభావం. తాను సుఖంగా లేనప్పుడు, ఎదుటి వారు సుఖపడటం చూడలేదు. అంతా కోడలువచ్చిన వేళావిశేషం. అందుకే తండ్రికి వ్యాపారంలో నష్టాలు రావడం, ఆర్థికంగా బాగా చితికి పోవటం, తల్లికి తనకూ ఈ దుస్థితికలగటం అంటూ వాదించేది. మొదట్లో కృష్ణమోహన్ ఇటువంటి వాదనలు లెక్కచేసేవాడు కాదు. కాని అనుకోకుండా అతడు పనిచేసే కంపెనీ కూడా దివాలా తీయడం జరిగింది. అతని ఉద్యోగం పోయింది.



దాంతో గాయత్రి వాదనకు మరింత బలం వచ్చింది. అనసూయమ్మగారికి, కృష్ణమోహన్‌కూ నిజంగా ఇదంతా పల్లవి వచ్చిన వేళావిశేషమేమో! అన్న అనుమానం ఏర్పడింది.

* * *

"ఏమిటి, ఎంతసేపు తలుపు తట్టాలి? వెంటనే తలుపు తీయాలని తెలియదా నీకు?" గర్జించాడు మోహన్.

"మెలకువ రాలేదండీ. మెలకువ రాగానే తలుపు తీశానుగదా." సాధ్యమైనంత మెల్లగా సమాధానం చెప్పినా, అతనికి కోపం వచ్చింది.

"ఛీ! ఎప్పుడూ మొద్దు నిద్రే. మొగుడనేవాడు వస్తాడు. తలుపు తట్టగానే తీయాలి అన్న ధ్యాస వుంటేగా నీకు. దరిద్రపు మొహమా" అంటూ ఆమె చెంప ఛెళ్ళు మనిపించాడు.

పక్కమీదకు ఒరిగి తలగడలో తలదూర్చి నిశ్శబ్దంగా ఏడుస్తూ, అలాగే నిద్రపోయింది పల్లవి.

తెల్లవారింది.

"ఏవమ్మో, మహారాణి ఇంకా ఎంతసేపు నిద్ర. ఇక్కడ పనులన్నీ ఎవరు చేస్తారు?" అంటూ అరుపులు వినబడేసరికి ఉలిక్కిపడి లేచింది పల్లవి.

"కాఫీ" అన్న కృష్ణమోహన్ కేకతో, లేచి పరుగుపరుగున వెళ్ళి డ్యూటీలో దిగింది. కాని ఆమె మెదడులో ఎన్నో ఆలోచనలు, మనస్సులో అంతులేని ఆవేదన.

"ఏమిటి, ఎందుకిలా జరుగుతోంది? తనూ, తన భర్తా కలిసి నిర్మించుకున్న ఆ అనురాగ గోపురం ఎలా కూలిపోయింది. ఆనాటి తన మోహన్‌కూ, ఈనాటి ఈ మోహన్‌కూ ఎంత తేడా?"

పల్లవి, కృష్ణమోహన్ ఒకే కాలేజీలో చదివేవారు. ఆమె కంటే అతను రెండేళ్ళు సీనియర్. కలవారింటి బిడ్డయిన మోహన్ రోజూ కాలేజీకి కారులోనే వచ్చేవాడు. నిండైన విగ్రహంతో, ఎప్పుడు చెదరని చిరునవ్వుతో అందరినీ పలకరించేవాడు, నవ్వించేవాడు.

ఒకరోజు కాలేజీ స్టూడెంట్స్ అంతా కలిసి పిక్‌నిక్ వెళ్ళారు. ఆటపాటలలో చాలా సరదాగా, హాయిగా గడిపారు. ఆ రోజునే పల్లవికి మోహన్‌తో పరిచయమయింది. ఎందుకోగాని, అతడిని చూడగానే ఆమెకు గుండె ఝల్లుమంది. ఈమెను చూడగానే అతనికళ్ళలో ఓ వింతైన ఆనందం. "లవ్ ఎట్ ఫస్ట్ సైట్" అంటే ఇదేనేమో!

నిజం చెప్పాలంటే కృష్ణమోహన్‌కు ఆమెతో పరిచయం పెరిగాక 'ఈమె తనదైతే బాగుంటుంది' అన్న ఆలోచన వచ్చింది. అతనికి పూర్వం ఎంతోమంది గర్ల్ ఫ్రెండ్స్ ఉన్నప్పటికీ వారిలో లేని ప్రత్యేకత ఏదో అతనికి ఆమెలో కనిపించింది.


పల్లవి కూడా అంతకుముందు అతడిని కాలేజీలోఎన్నోసార్లు చూసింది.కానీ తనకంటే సీనియర్ అవటంవల్ల, మగవాళ్లతోపరిచయం లేకపోవడంవల్ల అతన్ని గుర్తించి పట్టించుకో లేదు. కాని పిక్‌నిక్‌లో కృష్ణమోహన్‌తో జరిగిన పరిచయం ప్రేమలోకి దింపింది. తరచూ సినిమాలకు, పిక్‌నిక్‌లకు వెళ్ళేవారు. ఒకనాడు హద్దులు మీరారు. ఫలితంగా పల్లవి గర్భవతి అయింది.

వెంటనే కృష్ణమోహన్ తల్లిదండ్రులతో తన పెళ్లి విషయం మాట్లాడాడు. తల్లికి అతను చెప్పింది ఎంత మాత్రం నచ్చలేదు.

ఇప్పుడు మరింత సమర్థవంతం గాను, త్వరితంగాను పనిచేయు దానికి కొత్తరూపు దిద్దుకుంది

JOHNSON®

మిక్సర్ గ్రైండర్




ఎంతో పరిశోధనచేశాక మెరుగు పర్చిన మిక్సర్ గ్రైండరును జాన్సన్ రూపొందించె. మిశ్రమంగాని విసరడంగాని, రుబ్బడంగాని, రసంతీయడంగాని ఏదైనా క్షణాలమీద ఇప్పుడు జరిగిపోతుంది.

JOHNSON® జాన్సన్-శక్తిలోను, సామర్థ్యంలోను సాటిలేనిది.


సంచలనాత్మకమైన ఈ కొత్త హంగులు చూడండి.

అనుకున్నది సరిగా జరిగేలా చేసే అద్భుతమైన బ్లేడ్లు.




బ్లెండరు పాత్రలోను, మిక్సర్ జార్‌లోను ఉండే ఈ కొత్త బ్లేడ్లు సమర్థయంతో తిరగడంకోసం కిందకు మీదకు కదులుతూ ఉండడంకోసం ప్రత్యేకంగా రూపొందించబడినవి. అందువల్లవేసిన ఏ పదార్థంకూడా యథాతథంగా అందులో ఉండిపోదు.

చల్లదనం చేకూర్చడానికి పై భాగంలో ఖాళీ



వేడెక్కినగాని బరువు తక్కువ గనుక ఉవందడానికివచ్చేస్తుంది. ఆ గాలి బయటకు పోయేందుకు పై భాగంలో ఒక ఖాళీని ఈ కొత్త జాన్సన్ మిక్సర్ గ్రైండరు మాత్రమే ఏర్పాటు చేసింది. మోటారు చల్లబడి ఏకధాటిగా 45 నిమిషాలు పనిచేస్తుంది. మోటారు కాలిపోయే ప్రమాదంవుండదుకూడా.

సునాయాసంగా తిరగడంకోసం మెరుగుపర్చిన బ్లెండర్ పాత్ర




ఈ కొత్తపాత్ర, బ్లేడుల కదలికను సక్రమంచేసే విధంగా వొంపులు కలిగివుంది. అందువల్ల ద్రవ పదార్థాలు ఒకరకంగా కలగాపులగం అవుతాయి. అంతేకాదు, ఈ పాత్రకు ఎంత ప్రమాణంవుందో అంతే ఉందుకొంటుంది. సులభంగా చేతిలో పట్టుకోడానికి.

అనువైన మెటల్ జార్ హ్యాండిల్

మెటల్ జార్ మీదవుండే హ్యాండిల్‌ను సునాయాసంగా పట్టుకోవచ్చు.

ఎక్కువ పరిశుభ్రతకు రెండుజార్లు.

ఎక్కువ భద్రతకు రెండు బ్లేడ్లు



ప్రతి జాన్సన్ మిక్సరు గ్రైండరుకు రెండు జారులువుంటాయి. విసురుకోవాల్సినప్పుడు మెటల్ జార్ ద్రవపదార్థాల కోసం ప్లాస్టిక్ పాత్ర. పాలతో చేసుకునే పదార్థాలకు మసాలా వాసనరాదు రెండు రకాల బ్లేడ్లు అమర్చినందున ఏ పనికి ఆ బ్లేడు అమర్చుకునేపనివుండదు వదులుగా వుండే బ్లేడు పైకి ఎగిరిపోయే భయంలేదు.

పేరు ప్రఖ్యాతులుగాంచిన జాన్సన్ మిక్సర్ గ్రైండరులో అన్ని ప్రథమ శ్రేణి గుణగణాలువున్నాయి.

- శుభ్రంచేసుకోడానికి ఏ భాగాన్నికా భాగాన్ని సులభంగా వేరు చేయవచ్చును.
- వేగంలో హెచ్చుతగ్గులకు మార్చుకోడానికి ప్రత్యేక ఇంచర్‌స్విచ్
- ఒక ఏడాది గ్యారంటి అమ్మకం తర్వాత నమ్మకమైన సర్వీసు.

ఆకర్షణీయమైన కొత్త పెట్టె

Parade/BE/812

ది
న
ఆంధ్రపత్రికలో
త్రి
కలో

* నారీ దృక్పథం
* డాక్టరు కబుర్లు
* గ్రంథ సమీక్షలు
* రామాయణం
* శ్రీకృష్ణ భాగవతం

చదవండి!

సహనానికి పరీక్ష

"నాయనా, నీమీద మేమెన్నో ఆశలు పెట్టుకున్నాం. నువ్వో గొప్పింటి పిల్లని చేసుకుని, కట్నకానుకలు తేవాలని, ఆ పిల్ల మనింట్లో ధనలక్ష్మిలా కళకళలాడుతూ తిరగాలని ఎన్నో కలలు కన్నాను. నా ఆశ నిరాశచేస్తావా బాబూ?" అంది అనసూయమ్మ.

వెంకటరామయ్యగారు కల్పించుకున్నారు. "వాడు ఆ అమ్మాయిని అంతగా ఇష్టపడుతున్నప్పుడు, మనం వద్దనకూడదు" అంటూ సర్దిచెప్పారు.

"అదికాదండీ. వీడేకదా మనకున్న కొడుకు. ఇంట్లో జరగబోయే మొదటి శుభకార్యమూ ఇదే. ముద్దూ — ముచ్చట్లు అన్నీ సమంగా జరగకపోతే ఎట్లా?"

"అవునా తమ్ముడూ, నీ పెళ్ళికి ఆడపడుచు లాంఛనాలు బాగా లాగుదామని నేననుకుంటుంటే, నీవు లవ్ మారేజ్ చేసుకోవటం ఏం బాగోలేదు" తల్లిని సపోర్టు చేసింది గాయత్రి.

"నీకు ఆ లాంఛనాలు వేసిస్తాన్లే. సరేనా. అమ్మా, అక్కయ్యా, అందరూ వినండి. నేను పల్లవిని పెళ్ళి చేసుకోవటం ఖాయం. ఇంక మీరేమీ అడ్డుచెప్పకండి. నాన్నగారి చలువవల్ల

మనం తిని, నలుగురికి పెట్టగల స్తోమత మనకుంది. అలాంటప్పుడు మళ్ళీ కట్నాలు కానుకలు ఎందుకు'' అంటూ అనేవాడు కృష్ణమోహన్.

మరో వారం రోజుల్లోనే పల్లవిని రిజిస్టర్ మారేజి చేసుకుని ఇంటికి తీసుకు వచ్చాడు కృష్ణమోహన్.

వెంకట్రామయ్యగారు కొడుకునూ, కోడల్ని మనస్ఫూర్తిగా ఆహ్వానించి, ఆదరించి ఆశీర్వదించారు. తల్లి అనసూయమ్మకు కోపంగా వున్నా ఆశీర్వదించక తప్పలేదు.

కానీ రోజులు గడిచేకొద్దీ పల్లవి ప్రవర్తన, అణకువ ఆమె మనస్సును మర్చివేశాయి. కానీ ఎక్కడో ఏదో వంకతో పుట్టింట్లో నెలల తరబడి ఉండిపోయే గాయత్రి మాత్రం చాలా ముభావంగా ఉండేది పల్లవితో.

వెంకట్రామయ్యగారి అనుమతితో నూతన దంపతులు ఉత్తర భారతంలో హనీమూన్ చేసుకుని, నెల రోజులపాటు శ్రీనగర్, ఢిల్లీ, ఆగ్రా, మధుర, లక్నో, జైపూర్ మొదలైనవన్నీ తిరిగి వచ్చారు. ఆ రోజులు క్షణాల్లాగా గడిచిపోయాయి వారికి.

''ఏమండీ! మన బుల్లి బాబు విలా వుంటాడంటారు. ఎందుకో వాడచ్చు మీలాగే ఉంటాడని నా కనిపిస్తోంది.''


''నోనో. ఐవాంట్ బుల్లి పాప.''


''వద్దు నాకు బాబే కావాలి'' అని పల్లవి దెబ్బలాడేది. ఇద్దరూ హాయిగా నవ్వుకునేవారు.

హనీమూన్ నుంచీ తిరిగి రాగానే కృష్ణమోహన్ డ్యూటీలో జాయినైపోయాడు.

*   *   *

వంటింట్లో కుంపటితో సతమతమౌతున్న పల్లవికి బాబు ఏడుపు వినిపించింది.





సహనానికి పరీక్ష

రెండు సంవత్సరాల ఆ బాబుని తాను ఎన్నికష్టాల్లో వున్నా అపురూపంగా చూసుకుంటున్నది ఆమె, తన కున్నంతలోనే ఆ బాబు ఏడుపు వినబడగానే పరిగెత్తుకుంటూ వచ్చింది ఇవతలకు

"ఛీ! వెధవ మొహమూ, నువ్వూనూ ఎదురుగుండా ఆ గాజు గ్లాసు కనబడలేదా? కళ్ళు లేవా?" గట్టిగా కేకలు వేస్తూ గాయత్రి వాడి వీపుమీదరెండు అంటించింది దాంతో వాడి ఏడుపుతారాస్థాయి నందుకుంది.

పల్లవి ఆ దృశ్యాన్ని చూడలేకపోయింది. వెంటనే ఒదినగార్ని నాలుగు దులిపేసింది.

"అదేమిటి వదినా! ఆ పసివాడిని అలా చావబాదడానికి నీకు చేతులెలా వచ్చాయి? నువ్వుమటుకు చిన్నప్పుడు ఏమీ విరగకొట్టలేదా? అయినా ఆ గ్లాసు కింద ఎవరు పెట్టమన్నారు. అలా నేలమీద గాజు గ్లాసును వుంచినవాళ్ళని అనాలి" అంటూ.

తన మాటలకు ఎదురుచెప్పడం ఎరుగని గాయత్రి, పల్లవి అలా ధైర్యంగా మాట్లాడటం సహించలేక పోయింది తారాజువ్వలా పైకి లేచింది. ఆమె అరుపులు విన్న కృష్ణమోహన్, అనసూయమ్మ అక్కడకు వచ్చారు. జరిగినదాన్ని గోరంతలు కొండంతలు చేసి చెప్పింది గాయత్రి. అత్తగారు కూడా పల్లవి మీద విరుచుకుపడింది. తనని మిగిలినవారు ఎంత నిరాదరిస్తున్నా, ఇటువంటి సమయాలలో స్త్రీ గోరంతసానుభూతిని భర్తనుంచీ ఆశించడం సహజం.

"ఆ వెధవకి బుద్ధిలేకపోతే, నీ కన్నా ఉండద్దూ. వాడూ నీలాగే నష్టజాతకుడు. ఇవాళ ఇది, రేపు మరొకటి. ఛీ! ఛీ! వెధవ కొంపలో శాంతిలేదు" అంటూ చీదరించుకున్నాడు మోహన్

పల్లవికి తన గుండెను ఎవరో శూలాలతో పొడిచినట్లనిపించింది. పెళ్ళయ్యాక తను ఎన్నో అవమానాలు సహించింది. ఎన్నో కష్టాలు ఎదుర్కొంది కాని తను వంశాంకురాన్ని అంతా ఆదరిస్తారనుకుంది తనకలలన్నీ కల్లలుగానే మిగిలిపోయాయి. ఇక తనని తాను కంట్రోల్ చేసుకోడం సాధ్యం కాలేదుఆమెకు.

"ఏమండీ! ఇప్పుడు బాబేంచేశాడని, ఆవిడ వాడ్ని అలా కొట్టింది. అయినా నా బాబును కొట్టే హక్కు ఎవరిచ్చారు ఆవిడకు? ఇంట్లో ఏంజరిగినా అంతానేనువచ్చిన వేళావిశేషమేనని నన్ను దుమ్మెత్తిపోశారు మీరంతా కలిసి నన్ను చిత్రవధ చేశారు, మానసికంగా - శారీరకంగా. అన్ని నేను ఓర్పుతో భరించాను కాని అన్యం పుణ్యం ఎరుగని నా బాబుని మీ అక్కయ్య చావబాదడం నేనుసహించలేను ఈపరిస్థితుల్లో నేను మీతో సంసారం చేయలేను నేను వెళ్ళిపోతున్నాను. నాకున్న డిగ్రీతో నా బాబును పోషించుకుంటాను" అంటూ ఆమె కట్టుబట్టలతో బాబు నెత్తుకుని ఆ యింటినుంచీ ధైర్యంగా బయటకు వెళ్ళిపోయింది.

ఆమె నిర్ణయం విని నివ్వెరపడుతూ, ఆమెను కనుచూపు మేరదాకా చూడటం వారి వంతైంది.



జీవం
ఉట్టిపడేలాగ
మురియండి
Liril
THE FRESHNESS SOAP
Liril
అపూర్వమైనది లిరిల్. పచ్చని తరంగరేఖలు. నిమ్మకాయల్లోని తాజాదనపు ఉత్సాహంతో. చురుకైన, పులకరింపజేసే లిరిల్ మిమ్మల్ని నవనారిగా రూపొందిస్తుంది.
లిరిల్
తాజాదనపు సబ్బు నిమ్మకాయల తాజాదనపు ఉత్సాహంతో
హిందూస్తాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

నయవంచకుడు !

ఢిల్లీలో వో బ్యాంకులో అధికారిగా పని చేస్తున్న ప్రతాప్ అనే ఆయన శలవులకు అత్తారింటికి వెళ్ళి, శలవులన్నీ అయ్యాక భార్యాపిల్లల సమేతంగా మద్రాసు నుంచి బయలుదేరాడట. రైలులో వారికి 26 ఏళ్ళ రాజేష్ అనే అతనితో స్నేహం అయిందట. రాజేష్ దాదాపు అరడజను భాషలు మాట్లాడుతాడట. ప్రయాణంలో అతనితో బాగా స్నేహం కలిసిందట. దాంతో అతనుఢిల్లీలో రైలు దిగాక వారితో వాళ్ళింటికి వెళ్ళాడట. ఆ రాత్రి అక్కడే వున్నాడట. అంతేగాక ఆ రోజు మే 14 వ తేదీనుంచి జూన్ 4 వ తేదీ వరకూ వాళ్ళ ఇంట్లోనే వున్నాడట. జూన్ నాలుగో తేదీ అంతా కలిసి సెకండు షో సినిమాకి వెళ్ళాలని బయల్దేరారట. ఇల్లు తాళం వేసి వచ్చిన ప్రతాపుకు బయట వుండవల్సిన టాక్సీ లేదట. పెళ్ళాం పిల్లలు, స్నేహితుడూకూడా లేడట. లబ్బున మొత్తుకుంటూ ఆయన పోలీసురిపోర్టిచ్చాడట.

ఆధునికత ప్రభావం !

ఈ నూతన జీవితాలలో అధునాతన వసతుల లోను, అధునాతన మద్యాలలోనూ మునిగి తేలే మనిషికి సత్తా తగ్గిపోతోంది పొమ్మన్నారట ఫ్లారిడా విశ్వవిద్యాలయానికి చెందిన రాల్ఫ్ ధగర్టి అనే వో వైజ్ఞానికుడు. మద్యం త్రాగడం వల్ల పురుషుని వీర్యంలో శక్తి నశిస్తోందన్నారటాయన. అంతేగాక పోప్ పరుపుల మీద పొర్లడం వల్ల నపుంసకత్వం వచ్చే ప్రమాదం కూడా వున్నదన్నారటాయన. పోమ్ పరుపుల వంటి పరుపులు తయారీలో వుపయోగించే "ఫైరల్ ఎఫ్ ఆర్ 2" చాలా హానికరమైనదన్నారటాయన. అంతే గాక గట్టిగా నొక్కి పట్టే రబ్బరు లాగూలు కూడా నపుంసత్వాన్ని పోగొట్టేవే నన్నారటాయన.



మోహానికి దారితీసిన కాలక్షేపం !

భొంబాయికి చెందిన అంతేరి అనే ప్రాంతంలో వుంటున్న జమ్మి కెగునా అనే ఆయన వో బ్యాంకులో అధికారిగా పని చేస్తున్నాడట. ఆయన భార్య 28 ఏళ్ల నర్గిస్ తన కొడుకు కూతుళ్ల నిద్దర్నీ రోజూ స్కూల్లో దిగబెట్టడానికి వెళ్లే దారిలో వో కారు వర్క్‌షాపు వున్నదట. అందులో పని చేస్తున్న 22 ఏళ్ళ అమర్ అనే అతను ఆ పిల్లలు వెళ్లేటపుడు వచ్చేటపుడు చాక్లెట్లు అవీ కొనియిస్తూండేవాడట. ఒక నాడు అతని వర్క్‌షాపులో వో హిందీ సినిమా హేమమాలినీ షూటింగుజరుగుతోందట. పోలీసు బందోబస్తు వల్ల లోపలకు వెళ్ల వీల్లేక నర్గిస్ అమర్‌ను అడిగిందట. అతని సహాయంతో షూటింగు చూసిందట. ఆ నాటి నుంచీ అతను నర్గిస్ యింటికి టెలివిజన్ చూడడానికి, కాలక్షేపానికి వెళ్తూ వుండేవాడట. తత్ఫలితంగా వారిద్దరికి ప్రేమ జనించిందట. తత్ఫలితంగా మార్చి 11 వ తేదీన యిద్దరూ మటుమాయమై పోయారట. నర్గీస్ కొడుకు పుట్టిన రోజు మే నెల 10 వ తేదీన అట. ఆ నాడు ఆమె వద్దనుంచి పోస్టులో శుభాశీస్సులు వచ్చాయట. కవరు మద్రాసు వేపేరి అనే చోటు నుంచి పోస్టు చేయబడ్డదట. పోలీసులు నర్గీస్ కోసం, అమర్ కోసం వెతుకుతున్నారట.


తమ్ముడు తెచ్చిన తంటా !

భద్రావతికి చెందిన గుడ్డద నెరతికెరి అనే గ్రామవాసి 40 ఏళ్ల పద్మ అనే ఆమె పదిహేనేళ్ల క్రితం ఆంధ్రప్రదేశ్‌నుంచి వచ్చి ఆ వూరిలో స్థిరపడ్డదట. కర్నాటక మంత్రి ఇబ్రహిం సోదరుడు ఖాదర్ ఆ వూరిలో అన్ని విషయాలలో ఘనుడట. అతను బసప్ప అనే ఆయన కూతురు మీద కన్నేసి ఆమెను తెచ్చి తనకు వప్పజెప్పమని పద్మను బలవంతంచేశాడట. దానికామె ఒప్పుకోక పోయేసరికి, అయితే నీ పెద్ద కూతురు గీత (16 ఏళ్ళు) ను తెచ్చి అప్పగించు అని చావబాదాడుట. ఆమె మరింత మొండికేసేసరికి అతను ఆమెను చితకబాది కత్తితో మెడ మీద అక్కడక్కడా గాట్లుపెట్టి చెప్పినట్లు చెయ్యి పోతే చచ్చి వూరుకుంటావని బెదిరించాడట. దాంతో ఆమె తన కూతుర్ని ఒప్పగించడానికి ఒప్పుకొని బయటపడి తిమ్మారెడ్డి అనే ఆయనింటికి వెళ్లి జరిగినదంతా చెప్పి రక్షించమని వేడుకున్నదట. ఆమె కూతురుకు తన యింట్లో రక్షణ యిచ్చి ఆమెను భద్రావతి పోలీసు స్టేషనుకు వెళ్లి పోలీసురిపోర్టివ్వమని చెప్పాడట.

ఆమె అలా రిపోర్టిచ్చినందువల్ల తనకూ తన అన్నగారైన మంత్రిగారికి అవమానమని ఖాదరు ఆమెను షిమోగాకు బలాత్కారంగా తీసుకు పోయి అక్కడ కొన్ని కాగితాలమీద సంతకాలు తీసుకుని, కోర్టులో తిమ్మారెడ్డి మీద చెప్పాలనీ, ఆయన తనను బెదిరించి వో అయిదు వందలు లంచమూ యిచ్చి ఖాదరు పరువు తీసేలా రిపోర్టు యిప్పించాడని చెప్పాలనీ పాఠం నేర్పాడట. కోర్టులో అదే ప్రకారంగా చెప్పాక ఆమెను బెంగుళూరు తీసుకు పోయి మంత్రిగారి పాదాల మీద పడేశారట. నానా చిత్ర, విచిత్ర హింసలకూ గురి అయిన పద్మ యీ నాడు మనో నిశ్చలత కోల్పోయి దాదాపు పిచ్చిదై పోయింది. ఈ విషయంలో సహాయాలు చేసిన షిమోగా పోలీసు సూపరింటెండెంటును సస్పెండు చేసిందట ప్రభుత్వం. మంత్రిగారు రాజీనామా చేశారుట. కర్నాటక మంత్రివర్గం యీ సందర్భంగా కిచకిచలాడుతోందట. కిచకిచలాడుటన నేమి ?

మొసలి పిల్లని ముద్దుచేస్తే...!

పారిస్‌కు చెందిన వో ప్రసిద్ధ గాయకుడు ఫ్రాన్సిస్‌కు వో వింతఅలవాటు ఉందట. ఇంట్లో పాములను, తొండలను, బల్లులను, మొసళ్లను ఆయన పెంచుతాడట. జిన్నీ అనే వో మొసలి పిల్ల ఎప్పుడూ ఆయన భుజం మీద కూర్చుని గారాం చేస్తూ వుంటుందట. ఆయనఇంట్లో ఉన్నంత సేపూ ఆ జిన్నీ ఆయన భుజానికి వేళ్లాడుతూ, తిరుగాడుతూ వుంటుందట. ఒకరోజు బాగా ఆకలేసిన జిన్నీ ఆ ఫ్రాన్సిస్ కుడి చెవిని కరకరానమిలి తినేసిందట. *



కూలీల పొట్టలుకొట్టే మరమనుషులు!

జపాను పరిశ్రమలలో కార్మికులకు బదులు మరమనుషులను ప్రవేశపెట్టడంతో గొప్ప మార్పు వస్తున్నది. ఈ మరమనుషులు పెయింటింగ్, వెల్డింగ్ పనులను, యింకా కార్మికులు చేసే యితర పనులను చేయగలవు. మైక్రో కంప్యూటర్ టెక్నాలజీ అభివృద్ధి చెందడంతో, యీ మరమనుషులు క్లిష్టతరమైన పనులను చేయడం సాధ్యమైంది. దీని ఫలితంగా పరిశ్రమలలో ఎక్కువగా మరమనుషులను ఉపయోగిస్తున్నారు. వీటి వలన తొలగింపబడిన కార్మికులకు మరల శిక్షణ నిస్తున్నారు. రెండు లేక మూడు సంవత్సరాల క్రితం వరకూ మరమనుషులను తేలికపాటి పనులకు మాత్రమే వుపయోగించే వారు ఆ తరువాత మరింత తెలివితేటలుగల మరమనుషులు 'స్టీల్ కాలర్' వర్కర్ల సముదాయంలోకి ప్రవేశిస్తున్నారు. ఇది మైక్రో కంప్యూటరు మెదడు, సెన్సర్లు కలిగి వున్నాయి మిట్సుబిషి ఎలక్ట్రిక్ కార్పొరేషను వారు ఇటీవల మొదటిసారిగా ఆర్క్-వెల్డింగ్ పని చేయగల మరమనుషులను ప్రవేశపెడుతున్నట్లు ప్రకటించారు. ఈ మరమనిషి వెల్డింగ్ పనిలో విద్యుత్ కరెంటు, వోల్టేజి, వేగములను సర్దుబాటు చేసుకోగలదు. కొమట్సు లిమిటెడ్, నిప్పన్ కంపెనీలవారు సముద్రంలో 300 నుండి 600 మీ. లోతున గొట్టములను అమర్చగల మరమనుషులను అభివృద్ధి చేస్తున్నారు.

నర్సింగ్ హోం

(11వ పేజీ తరువాయి)

కైమ్ములేదనీ, గుణ్ణో పెళ్లి చేసేస్తే చాలనీ కూర్చున్నాడు.

అతన్ని నోరు తెరవకుండా చేసి, సుగుణను అతనికి భార్యగా చేసి మేనమామ వెళ్ళి పోయేడు.

రాధాకృష్ణకు పెళ్ళయిన మర్నాడునించీ, తండ్రి 'మీ యిద్దరినీ నేను పోషలేను. మీ తోవ మీరు చూసుకోవాలి' అంటూ మొదలు పెట్టేడు.

ఆరోజు జీవితంలో పెద్దతరహా సంపాదన గురించి సీరియస్‌గా నిర్ణయం తీసుకున్నాడు రాధాకృష్ణ.

వొక మూడొందలు ఖర్చుచేసి ఆర్.ఎం.పి డిగ్రీ తీసుకుని తనుఉన్న వీధిలోనే వొక మంచిరోజు ప్రాక్టీసు మొదలు పెట్టేడు. చిన్నప్పటి నుంచీ అక్కడే పుట్టి, అక్కడే పెరగడంవల్ల, ఎవ్వరికీ అతను ఫెయిల్ అయినట్టు చెప కపోవడం వల్ల అతనుబోర్డు కట్టగానే అందరూ అతన్ని డాక్టరే అను కున్నారు. వోపినింగ్ సెర్మనీ- రాధాకృష్ణ పుట్టక మునుపు మునిసిపల్ కౌన్సిలర్‌గా ఉండి, తర్వాత కౌన్సిలర్‌షిప్‌లో గెలవలేక, అప్పటినించీ బస్తీ పెద్దగా ఉంటూన్నతను చేసేడు. ఆ వీధిలో ఎవరు ఏం తెరిచినా, అతను వొక చిన్న ఉపన్యాసం యివ్వటం మామూలు. అతన్ని అందరూ ధర్మ పిండం అంటూ పిలుస్తారు.

ఆ ఎక్స్ కౌన్సిలర్ 'రాధాకృష్ణ తమ ముందు నిక్కరు వేసుకుని తిరిగినకుర్రాడనీ, యిప్పుడు డాక్టరు అయ్యేడంటే తనకు చాలా ఆనందంగా ఉందనీ, తనకు ఆ కుర్రాడంటే చాలా అభిమానం అనీ, ఆ కుర్రాడికి తనంటే గౌరవం అనీ- తను ఎప్పుడో అనుకున్నాడనీ యీ కుర్రాడు పెద్దవాడయి యీ వీధికి సేవ చేస్తాడనీ' అంటూ లెక్చరిచ్చేడు.

రాధాకృష్ణకు ఆ ఎక్స్ కౌన్సిలర్ గురించి బాగా తెలుసు అతన్ని ఉపయోగించుకోవలసినంత ఉపయోగించుకోవాలని కూడా అనుకున్నాడు.

ఆ ఎక్స్‌కౌన్సిలర్ రోజూ ప్రొద్దున్నే వీధిలో ఉన్న లైబ్రరీ ముందు కూర్చుని వచ్చివెళ్ళే వాళ్లను పలకరిస్తూండేవాడు. పలకరించి 'ఏంటి అలా బలహీనంగా కనిపిస్తున్నావ్! ఏమైనా జబ్బు చేసిందేంటి?' అనేవాడు.

'లేదే' అని పలకరించినవాడు అంటే, 'జబ్బు లేకుండానే ఎండిపోతున్నావన్నమాట! అంటే నీకు తెలియకుండా నీలో జబ్బుపెరుగుతూంది. రా! డాక్టరు దగ్గరకి వేసు తీసికెళ్లి పరీక్ష చేయిస్తాను' అంటూ విడుటివాడు ఏం లేదన్నా అతన్ని బలవంతంగా రాధాకృష్ణ దగ్గరకు తీసుకెళ్ళి పరీక్ష చేయించేవాడు. రాధాకృష్ణ మాటలు చెప్పి మనుషుల్ని నమ్మించడంలో మహా ఘనుడు. జబ్బు లేని వాడికి కూడా జబ్బు ఉన్నట్టు నమ్మించగలడు. అతను పేషంట్లను 'ఏమండీ' అంటూ అనడు. అన్నా అనో తమ్ముడూ అనో, నాయనా అనో, అక్కా, చెల్లీ, అమ్మా అని పిలిచి తను డాక్టరు అయినా యింకా వాళ్ళవాడే అనేటట్టు మాట్లాడగలడు.

ఎక్స్ కౌన్సిలర్ లైబ్రరీ ముందు వొక గంట గడిపిన తరువాత రాధాకృష్ణ డిస్పెన్సరీలోకి వొచ్చి కూర్చుంటాడు. అప్పుడు డాక్టరు పని, అతనికి టీ తెప్పించి, వొక అరపాకెట్టు సిజర్ సిగరెట్లు కొని యివ్వడం. అతను టీ త్రాగి, సిగరెట్ వెలిగించి 'డాక్టరుగారూ! జరదా పాన్ మర్చిపోయేరే!' అంటాడు.

యీ మూడింటిలో ఏది తక్కువయినా మొహమాటంలేకుండా అడిగేస్తాడు. పాన్ వేసుకుని, మిగిలిన సిగరెట్‌పాకెట్ జేబులో వేసుకొని యింటి రోడ్డు పడతాడు.

రాధాకృష్ణ ఖాళీసమయాల్లో థెరపెటిక్ ఇండెక్సులు చదివి- ఏ జబ్బుకు ఏ మందు వాడాలో తెలుసుకుంటున్నాడు. "వొక మూడు నెలలు ప్రాక్టీసు చేసింతరువాత అతనికి అనిపించింది- యీ ప్రాక్టీసు చేసేందుకు అసలు ఎంబి. బీయస్. అక్కరలేదనీ! వొక నెలరోజులు ఎవరిదగ్గరయినా ట్రైనింగ్ అయితే జలుబు, దగ్గూ, జ్వరాలకు మందులు ఎవరైనా వాడేయొచ్చు. యీ ప్రాక్టీసు చేసేందుకు గవర్నమెంటు యింత హంగామా ఎందుకు చేస్తుంది? అయిదేళ్ళ కోర్సూ, పది సబ్జక్టులు, అందులో పరీక్షలూ, ఫెయిళ్ళూ -యివన్నీ నాన్‌సెన్స్. స్టూడెంట్ల జీవితాలతో ఆడుకుంటూ వాళ్లను ఫూల్ చేయడమే గవర్నమెంటుపనా?"

అతను ఆలోచించినా, ఆలోచించకపోయినా కాలం గడిచిపోతూంది.

అతని ప్రాక్టీసు పెరుగుతూంది.

అష్టకష్టాలూ పడీ, సెకండ్‌యియర్ ఆరో చాన్సులో పాస్ అయి మూడో సంవత్సరానికి వచ్చేసేడు.

అంటే అతను హాస్పిటల్‌లో కనిపించొచ్చన్నమాట. కొంతమంది వాడు డాక్టరు కాడు. డాక్టరయితే ఆసుపత్రిలో కనిపించడా అన్నవాళ్ళు కూడా తన్ను ఆసుపత్రిలో చూస్తే... యీ పాస్‌ని ఆయుధంగా ఉపయోగించుకోవాలి అన్న ఆలోచనలో మునిగి ఉన్నాడు.

*　　*　　*

డాక్టర్ రాజా విశ్వం నర్సింగ్‌హోంలో డిస్పెన్సరీ తెరచి అప్పుడే నెల దాటింది. మొదటి రెండు రోజులూ కాస్త ఉత్సాహంగా గడిచింది కాని తర్వాత బోర్ అనిపించ సాగింది. రోజూ రాను నలభై, పోను నలభై మొత్తం ఎనభై మైళ్ళు బస్సులో ప్రయాణం చేయాలంటే చాలా అలసట అనిపించింది. తను యిలా రోజూ వచ్చిపోయేబదులు, యిక్కడే వొక చిన్న అద్దెయిల్లు తీసుకుని ఉంటే బస్సుచార్జీల డబ్బులు యింటి అద్దెకు సరిపోతుంది. కాని ప్రయాస మటుకు తప్పుతుంది.

డాక్టర్ విశ్వం తనకు రోజుకి వొకనాలుగో అయిదో కేసులు పంపిస్తున్నాడు. క్రొత్తలో రోజుకి నలభైయో యాభయ్యో మంచి ప్రాక్టీసే! తను వొచ్చిన మూడో రోజు వొకతన్ని పంపించేడు. అతనికి ఏ బాధాలేదు. తను 'ఏంబాధండీ ?' అని ప్రశ్నిస్తే, అతను 'నాకేంలేదండీ! విశ్వంగారు మీతో చెక్ చేయించుకోమన్నారు అందుకే వచ్చేను' అన్నాడు.

తను అతన్ని పరీక్షించి 'మీ ఆరోగ్యం బాగుందండీ' అన్నాడు. అతను స్టూలుమీద నించి లేస్తూ ''మీ ఫీజెంత ?'అని అడిగాడు. 'ఫీజు వొద్దు' అందాం అనుకుని, తను ఫీజు తీసుకోకపోతే విశ్వంగారు వొప్పుకుంటారు. తను పరీక్షచేసిన వ్యక్తికి అతని మీద గౌరవం కూడా ఉండదు అనుకుని 'పది' అన్నాడు.

'నాకు పది యివ్వటం అలవాటు లేదండీ, ఇరవై ఉంచండి' అంటూ రెండు పదులు తీసిచ్చి వెళ్ళిపోయేడు.

మధ్యాన్నం తను విశ్వాన్ని కలిసినపుడు 'సార్ మీరు నాకు ప్రాక్టీసులేదు అని జనాన్ని అలా బలవంతంగా పంపించడం— నా గురించి మీరు యింత శ్రమ తీసుకోవడం నాకు బాగనిపించదుసార్, ఇకనించి...'

'అర్థం అయిందోయ్ డాక్టర్! ఇకనించి అలాజరగదు' అని 'మీరు మా యింటికి యీరోజు భోజనానికి రావాలి' అన్నాడు.

'వొద్దు సార్'

'వొచ్చితీరాల్సిందే! ఇవాళ మా యింట్లో ఎవరూ లేరుకూడా! శుభ్రంగా మనిద్దరం — మనకు యిష్టం వొచ్చినవి తినొచ్చు.'

ఇంట్లో ఎవరూ లేరు అనేసరికి జంకు తగ్గింది. 'సరేసార్' అన్నాడు.

'పద' అంటూ కారు వెనక సీటులో కూర్చొని 'యింటికి పోనియ్య' అన్నాడు డ్రైవర్‌తో రాజా ఎక్కగానే.

విశ్వం యిల్లు చాలా అధునాతనంగా ఉంది. ఆ యింట్లో అన్నిటికంటే రాజాకు ఎక్కువగా నచ్చింది డ్రాయింగ్‌రూం. అది చాలా పెద్ద గది. అందులో సోఫాసెట్ తప్పితే మరేం లేవు.

రాజా సోఫాలో కూర్చున్న తర్వాత 'యీ కాలంలో యిల్లు సర్దడం గురించి భావన మారిపోయిందోయ్! ఇదివరకులయితే ఎన్ని డెకరేటివ్ పీసులు ఉంటే యిల్లు అంత మోడ్రన్ అనేవాళ్ళు. ఇప్పుడో ఎన్నిలేకపోతే అంత మాడ్రన్. ఈ సిద్ధాంతం మన ఇండియా దాకా యింకా రాలేదు. ఇది వొచ్చేటప్పటికి— యింకో పది సంవత్సరాలు పడుతుంది' అని తన డ్రాయింగ్ రూంను చూపిస్తూ, 'చూడు యిది యింత పెద్ద హాలా! వొక్క ఫోటో అయినా గోడకు ఉందా? గోడలన్నీ శుభ్రంగా ఏమీలేకుండా ఉండడంలో వొక హుందాతనం రాలేదూ యీ గదికి' అని 'రాజా! నీకు ఏఏ వంటకాలు యిష్టం' అన్నాడు.

'ఏదైనా సరే సార్' అన్నాడు రాజా.

'అలా మొహమాట పడకోయ్, నీకు ఏం కావాలో చెప్పు' అని 'పోనీ నీ బదులు నేనే ఆర్డరు చేస్తాను. గోంగూర పచ్చడీ, ముద్దవంకాయ మెంతికూరా, సాంబారూ, దోసకాయ పప్పూ' అని 'నువ్వు యీ మాగజైన్స్ తిరగేస్తూండు, నేను వొక అరగంటలో వంట వొండేసి వస్తా' అంటూ బూటు విప్పుకున్నాడు.

'సార్ మీరా! మీ వొంటవాడు...'

'వాడు ఫామిలీతో వెళాడోయ్. నేను వొక్కణ్ణే ఉన్నప్పుడు నాకు వంటవాడు అవసరం అసలు కలగనే కలగదు.'

'ఈ టైములో వొంట ఎందుకు సార్? నాకు ఆకలి లేదు. మీకేమైనా కావాలంటే అలా హోటలుకెళ్ళి...'

'వాళ్ళు రుచిగా ఎలా తయారుచేయగలరు' అని లోనికి పోబోయేడు.

'నేను కూడా వస్తాను సార్ మీకు సహాయం చేయడానికి.'

'ఈ చిన్న వొంటకు యిద్దరు ఎందుకు' అతను రాజా పిలుస్తున్నా లక్ష్యపెట్టకుండా వెళ్ళిపోయేడు. ఇంట్లో యిద్దరు వొకన్ను తప్ప యిల్లంతా ఖాళీగా ఉంది.

పది నిముషాల తర్వాత వొంటింట్లోంచి ఘుమఘుమలాడుతూ సాంబార్ వాసన వచ్చింది. రాజాకు నోటిలో నీరు వచ్చింది. అతనికి అప్పుడే వెళ్ళి తినాలని అనిపించింది



నర్సింగ్ హోం

డాక్టరు విశ్వం వంటింట్లోంచే వాసన వొచ్చేంత ఘుమఘుమలాడిస్తూ వొంట చేయగలడా ! ఇతనికి యింత గొప్పగా వొంట ఎలా అబ్బిందో !

ఆలోచనలో ఉండగానే 'రాజా గారూ' అంటూ పిలుపొచ్చింది.

తను లోనికి వెళ్ళేడు పెద్ద డయినింగ్ టేబులు మధ్య మూత పెట్టిన కట్ లెరీలో వంటకాలు. 'రండీ' అంటూ కుర్చీ జరిపేడు విశ్వం. రాజావచ్చి కూర్చున్నాడు. విశ్వం ప్లేటు అందించేడు రాజా, ప్లేటులో పులుసూ కూరా, పచ్చడీ, అన్నం వొడ్డించుకున్నాడు విశ్వం ఒక చిన్న ప్లేటు తీసుకుని కొద్దిగా అన్నం పెట్టుకుని రాజానిచూస్తూ 'డాక్టరు గారూ కానీండి' అన్నాడు.

'మీరో' అన్నాడు.

'మొదట మీరు రుచి చూసి చెప్పండి' అన్నాడు రాజా వొక ముద్ద నోట్లో పెట్టుకుని 'అమోఘం సార్ గోంగూర పచ్చడి.'

'మరి మెంతి వంకాయ కూరో?'

'తిరుగులేదు' అన్నాడు రుచి చూసి.

'ఆ సాంబారో ?'

'యిలాంటి సాంబారు నేను జీవితంలో ఎన్నడూ తినలేదు' అని 'మీకు యింతమంచి వంట ఎలా వొచ్చింది సార్ ? ' అన్నాడు

'మా నాన్న వొంటవాడు అతని దగ్గర నేను నేర్చుకున్నాను వొకప్పుడు ఈ వంటే మాకు అన్నం పెట్టింది. కాని ఈ రోజు ఇది నాకు హాబీ' విశ్వం యిరవైఏళ్ళ కిందట గతానికి వెళిపోయేడు అతని ముఖంలో విషాదఛాయలు అలముకుంటున్నాయి.

'డాక్టరుగారూ ! మీ ప్లేటులో అన్నమే వేసుకున్నారు'అంటూ పచ్చడి వేయబోయేడు.

'డాక్టర్ వద్దండీ' అని ప్లేట్ని దూరం తీసుకొని పెరుగు వేసుకున్నాడు కంచంలో

'అదేంటండీ ?' అన్నాడు గంటెడే ఉన్న అన్నాన్ని చూస్తూ.

'నాకు గ్యాష్ట్రిక్ అల్సర్ ఉంది సబ్ టోటల్ (గాష్ట్రెక్టమీ చేసారు అందుకే నేను తీసుకున్నప్పుడు కొంచెమే తినగలను, చాలా మెత్తని పదార్థాలనే, పులుపూ కారం మసాలా లేనివాటినే మాత్రం నేను తింటాను.'

అష్టైశ్వర్యాలతో తులతూగుతున్న డాక్టర్ విశ్వం, యింత సంపాయించీ కూడా కడుపుకు రుచిగా నిండుగా తినలేడు. అతను సాధారణంగా లిక్విడ్ డైట్ మీదే ఉంటాడు.

'ఏంటి తినడం మానేసి అంత దీర్ఘంగా ఆలోచిస్తున్నారు'

'ఏమీలేదండీ' అని 'ఇలాంటి వంట నేను చాలా కాలం తర్వాత తిన్నాను సార్' అన్నాడు.

'ఇకనించి చాలా తరచుగా తింటూ ఉంటావోయ్. మా అమ్మాయీ, అబ్బాయీ, మా ఆవిడా - వొంటవాడు వేస్తే మెచ్చరు అందుకే వారానికొకసారి నేను వాళకు చేస్తుంటాను. ఇకనించీ వాళకు చేసినప్పుడల్లా నిన్ను కూడా పిలుస్తుంటాను '

''వొద్దు సార్' అన్నాడు.

'రాజా! దేనికైనా మొహమాటం పడుకాని వంటకు మాత్రం ఎప్పుడూ పడకు- జీవితంలో ఆ అదృష్టం నాకు పోయింది, నీవైనా ఆనందించు.'

రాజా మారు మాట్లాడలేకపోయేడు.

ఇద్దరిమధ్యా ఉన్న నిశ్శబ్దాన్ని విచ్ఛిన్నం చేస్తూ 'రాజా! నీవు రోజూ మీ పల్లెటూరు వెళ్ళి వచ్చేదానికన్నా యిక్కడే యిల్లు చూసుకుంటే...'

'నేనూ అదే ఆలోచిస్తున్నాను సార్'

'నీవు సరే అంటే మన నర్సింగ్‌హోంలో పై భాగంలో వొక రెండు వారాల్లో రెండు గదులు వేయించేస్తాను.'

ఫేవర్స్‌మీద ఫేవర్స్ తను తీసుకోలేడు అందుకే 'వొద్దుసార్. ఎక్కడైనా రెండు గదుల యిల్లు చూసుకుంటే బాగుంటుంది దానికి ప్రయత్నిస్తాను.'

'పోనీ. నేనే తొందరలో చూసిపెడ్తాను.

'చాలా థాంక్స్ సార్.'

ఇంతలో నర్సింగ్‌హోంలో ఏదో ఎమర్జెన్సీ ఉందన్న ఫోన్ వచ్చింది.

'నువ్వు రెస్టుతీసుకో. నేనువెళ్ళివస్తాను'

'వొద్దు సార్! నాకు అలా పని ఉంది బయట అంటూ తనూ బయలుదేరేడు.

(ఇంకా ఉంది)

ఆంధ్ర సచిత్ర వారపత్రిక పరిశీలనార్థం పంపే బొమ్మలు, ముఖచిత్ర రచనలు పంపేవారు కూడా వాటితోపాటు తగినన్ని తపాలా బిళ్లలు అంటించిన కవరును జతపరచకపోతే అవి త్రిప్పి పంపబడవు. -సం.



అవీ ఇవీ అన్నీ

వ్యాస సంహిత

రచయిత : శ్రీ దేవత సుబ్బారావు, అప్పుడప్పుడు చేసిన రేడియో ప్రసంగాలు, యితర వ్యాసాలు కలిపిన సంపుటం. పుటలు 56. వెల 5 రూపాయలు. ప్రతులకు : 70. ఎన్. హెచ్. ఐ. రామచంద్రపురం. హైద్రాబాద్-32.

వ్యాస పూర్ణిమ

రచయిత : డాక్టర్ నేతి అనంతరామ శాస్త్రి సాహిత్య వ్యాసాల సంపుటి. ప్రాచీనాంధ్ర సారస్వతంమీద మొదలు అభ్యుదయ కవిత్వం-ఆధునిక పరిణామాలు అన్న అంశం వరకు చాలావిషయాలమీద డా. నేతిచేసిన కృషి పదిహేను వ్యాసాల రూపంలో యిందులో పొందుపరిచారు. పుటలు 160. వెల 12 రూపాయలు. ముఖచిత్రం : నెల్లుట్ల పూర్ణానందశర్మ. ప్రతులకు : అరుణా పబ్లికేషన్సు, బి-82 పట్టాభిపురం. గుంటూరు-6 కి వ్రాయాలి.

తొలకరి

ఇందూరు భారతీయుల కవితలసంపుటం: ఇందులో చాలామంది యువతీ యువకుల కవితలున్నాయి. ముఖచిత్రం సై బ. ప్రతులకి ఇందూరు భారతి, జవహర్‌రోడ్డు, నిజామాబాద్-1 కి వ్రాయాలి. వెల : తెలియదు.

తృణకంకణము

రాయప్రోలు వారి తొంభైయవ జన్మ దినోత్సవం సందర్భముగా ప్రచురించిన నవీన ముద్రణ. ప్రతులకు వంశీ ఆర్ట్ థియేటర్స్, హైదరాబాద్—500044. వెల: రూ. 8.

అభినవ కవి గురువు శ్రీ రాయప్రోలు తృణకంకణము భావ కవితా యుగంలో ఒక నూతన వరవడి దిద్దింది. అపూర్వ శృంగారం కవులకు ఉపాదేయమైనది. తృణకంకణంతోనే. కవిత్వంలో ఒక నూతన యుగానికి పాదులు తీసిన రాయప్రోలు వారి తొంభైయవ జన్మదిన సందర్భంలో యీ కావ్య ప్రచురణ సముచితంగా ఉంది. సి. ఆర్. రెడ్డి, జయంతి రామయ్య పంతులుగార్ల అభిప్రాయాలు, జి. వి. సుబ్రహ్మణ్యంగారి విపుల

వైనపేటికా, బాపురెడ్డిగారి మణికంకణం—ఇలా పుస్తకానికి వన్నెలు దిద్దాయి.

రాయప్రోలు వారి కావ్యాలనేకం అలభ్యంగా ఉన్నాయి. 'వంశీ' వంటి సంస్థలు మిగిలిన కావ్యాలుకూడా పచురించి సాహిత్యసేవ చేస్తే బాగుంటుంది.

రక్కసి నీడలలో ఈశాన్య భారతి

మూలం బి. శుక్లా : తెనుగు కె. శ్రీనివాస మూర్తి. యిది కూడా నవభారత్ ప్రచురణే. వెల నాలుగు రూపాయలు. ప్రతులకి 3—4—852 బరకత్‌పురా, హైదరాబాద్—27కి వ్రాయాలి.

భాషా ఒలింపిక్స్‌కు భారతీయ బాలలు !

విద్యార్థులకు ఉద్దేశించిన నాలవ అంతర్జాతీయ రష్యన్ భాషా ఒలింపిక్స్‌లో పాల్గొనడానికి భారత దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన 11మంది బాలలు మొన్న న్యూఢిల్లీనుండిబయల్దేరి మాస్కో వెళ్ళారు. ఈ ఒలింపిక్స్ మాస్కోలో జూన్ 30 నుండి ప్రారంభమై జూలై 8 వ తేదీవరకూ జరుగుతాయి

న్యూఢిల్లీ, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ బాలల బృందానికి న్యూఢిల్లీలోని స్ప్రింగ్‌డేల్స్ స్కూలు సీనియర్ టీచరు విమలా శర్మ నాయకత్వం వహించారు.

విద్యార్థుల ఒలింపిక్స్ మాస్కోలో ప్రతి మూడు సంవత్సరాల కొకసారి పర్యాయం జరుగుతాయి. ఈ పోటీలో పాల్గొనేవారు రష్యన్ భాషలో తమ ప్రావీణ్యాన్ని ప్రదర్శిస్తారు. ఇప్పటి వరకూ భారతదేశం వర్ధమానదేశాలలో ఉత్తమమయినదిగా రుజువుచేసుకున్నది నేడు 54 దేశాలలో 19 మిలియన మంది బాలలు రష్యన్ భాషాధ్యయనం చేస్తూ వున్నారు.

దాదాపు 40 దేశాలు ప్రతి సంవత్సరం పోటీలో పాల్గొంటూ వున్నాయి. ఈ పర్యాయం వివిధ దేశాలలో రష్యన్ భాషను అభ్యసిస్తూ వున్న 350 మందికి పైగా విద్యార్థులు యీ ఒలింపిక్స్‌లో పాల్గొంటూ వున్నారు.

ఉత్తరాలు

[6వ పేజీ తరువాయి]

కార్టూన్స్

ఈ వారం ఆంధ్రపత్రిక [3—7—81] సర్వాంగ సుందరమై మాముందు నిలిచింది. కార్టూన్లు ఎక్కువగా వేయాలని మనవి.

కె. శేషగిరిరావు (ఖమ్మం)

* * *

(26—6—81)ఈవారంముఖచిత్రం ఏమీ బాగాలేదు. సెక్సీగా ఉంది. రాగజ్వాల సీరియల్ చాలా బావుంటోంది.

ఈ మధ్య ఆంధ్రపత్రికలో కార్టూన్లు ఎక్కువగా ప్రచురిస్తున్నందుకు మీకు నా అభినందనలు. శ్యాంమోహన్‌గారి కార్టూన్లు మంచి హావ భావాలతోహాస్యాన్ని పాఠకులకు అందిస్తున్నాయి. ఈ వారం పత్రికలో ప్రచురించిన కాటూరిగారి కార్టూన్ ఎక్సలెంట్. బి. ఎస్. రెడ్డిగారి కార్టూన్ కూడా చాలా బాగుంది.

ఎ. రజనీప్రియ, గ్లోరి (అమలాపురం)

బెస్త కన్య

నటి పద్మాఖన్నా బెస్తకన్యలా ఉన్న ముఖచిత్రంగా వెలువడ్డ ఈ వారం ఆంధ్రపత్రిక ఆకర్షణీయంగా ఉంది. కథలలో "రెండు దృశ్యాలు" సంక్షిప్తంగా చక్కగా ఉంది. ఆకలి మంటలు చంపుకొని, సినిమాల కెగబడే వారి జీవిత ప్రతిబింబం ఈ కథ అన్పించింది. "కల్చర్" కథలో సమాజంలోని మనిషి 'నలుగురితో నారాయణా' పలకడానికి చేసే అల్పబుద్ధి వ్యవహారాలను తులసి బాలకృష్ణ చక్కగా చిత్రించారు. ఏ సినిమా కెళ్లవోయ్ ? అని ప్రశ్నిస్తే "ఇంగ్లీషు మూవీ"కి అని చెప్పే 'సరుకుకి' ఈ కథ చక్కటి గుణపాఠం వంటిది. ఆంగ్ల చిత్రాలు, విలువలు, కొలమానానికి అందని అత్యద్భుతాలు అన్న సంగతి సర్వ విదితమే. అంతమాత్రాన పుట్టిన సమాజం, భాషను తెగనాడుతూ "జస్ట్, ఐకేమ్ ఫ్రమ్ న్యూయార్క్" అన్న వివరణతో మాట్లాడడం నిజంగా మన కల్చర్‌కి అప్రతిష్ట, అవమానకరం కూడా.

పెన్మెత్స సూరిబాబు (హైదరాబాద్)

టెన్నిస్ వ్యాసం

3—7—81 సంచికలో ప్రచురించబడిన వింబుల్డన్ పోటీల కథ చాల బాగున్నది. అది చదివిన తరువాత మాకు వింబుల్డన్ పోటీల గురించిన అనేక విషయాలు, పాత రికార్డులు తెలిసినవి. ఆ వ్యాసమును వ్రాసిన శ్రీ అలీ అక్బర్ గారికి, ప్రచురించిన మీకు మా ధన్యవాదాలు.

హబీబుద్దీన్, అలాఉద్దీన్, నజముద్దీన్, మొహిబుద్దీన్ (తాడేపల్లిగూడెం)

Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press, Mallikarjuna Rao Street Gandhinagar, Vijayawada-3. Editor . S. Radhakrishna.

మీ నుదుటనున్న శింగార్ నకిలీది కాదుకదా?

తిలకం బొట్టు కొనడానికి వెళ్లేటప్పుడు, జాగ్రత్తగా చూసి అసలైన
శింగార్ కుమ్‌కుమ్ బొట్టే తెచ్చుకోండి.

నకిలీ తిలకాలు తయారుచేసే వాళ్ల మోసాలు తెలుసుకోండి.

ఇది మా అసలైన చిహ్నం. నకిలీ తయారీదార్లు దీనికి బదులు K, M, ఓం మొదలైన చిహ్నాలతో తయారు చేసి మిమ్మల్ని మోసం చేయడానికి ప్రయత్నిస్తుంటారు.



మా ప్యాక్‌మీద మీకు సుపరిచితమైన గుండ్రటి బొట్టు ఉంటుంది. మిమ్మల్ని తప్పుతోవ పట్టించడానికి నకిలీ తయారీదార్లు దానికి బదులు ◎, ♧, ✡, □ మొదలైనవి ముద్రిస్తారు.

Shingar

ఇది మా పేరు. ఎన్నో సంవత్సరాలనుంచీ మీకు నమ్మకంగా ఉంటున్న పేరు. S-h-i-n-g-a-r అన్న అక్షరాలు కలిగి వుంటుంది. హిందీలో शिंगार అని వుంటుంది. మా మీద మీకున్న నమ్మకాన్ని తమ ప్రయోజనానికి వాడుకోవటం కోసం, నకిలీ తయారీదార్లు తమ పేర్లను దీన్ని పోలివుండేటట్లుగా రాస్తున్నారు. ఎలా అంటే— Shingari Shrinagar, లేదా Shimgar అని.

అసలైన శింగార్ కుమ్‌కుమ్ తిలకాన్ని అత్యుత్తమమైన పదార్థాలతో తయారు చేస్తున్నారు. అవి మీ చర్మానికి పూర్తిగా సురక్షితమైనవి.
పైగా, శింగార్ బొట్టు చిట్లిపోదు, పాకిపోదు, ఊడిపోదు. నకిలీ తయార్లలో ఈ ఉత్తమ గుణాలెందుకుంటాయి? అవి మీ చర్మానికి ఎంతో హాని కలిగించవచ్చు కూడా.

అంచేత ఆ ప్రమాదానికి తావే ఇవ్వకండి.
జాగ్రత్తగా చూసి కొనండి.

చౌకబారు నకిలీ
తయార్లుకూడా
ఉంటాయి జాగ్రత్త!
అవి మీ చర్మానికి హాని
కలిగించవచ్చు.

శింగార్

కుమ్ కుమ్ బొట్టు

ఆ పేరులో ఉంది చెప్పలేని అందం — అంటే ఇది నమ్మదగినదనే అర్థం

everest/81/SH/376 tel


SALOFEN
ANALGESIC TABLET
SALOFEN
PAISE
1964
PAISE
ఈ రోజుల్లో తలనొప్పి అంటే
మాటలా!
సాలోఫేన్ ను వాడండి.
అమోఘంగా నొప్పులను నివారించే
విశిష్టమైన మాత్ర.
వెల అతిచౌక
మంచి నొప్పుల నివారిణి సాలోఫేన్‌ను గమనించండి. దీనిలో రెండు మందులు అమోఘంగా
నొప్పులను పోగొట్టేవి చేరివున్నాయి—ఆస్ప్రిన్, ఫెనాసిటిన్—అయినప్పటికీ
వెల మాత్రము 7 పైసలే ఒక మాత్ర. సాలోఫేన్ అతిశీఘ్రంగా,
తలనొప్పులకు జలుబులకు పండ్లనొప్పి. ఫ్లూ జ్వరాలకు
కండలనొప్పులకు ఉపశమనం కల్గిస్తుంది.
సాలోఫేన్ నొప్పుల నివారిణి మాత్రలు—వీళ్లతరబడి
ఇంటింటా ప్రసిద్ధిపొందిన అమృతాంజన్
లిమిటెడ్ వారి తయారీ-
అమృతాంజన్ లిమిటెడ్‌వారి నమ్మకమైన తయారీ
సాలోఫేన్
అమోఘమగు
నిరపాయకరమైన
నొప్పుల నివారిణి